LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,258 | పేజీలు -12 | మంగళవారం - 13 - అక్టోబర్ - 2026 | వెల రూ.2/-

## ప్రజల దాహం కంటే బీర్లే ముఖ్యమా?: ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్



- సింగూరు ప్రాజెక్టు నీటిని మళ్లిస్తున్నారని హరీశ్ రావు ఆరోపణ
- రాష్ట్రంలో కరెంట్ కోతలకు ప్రభుత్వ వైఫల్యమే కారణమన్న మాజీ మంత్రి
- కోట్ల మంది తాగునీటి అవసరాలను పట్టించుకోవడం లేదని విమర్శ

# ఈడీ, సీబీఐ సరిపోక ఈసీని వాడుకుంటున్నారు

## కేంద్ర ప్రభుత్వం ఈసీని దుర్వినియోగం చేస్తోందన్న సీఎం రేవంత్

- కేంద్రంపై రేవంత్ రెడ్డి ఫైర్
- ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పేరుతో బీజేపీ వ్యతిరేకుల ఓట్ల తొలగిస్తున్నారని ఆరోపణ
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు
- బీజేపీని వ్యతిరేకించే యువత, నిరుద్యోగులు, పేదలను లక్ష్యంగా చేసుకున్నారు
- అలాంటి అధికారిని తొలగించడానికి ప్రధాని నరేంద్ర మోదీకి అభ్యంతరం ఎందుకు
- ధనవంతులు-బీజేపీ మద్దతుదారులు ఒకవైపు, పేదలు-గిరిజనులు-బీజేపీ వ్యతిరేకులు మరోవైపు అనేలా రెండు వర్గాలుగా చూస్తోంది



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలు సరిపోవన్నట్లుగా ఇప్పుడు మోదీ సర్కార్ ఎన్నికల కమిషన్‌ను (ఈసీ) కూడా దుర్వినియోగం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ మిగతా 2 లో

## స్థానిక ఎన్నికలు.. పొత్తు ప్రకారం జనసైనికులు పోటీలో నిలుస్తారు

- తెదేపా, భాజపా నాయకులకు ఎంత గౌరవం ఇస్తారో, తమ వాళ్లకూ అంతే మద్దతివ్వాలి
- 'నేను పార్టీ పెట్టినప్పుడు ఇక్కడి యువతంతా ఎర్ర తువ్వాళ్లు వేసుకుని వచ్చింది
- అధికారంలోకి వస్తామో రామో తెలియదు.. వారికి తెలిసింది పోరాటమే.. ఆ ఎర్ర కండువానే ఆయుధం



పోలవరం: స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల నుంచి పోటీచేసే అభ్యర్థులను గెలిపించి సత్తా చాటాలని ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. కాకవాడ గ్రామసభలో ఆయన ప్రసంగిస్తూ.. మిగతా 2 లో

## 11 మంది ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు.. ఆమ్రపాలికి కీలక శాఖ

IAS

- ఆమ్రపాలికి పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి బాధ్యతలు
- ఆగస్టు నుంచి జీఏడీలో వెయిటింగ్‌లో ఉన్న ఆమ్రపాలి



## 200 మంది కేంద్ర ప్రభుత్వ అధికారులు మాతో టచ్‌లో ఉన్నారు.. రాహుల్ సంచలన వ్యాఖ్యలు

- జ్ఞానేశ్ కుమార్ తనకు సందేశాలు పంపుతున్నారని రాహుల్ వెల్లడి
- అపూర్వగా మారాలని జ్ఞానేశ్‌కు రాహుల్ సూచన
- మోదీ, అమిత్ షా, దోవల్, అదానీ కలిసి ఒత్తిడి తెస్తున్నారని ఆరోపణలు



## ఏపీ మేయర్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు.. విశాఖకు మహిళ, విజయవాడ అన్‌రిజర్వ్‌డ్

- ఆంధ్రప్రదేశ్‌లోని 17 కార్పొరేషన్లకు మేయర్ రిజర్వేషన్లు ఖరారు
- ఈ మేరకు పురపాలక శాఖ నుంచి జీవో నెం. 252 జారీ
- 5 బీసీ, 2 ఎస్సీ, 1 ఎస్టీ, 5 జనరల్ మహిళలకు కేటాయింపు
- విజయవాడ, తిరుపతి సహా 4 స్థానాలు అన్‌రిజర్వ్‌డ్‌గా ప్రకటన

## రౌడీలు, రప్పా రప్పా టీంలకు బుద్ధి చెప్పాలి

### స్థానిక ఎన్నికల్లో పార్టీపరంగా ఇస్తాం

- బీసీలకు తెదేపా కోటా 40 శాతం!
- ప్రభుత్వం చేసిన మంచిని 'జయహో బీసీ.' పేరుతో ప్రజలకు వివరించండి
- 2024 సార్వత్రిక ఎన్నికల కంటే ఈసారి ఎక్కువ శాతం ఓట్లు రావాలి
- ఇదే నేతల పనితీరుకు కొలమానం..
- గొడ్డలి పార్టీ మూతపడేలా కూటమి అభ్యర్థుల గెలుపు ఉండాలి



అమరావతి: 'ఎన్నికలు దగ్గర పడుతుండటం, ఇమేజ్ పడిపోవడంతో గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాల్ని ముమ్మరం చేస్తోంది. ఈ ఎన్నికలతో ఆ పార్టీకి, అభివృద్ధి నిరోధకులకు, రౌడీలు, రప్పా రప్పా టీంలకు బుద్ధి చెప్పాలి. అక్రమంగా ఆస్తులు సంపాదించిన జగన్ మనపై ఆరోపణలు చేస్తున్నారు. వివేకానందరెడ్డి హత్య మిగతా 2 లో

## ఫారం-6పై ఎటువంటి తీర్పు వెలువరించలేదు: సుప్రీం కోర్టు

### రికార్డుల్ని తమకు సమర్పించినప్పుడు ఆ మార్పుల్ని ఎవరు చేశారో పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలి

- బిహార్ 'సర్' ప్రక్రియ విషయంలో సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌పై ఆగ్రహం వ్యక్తం
- బిహార్ సర్‌కు సంబంధించిన తీర్పు వెలువరించినప్పుడు అందులో కొత్త ఫారం-6 లేదు
- ఓటర్ల నమోదు ప్రక్రియలో ఈసీ ఏకపక్ష నిర్ణయాలపై చర్యలకు ఆదేశించాలని విజ్ఞప్తి



ఢిల్లీ: బిహార్ 'సర్' ప్రక్రియ విషయంలో సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. మిగతా 2 లో



## రోడ్లపై కాదు.. ఆధారాలతో ఈసీ వద్దకు వెళ్లండి: ఈటల రాజేందర్

- ఢిల్లీలో ఇండియా కూటమి నిరసనలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందన
- ఆందోళనలతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని వ్యాఖ్య
- ఆధారాలుంటే ఎన్నికల సంఘాన్ని కలవాలని ప్రతిపక్షాలకు సూచన




## 2027 రుతుపవనాల నాటికి గోవాలో కాంగ్రెస్ సర్కార్!

### భూ మాఫియాకు, డ్రగ్స్ దందాకు బీజేపీ సర్కారు అండ

- తెలంగాణలో ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నాం
- 'గోయ్ రాఖోన్స్' యాత్రలో సీఎం రేవంత్ తదితరులు

హైదరాబాద్:'రావణుడు బీజేపీ అయితే, రాముడు కాంగ్రెస్. బీజేపీని ఓడించాలంటే ప్రజలంతా కాంగ్రెస్‌కు మద్దతుగా నిలవాలి. గోవా ప్రజలు రెండుసార్లు బీజేపీని నమ్మి మోసపోయారు. మూడోసారి ఆ పార్టీని నమ్మొద్దు. గోవాలో కాంగ్రెస్‌కు కాకుండా ఇతర పార్టీలకు ఓటు వేసినా అది చివరకు బీజేపీకే ప్రయోజనం చేకూరుస్తుంది. జ్ఞానేశ్ కుమార్ పేరుతో పేదల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోంది. మిగతా 2 లో

## రేవంత్ సర్కారుపై రాజగోపాల్ రెడ్డి ఫైర్.. టెండర్లలో భారీ అవకతవకలంటూ ఆరోపణ!



- రేడియల్ రోడ్ టెండర్లలో అవకతవకలంటూ రాజగోపాల్ రెడ్డి ఆరోపణ
- రూ.600 కోట్లు తక్కువకు బిడ్ వేసినా తమను తప్పించారని మండిపాటు
- సీఎం రేవంత్ శాఖలోనే దోపిడీ జరుగుతోందని తీవ్ర వ్యాఖ్యలు

## ఫారం-6పై ఎటువంటి తీర్పు వెలువరించలేదు: సుప్రీం కోర్టు

ఢిల్లీ: బిహార్ 'సర్' ప్రక్రియ విషయంలో సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. కొత్త ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలనుకునేవారు నింపాల్సిన ఫారం-6 లో తాము ఎలాంటి సవరణలనూ ఆమోదించలేదని స్పష్టం చేసింది. తాము బిహార్ సర్‌కు సంబంధించిన తీర్పు వెలువరించినప్పుడు అందులో కొత్త ఫారం-6 లేదని పేర్కొంది. రికార్డుల్ని తమకు సమర్పించినప్పుడు ఆ మార్పుల్ని ఎవరు చేశారో పరిశీలించి, తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపింది. కొత్త ఫారం డిక్లరేషన్‌కు సుప్రీంకోర్టు ఆమోదం ఉందంటూ ఎన్నికల సంఘం చేసిన ప్రకటనని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం తప్పుబట్టింది. చట్టబద్ధమైన నిబంధనలు సవరించకుండా ఫారం-6 లో ఎన్నికల సంఘం మార్పులు చేసిందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. అంతటితో ఆగకుండా అందరినీ నమ్మించేందుకు ఆ ఫారాన్ని సుప్రీంకోర్టు ఆమోదించినట్లు సెప్టెంబరు 26న తప్పుడు ప్రకటన జారీ చేసిందని ఆరోపించారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో ఈసీ ఏకపక్ష నిర్ణయాలపై చర్యలకు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై విచారణ జరిపిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది.

## రేవంత్ సర్కారుపై రాజగోపాల్ రెడ్డి ఫైర్.. టెండర్లలో భారీ అవకతవకలంటూ ఆరోపణ!

హైదరాబాద్: తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడ్డాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపట్టిన రూ.3,296 కోట్ల రేడియల్ రోడ్-2 నిర్మాణ టెండర్ల ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. తమ సొంత ప్రభుత్వంలోనే ఇలాంటి పరిస్థితులు రావడం బాధాకరమని ఆయన అన్నారు. మూడు ప్యాకేజీలకు గానూ ఇతర సంస్థల కన్నా రూ.600 కోట్లు తక్కువకు తమ కంపెనీ బిడ్లు దాఖలు చేసినప్పటికీ, ఉద్దేశపూర్వకంగా నిబంధనలు పెట్టి తమను పక్కనపెట్టారని ఆరోపించారు. స్వయంగా ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఉండే శాఖలోనే ఈ దోపిడీ జరగడం దారుణమని ఆయన వ్యాఖ్యానించారు. టెండర్లలో పాల్గొనవద్దని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి తనకు ఫోన్లు వచ్చాయని, అయినా తాము పోటీలో నిలిచామని రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు. ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళతానని స్పష్టం చేశారు. తమ కంపెనీని అనర్హులుగా ప్రకటించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, న్యాయపరంగా సుప్రీంకోర్టు వరకు పోరాడతానని హెచ్చరించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన పరిణామాలనే ఇది గుర్తు చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తప్పు ఎవరు చేసినా తప్పేనని, రేవంత్ రెడ్డి చేసినా తాను వ్యతిరేకిస్తానని పేర్కొన్నారు. ఇలాంటి దోపిడీ జరుగుతుంటే ఢిల్లీలో పార్టీ నిర్వహించే నిరసనలో ఎలా పాల్గొంటానని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లోనే ఉంటూ ఇటువంటి అవినీతిపై పోరాటం కొనసాగిస్తానని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

## స్థానిక ఎన్నికలు.. పొత్తు ప్రకారం జనసైనికులు పోటీలో నిలుస్తారు: పవన్

పోలవరం: స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల నుంచి పోటీచేసే అభ్యర్థులను గెలిపించి సత్తా చాటాలని ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. కాకవాడ గ్రామసభలో ఆయన ప్రసంగిస్తూ.. స్థానిక సమరానికి శంఖారావం పూరించారు. స్థానిక ఎన్నికల్లో జనసైనికులు పొత్తు ప్రకారం పోటీ చేస్తారని.. తెదేపా, భాజపా నాయకులకు ఎంత గౌరవం ఇస్తారో, తమ వాళ్లకూ అంతే మద్దతివ్వాలని కోరారు. 'నేను పార్టీ పెట్టినప్పుడు ఇక్కడి యువతంతా ఎర్ర తువ్వాళ్లు వేసుకుని వచ్చింది. అధికారంలోకి వస్తామో రామో తెలియదు.. వారికి తెలిసింది పోరాటమే.. ఆ ఎర్ర కండువానే ఆయుధం. 2014లో ఒక్క పదవీ ఆశించకుండా కూటమికి పనిచేశారు. గత ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించి చంద్రబాబును జైల్లో పెట్టింది. రోడ్లపైకి ఎవరూ రాని సమయంలో జనసైనికులు, వీరమహిళలు వచ్చి రాష్ట్రానికి భరోసా, ధైర్యం ఇచ్చారు. గత ఎన్నికల్లో నేను రాష్ట్ర భవిష్యత్తు కోసం పనిచేశా. స్థానిక ఎన్నికలు మీ భవిష్యత్తు.. మీ అవసరాల కోసం' అని అన్నారు. మూడు పార్టీలూ బాగుండాలని.. ఇప్పటికే జనసేన చాలా త్యాగం చేసిందని.. జనసైనికులు, వీరమహిళలు తగిన ప్రాతినిధ్యం వహించేందుకు అండగా నిలవాలని కోరారు.

## రౌడీలు, రప్పా రప్పా టీంలకు బుద్ధి చెప్పాలి

అమరావతి: 'ఎన్నికలు దగ్గర పడుతుండటం, ఇమేజ్ పడిపోవడంతో గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాల్ని ముమ్మరం చేస్తోంది. ఈ ఎన్నికలతో ఆ పార్టీకి, అభివృద్ధి నిరోధకులకు, రౌడీలు, రప్పా రప్పా టీంలకు బుద్ధి చెప్పాలి. అక్రమంగా ఆస్తులు సంపాదించిన జగన్ మనపై ఆరోపణలు చేస్తున్నారు. వివేకానందరెడ్డి హత్య కేసులో అంతిమ లబ్ధిదారయిన జగన్.. ఆ విషయంలో ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారు. ఈడీని మనమే పంపామని ఆరోపణలు చేస్తున్నారు' అని చంద్రబాబు విరుచుకుపడ్డారు. 'బీసీలకు రిజర్వేషన్లు దక్కకూడదని, స్థానిక ఎన్నికలు జరగకూడదని గొడ్డలి పార్టీ న్యాయస్థానాలకు వెళ్లింది. రాష్ట్ర జనాభాలో 50 శాతం ఉన్న వెనుకబడిన వర్గాలకు అన్యాయం చేయాలని చూసింది. జగన్ అధికారంలో ఉన్నప్పుడు.. 34 శాతంగా ఉన్న బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి కుదించారు. వారికి న్యాయం చేయాలని ఏనాడూ భావించలేదు' అని సీఎం దుయ్యబట్టారు. రాజీవ్‌రంజన్ మిశ్రా కమిటీ సిఫార్సులు ఆమోదించి, బీసీలకు వీలైనంత ఎక్కువ మేలు చేస్తున్నామని, ఎస్సీ, ఎస్టీల ప్రయోజనాలకు భంగం కలిగించకుండా బీసీలకు న్యాయం చేస్తున్నామని తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 40 శాతం వరకూ రిజర్వేషన్లు కల్పించేలా కసరత్తు చేస్తున్నామని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం చేసిన మంచి తెలిసేలా 'జయహో బీసీ.. జనాభాలో సగం-కూటమి ఇచ్చింది బలం' నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. 2024 సార్వత్రిక ఎన్నికల కంటే ఈసారి ఎక్కువ శాతం ఓట్లు పడాలని, ఇదే నేతల పనితీరుకు కొలమానమని పేర్కొన్నారు. దీన్నిబట్టే నేతలకు రేటింగ్స్ ఇస్తామని తెలిపారు. స్థానిక ఎన్నికల సన్నద్ధతపై మంత్రులు, తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఇన్‌ఛార్జులు, నియోజకవర్గ పరిశీలకులు, ముఖ్యనేతలతో ఆదివారం చంద్రబాబు వర్చువల్‌గా మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచారం, కూటమి పార్టీలతో సమన్వయం, ప్రత్యర్థి పార్టీల దుష్ప్రచారాల్ని తిప్పికొట్టడంపై వారికి దిశానిర్దేశం చేశారు.

'మనం కూటమిలో ఉన్నాం. మిత్రధర్మం చాలా ముఖ్యం. కూటమి పార్టీల మధ్య పైస్థాయిలో ఎలాంటి సమన్వయం ఉందో.. క్షేత్రస్థాయిలోనూ అలాగే ఉండాలి. విభేదాలు, అపోహలకు తావివ్వొద్దు. నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో మూడు పార్టీలు కలిసి సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి. మిత్రపక్షాలతో కలిసి ఎన్నికల ప్రచారం చేయాలి. తటస్థుల్ని పార్టీ సానుభూతిపరులుగా మార్చాలి. ప్రత్యర్థి పార్టీల వారిని తటస్థుల్ని చేయాలి. రాబోయే 50 రోజులు ఎవరికీ మినహాయింపు లేదు. కూటమి అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పని చేయాలి. గెలుపు, నిజాయతీ, సమర్థత, సోషల్ రీ-ఇంజినీరింగ్ వంటి అంశాల్ని బేరీజు వేసుకుని అభ్యర్థుల్ని ఎంపిక చేస్తాం. గొడ్డలి పార్టీ మూతపడేలా ఈ ఎన్నికల్లో కూటమి గెలుపు ఉండాలి. ఎమ్మెల్యేలంతా కార్యకర్తల మనోభావాల్ని బట్టి నడుచుకోవాలి' అని చంద్రబాబు పేర్కొన్నారు.

డ్రామాలాడేవారిని ఉపేక్షించం..

నిజాయతీగా పనిచేయకుండా.. డ్రామాలాడేవారిని ఉపేక్షించబోమని చంద్రబాబు హెచ్చరించారు. 'స్థానిక ఎన్నికల్ని ఆషామాషీగా తీసుకోవద్దు. కూటమి బలం మరింత పెరగాలంటే ఈ ఎన్నికలు కీలకం. ఇప్పటివరకూ సంక్షేమం కోసం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేశాం. చెత్త పన్ను రద్దు చేశాం. చక్కటి రోడ్లు వేశాం. ఇరిగేషన్‌కు పూర్వ వైభవం తెచ్చాం. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని పూర్తి చేశాం. పల్లె పండుగకు రూ.11 వేల కోట్లు, జేజేఎం పనులకు రూ.30 వేల కోట్లతో శంకుస్థాపన చేశాం. 5 లక్షల ఇళ్లల్లో సామూహిక గృహప్రవేశాలు చేపట్టాం. మరో 3 లక్షల ఇళ్లకు భూమిపూజ చేశాం. పుర, నగరపాలికల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.11,359 కోట్ల విలువైన పనులు చేపట్టాం. 16.48 లక్షల ఎకరాలను 22ఏ నుంచి తొలగించాం. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి' అని చంద్రబాబుపేర్కొన్నారు. ఓటరు జాబితా సిద్ధం చేసుకోవాలని, వాటిని క్లస్టర్ల వరకూ అందేలా చూడాలన్నారు.

## 2027 రుతుపవనాల నాటికి గోవాలో కాంగ్రెస్ సర్కార్!

హైదరాబాద్:'రావణుడు బీజేపీ అయితే, రాముడు కాంగ్రెస్. బీజేపీని ఓడించాలంటే ప్రజలంతా కాంగ్రెస్‌కు మద్దతుగా నిలవాలి. గోవా ప్రజలు రెండుసార్లు బీజేపీని నమ్మి మోసపోయారు. మూడోసారి ఆ పార్టీని నమ్మొద్దు. గోవాలో కాంగ్రెస్‌కు కాకుండా ఇతర పార్టీలకు ఓటు వేసినా అది చివరకు బీజేపీకే ప్రయోజనం చేకూరుస్తుంది. జ్ఞానేశ్ కుమార్ పేరుతో పేదల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోంది. పేదలు, దళితులు, మైనారిటీలు, ఆదివాసీల ఓట్లను తొలగిస్తున్నారు. గోవాలో.. కాంగ్రెస్ పార్టీ కోసం కాదు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాలి. దేశంలో నైరుతి రుతుపవనాలు తొలుత కేరళలో ప్రవేశించి, ఆ తర్వాత గోవాకు చేరుకుంటాయి. 2026 రుతుపవనాల సమయంలో కేరళంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. 2027 రుతుపవనాల నాటికి గోవాలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుంది..' అని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. గోవా నుంచి ఢిల్లీ ఎర్రకోట వరకు త్రివర్ణ పతాకం ఎగరడం ఖాయమని అన్నారు.

గోవాలో భూముల అన్యా క్రాంతం, డ్రగ్స్ దందాకు బీజేపీ ప్రభుత్వం అండగా నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆక్రమణలు, కబ్జాలతో భూములు అన్యాక్రాంతం అయ్యాయని, మరోవైపు డ్రగ్స్ వ్యాపారానికి బీజేపీ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇవ్వడంతో యువత తప్పుదారి పట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులను సరిచేయాలంటే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి ఎన్నికల్లో గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. గోవాలో భూముల అన్యాక్రాంతం, పర్యావరణం, సంస్కృతి, వారసత్వం, స్థానిక గుర్తింపును పరిరక్షించాలనే లక్ష్యంతో గోవా కాంగ్రెస్ నిర్వహిస్తున్న 'గోయ్ రాఖోన్న్' యాత్రలో భాగంగా నిర్వహించిన బహిరంగ సభలో సీఎం పాల్గొని ప్రసంగించారు.

'గోవా ప్రజలు బీజేపీ పాలనతో విసిగిపోయారు. మరోసారి ఆ పార్టీ అధికారంలోకి వస్తే స్థానిక ప్రజలు తమ ప్రాంతంలోనే పరాయివారిగా మారే పరిస్థితి ఏర్పడుతుంది. రాహుల్ గాంధీ గోవాకు రావాల్సి ఉన్నప్పటికీ, ఢిల్లీలో నిరసన కార్య క్రమాల నేపథ్యంలో రాలేకపోయారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రతినిధిగా నన్ను గోవాకు పంపించారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ రాష్ట్రా న్ని అభివృద్ధి చేయకుండా ఆస్తులను ఇతరులకు అప్పగించే పనిలో ఉన్నారు.

అందుకే ప్రజలు ఆయన్ను 'ప్రాపర్టీ సావంత్' అని పిలుస్తున్నారు. 'నషా ముక్త్ భారత్' గురించి మాట్లాడుతున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా గోవాలో ఈ సమస్యను ఎందుకు అరికట్టడం లేదు? అనేది ప్రజలు ఆలోచించుకోవాలి. గోవా యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి..' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# తిరుపతిలో రూ.3,222 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు శ్రీకారం

అమరావతి: కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతి అభివృద్ధిలో మరో కీలక అధ్యాయం మొదలైంది. 'తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ' (తుడా) పరిధిలో సుమారు రూ.3,222 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం శ్రీకారం చుట్టారు. అమరావతి సచివాలయం నుంచి వర్చువల్ విధానంలో ఆయన ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భక్తులకు సమగ్ర సమాచారం అందించేందుకు రూపొందించిన 'వెంకటాద్రి' యాప్‌ను కూడా సీఎం ఆవిష్కరించారు. ఈ వర్చువల్ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ ఎం. రవిచంద్ర, పాలకమండలి సభ్యులు, తిరుపతి జిల్లా కలెక్టర్, 'తుడా' అధికారులు పాల్గొన్నారు.

భక్తుల సౌకర్యార్థం ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్

తిరుమలపై రద్దీని తగ్గించి, భక్తులకు ప్రపంచస్థాయి సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో అలిపిరి వద్ద భారీ ఇంటిగ్రేటెడ్ పిలిగ్రిమ్ టౌన్‌షిప్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా రూ.1,332 కోట్లతో యాత్రికుల కోసం వసతి సముదాయాలు నిర్మించనున్నారు. నాలుగు బ్లాకుల్లో 2,700 గదులు అందుబాటులోకి రానుండగా, రోజుకు 15 వేల మందికి పైగా భక్తులు బస చేసే వీలుంటుంది. రూ.160 కోట్లతో నిర్మించే నూతన అన్నప్రసాద కేంద్రంలో ఒకేసారి 6 వేల మంది భక్తులు భోజనం చేయవచ్చు. వీటితో పాటు రూ.486 కోట్లతో నాలుగు పిలిగ్రిమ్ ఎమినిటీస్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తారు. వీటిలో ఒకేసారి 16 వేల మంది భక్తులు విశ్రాంతి తీసుకోవచ్చు. రూ.311 కోట్లతో 4,500 వాహనాలు నిలిపేలా బహుళ అంతస్తుల పార్కింగ్ సముదాయం, రూ.90 కోట్లతో 30 బస్ బేలతో కూడిన ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ టెర్మినల్ కూడా ఈ టౌన్‌షిప్‌లో భాగంగా ఉండనున్నాయి.

టీటీడీ ఉద్యోగుల సొంతింటి కల సాకారం

దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న టీటీడీ ఉద్యోగుల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. 418 ఎకరాల విస్తీర్ణంలో 5,192 మంది టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలను కేటాయించే లేఅవుట్ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ లేఅవుట్‌లో అంతర్గత బీటీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనకు రూ.230 కోట్లు వెచ్చించనున్నారు.

### మాస్టర్ ప్లాన్ రహదారులతో మారనున్న రూపురేఖలు

తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు రూ.242 కోట్ల వ్యయంతో 9 మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణ పనులను కూడా సీఎం ప్రారంభించారు. ఈ రహదారుల నిర్మాణం పూర్తయితే నగరంలో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడనుంది. ప్రత్యేకించి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి మూడు కొత్త మాస్టర్ ప్లాన్ రహదారులను నిర్మించనున్నారు. ఈ సమగ్ర ప్రాజెక్టుల ద్వారా తిరుపతిని ఆధ్యాత్మిక రాజధానిగా మాత్రమే కాకుండా, అత్యుత్తమ మౌలిక వసతులున్న నగరంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# 200 మంది కేంద్ర ప్రభుత్వ అధికారులు మాతో టచ్‌లో ఉన్నారు..

ఢిల్లీ: లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన తనకు సందేశాలు పంపిస్తున్నారని వెల్లడించారు. "మీరు చేసిన తప్పును అంగీకరించి అప్రూవర్‌గా మారండి. మీరు ప్రధాన నేరస్థుడు కాదు. మీ వెనుక అసలు సూత్రధారులు ఉన్నారు" అని జ్ఞానేశ్ కుమార్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సోమవారం సుప్రీంకోర్టు వైపు ప్రతిపక్ష కూటమి చేపట్టిన మార్చ్‌కు ముందు మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

సీఈసీ సందేశాలు పంపిస్తున్నారు

జ్ఞానేశ్ కుమార్ తనను సంప్రదించారా? సందేశాలు పంపారా? అని ఓ విలేకరి అడగ్గా.. రాహుల్ అవునని సమాధానమిచ్చారు. తాను నిర్వహిస్తున్న మీడియా సమావేశాన్ని కూడా ఆయన చూస్తున్నారని వ్యాఖ్యానించారు. అయితే, తనకు వచ్చిన సందేశాల్లోని వివరాలను మాత్రం వెల్లడించలేదు.

మోదీ, అమిత్ షా ఒత్తిడి ఉందని ఆరోపణ

జ్ఞానేశ్ కుమార్‌పై ప్రభుత్వం రక్షణ కవచంలా నిలుస్తోందని రాహుల్ ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ ఒత్తిడితోనే సీఈసీ వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలకు సంబంధించి ఆయన ఆధారాలను మీడియా ముందు వెల్లడించలేదు.

### సుప్రీంకోర్టుకు ప్రతిపక్ష కూటమి

ఎన్నికల సంఘంపై వచ్చిన ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇండియా కూటమి సోమవారం సుప్రీంకోర్టు వైపు మార్చ్ చేపట్టింది. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయంటూ రాహుల్ గతంలోనూ ఆరోపణలు చేశారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత దెబ్బతింటోందని విమర్శించారు. సీఈసీని తొలగించాలని, ఎన్నికల వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

200 మంది అధికారులు టచ్‌లో

కేంద్ర ప్రభుత్వంలోని సుమారు 200 మంది అధికారులు ప్రతిపక్ష నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారని రాహుల్ తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ), విదేశాంగ శాఖకు చెందిన అధికారులు కూడా ఇందులో ఉన్నారని పేర్కొన్నారు. వారే తమకు సమాచారం అందిస్తున్నారని తెలిపారు. అయితే, ఈ వాదనకు సంబంధించిన వివరాలను వెల్లడించలేదు.

### రాజ్యాంగ పరిరక్షణకు అందరూ కలిసి రావాలి

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తాను ఎన్నికల నిష్పాక్షికతపై ఆందోళన వ్యక్తం చేస్తూ భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశామని రాహుల్ చెప్పారు. పిటిషన్ దాఖలు చేయాలని సీజేఐ సూచించినట్లు తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడే వారికి రాజకీయాలకు అతీతంగా మద్దతిస్తామని స్పష్టం చేశారు. జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించే వరకు తమ ఆందోళన ఆగదని రాహుల్ ప్రకటించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ, అమిత్ షాపై కూడా తమ పోరాటం కొనసాగుతుందని వ్యాఖ్యానించారు.

## ప్రజల దాహం కంటే బీర్లే ముఖ్యమా? ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్

హైదరాబాద్: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కోట్ల మంది ప్రజల తాగునీటి అవసరాలను పక్కనపెట్టి, బీర్ ఫ్యాక్టరీలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన... ప్రభుత్వం నీటి, విద్యుత్ నిర్వహణలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. సింగూరు ప్రాజెక్టు అంశాన్ని హరీశ్ రావు ప్రత్యేకంగా ప్రస్తావించారు. మరమ్మతుల పేరుతో ప్రాజెక్టు నుంచి 29 టీఎంసీల నీటిని ఖాళీ చేసి, పనులను అసంపూర్తిగా వదిలేశారని విమర్శించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో కేవలం 3 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నా, దానిని బీర్ ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ చర్య వల్ల హైదరాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల ప్రజల తాగునీటి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యాల వల్లే రాష్ట్రంలో కరెంట్ కోతలు పెరిగాయని, ప్రభుత్వ విధానాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని హరీశ్ రావు అన్నారు. ఎల్ నినో ప్రభావంపై ముందుగానే హెచ్చరికలు ఉన్నప్పటికీ, దేవాదుల, కల్వకుర్తి వద్ద నీటిని లిఫ్ట్ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ఇది కృత్రిమ కరవుకు దారితీసిందని దుయ్యబట్టారు. మద్యం కంపెనీలకు నీటి కొరత రాకూడదని ఎక్సైజ్ మంత్రి వ్యాఖ్యానించడాన్ని ఆయన తప్పుపట్టారు.

## ఏపీ మేయర్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు.. విశాఖకు మహిళ, విజయవాడ అన్‌రిజర్వ్‌డ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్లకు మేయర్ పదవుల రిజర్వేషన్లను ఖరారు చేస్తూ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ జీవో నెం. 252ను జారీ చేసింది. దీని ప్రకారం వివిధ సామాజిక వర్గాలకు, మహిళలకు కేటాయింపులు జరిగాయి.

రాష్ట్రంలోని మొత్తం 17 కార్పొరేషన్లలో 5 స్థానాలను బీసీలకు, 2 ఎస్సీలకు, 1 ఎస్టీకి కేటాయించారు. మరో 5 కార్పొరేషన్లను జనరల్ కేటగిరీ మహిళలకు రిజర్వ్ చేయగా, మిగిలిన 4 స్థానాలను అన్‌రిజర్వ్‌డ్‌గా (రిజర్వేషన్ లేనివి) ప్రకటించారు. ఈ రిజర్వేషన్ల ఖరారుతో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ వేగవంతం కానుందని భావిస్తున్నారు.

రిజర్వేషన్ల కేటాయింపు ఇలా ఉంది:

ఎస్టీ (ఒకటి): మంగళగిరి-తాడేపల్లి

ఎస్సీ (రెండు): రాజమహేంద్రవరం, కర్నూలు

బీసీ - మహిళ (రెండు): మచిలీపట్నం, కాకినాడ

బీసీ - జనరల్ (మూడు): అనంతపురం, చిత్తూరు, ఏలూరు

జనరల్ - మహిళ (ఐదు): విజయనగరం, శ్రీకాకుళం, గుంటూరు, కడప, విశాఖపట్నం

అన్‌రిజర్వ్‌డ్ (నాలుగు): తిరుపతి, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు

ఈ తాజా నోటిఫికేషన్‌తో ప్రధాన నగరాలైన విశాఖపట్నం, గుంటూరు మేయర్ పీఠాలు మహిళలకు దక్కనుండగా, విజయవాడ, తిరుపతి వంటి కీలక కార్పొరేషన్లు అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీలో ఉన్నాయి. మేయర్ పదవుల రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తికావడంతో, త్వరలోనే ఎన్నికల షెడ్యూల్‌పై స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## ఈడీ, సీబీఐ సరిపోక ఈసీని వాడుకుంటున్నారు కేంద్రంపై రేవంత్ రెడ్డి ఫైర్

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలు సరిపోవన్నట్లుగా ఇప్పుడు మోదీ సర్కార్ ఎన్నికల కమిషన్‌ను (ఈసీ) కూడా దుర్వినియోగం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ూ×=) ప్రక్రియను అడ్డం పెట్టుకుని బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లను తొలగించే బాధ్యతను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు అప్పగించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. 1950లో ప్రజలకు ఓటు హక్కు కల్పించడానికి తీసుకొచ్చిన ఈ ప్రక్రియను, ఇప్పుడు బీజేపీ తన వ్యతిరేకుల ఓట్లను తొలగించడానికి వాడుకుంటోందని విమర్శించారు. ఈ చర్యల ద్వారా.. బీజేపీని వ్యతిరేకించే యువత, నిరుద్యోగులు, పేదలను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఈసీలోని మిగతా ఇద్దరు కమిషనర్లు ఎస్ఐఆర్ ప్రక్రియలోని లోపాలను వ్యతిరేకించారని, దీనివల్ల జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు బయటపడ్డాయని రేవంత్ రెడ్డి తెలిపారు. అలాంటి అధికారిని తొలగించడానికి ప్రధాని నరేంద్ర మోదీకి అభ్యంతరం ఎందుకని ఆయన ప్రశ్నించారు. బీజేపీ మత, ప్రాంతీయ ప్రాతిపదికన ప్రజలను విభజించి, ధనవంతులు-బీజేపీ మద్దతుదారులు ఒకవైపు, పేదలు-గిరిజనులు-బీజేపీ వ్యతిరేకులు మరోవైపు అనేలా రెండు వర్గాలుగా చూస్తోందని ఆరోపించారు. ఈ పరిస్థితిని మరో స్వాతంత్ర్య సంగ్రామంగా అభివర్ణించిన రేవంత్, రాహుల్ గాంధీ చేపట్టిన 'జ్ఞానేశ్ కుమార్ గో బ్యాక్' ఉద్యమం దేశాన్ని కాపాడుతుందని అన్నారు. గతంలో జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని రాహుల్ గాంధీ వ్యతిరేకించిన విషయాన్ని కూడా ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

## రోడ్లపై కాదు.. ఆధారాలతో ఈసీ వద్దకు వెళ్లండి: ఈటల రాజేందర్

హైదరాబాద్: ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలో చేపట్టిన నిరసన కార్యక్రమాలపై బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఈ ఆందోళనల వల్ల రాజధాని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రతిపక్ష నేతలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈరోజు ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఈటల... ప్రతిపక్షాల తీరుపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు చేసేవారు, అందుకు సంబంధించిన ఆధారాలతో ఎన్నికల సంఘాన్ని సంప్రదించాలని ఈటల సూచించారు. "ఎన్నికల సంఘం నుంచి అపాయింట్‌మెంట్ తీసుకుని, మీ వద్ద ఉన్న ఆధారాలను సమర్పించండి. అంతేగానీ, ఇలా రోడ్లెక్కి ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదు" అని ఆయన అన్నారు. గతంలో బీహార్‌లో 'ఓట్ల దొంగతనం' జరిగిందని ఇలాగే ఆరోపించారని, కానీ దాని ఫలితం ఏమైందో గుర్తుచేసుకోవాలని అన్నారు. బీహార్ ఎన్నికల నుంచి ఇండియా కూటమి గుణపాఠం నేర్చుకోవాలని ఈటల హితవు పలికారు. ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పోరాడటం నేర్చుకోవాలని ఆయన సూచించారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ 'చలో ఢిల్లీ - మార్చ్ ఫర్ డెమోక్రసీ' పేరుతో ఇండియా కూటమి సుప్రీంకోర్టుకు పాదయాత్ర తలపెట్టిన విషయం తెలిసిందే. ఈ నిరసనల కారణంగా ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించడంతో పాటు, కొన్ని మెట్రో స్టేషన్లను మూసివేశారు.

## 11 మంది ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు.. ఆమ్రపాలికి కీలక శాఖ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పరిపాలనలో కీలక మార్పులు చేసింది. మొత్తం 11 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ, కొందరికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల్లో 2010 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలి కాటకు కీలకమైన పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ జారీ చేసిన జీవో నెం.1985 ప్రకారం.. ప్రస్తుతం పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ఆమ్రపాలిని యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖలో ప్రభుత్వ కార్యదర్శిగా నియమించారు. ఆమె ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న 1992 బ్యాచ్ అధికారి షంషేర్ సింగ్ రావత్‌కు రిపోర్ట్ చేయనున్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న 2002 బ్యాచ్ ఐఏఎస్ అధికారి సౌరభ్ గౌర్‌ను న్యూఢిల్లీలోని ఏపీ భవన్‌లో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్‌డీ)గా నియమించారు. 2006 బ్యాచ్ అధికారి డి. మురళీధర్ రెడ్డికి గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చారు. దీంతో ఇప్పటివరకు ఆ పోస్టులో పూర్తి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎం.ఎం. నాయక్‌కు బాధ్యతల నుంచి ఉపశమనం లభించింది.

ఇతర ముఖ్య నియామకాలు ఇలా ఉన్నాయి:

మంజులే బాలాజీ దిగంబర్ (2009 బ్యాచ్): ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి. కె. నీలకంఠ రెడ్డి (2017 బ్యాచ్): యువజన సర్వీసుల డైరెక్టర్. ఈ పోస్టు అదనపు బాధ్యతల నుంచి ఐఎఫ్ఎస్ అధికారిణి ఎస్. భరణిని తప్పించారు. బి. అనిల్ కుమార్ రెడ్డి (2017 బ్యాచ్): పరిశ్రమలు, వాణిజ్య శాఖలో పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ విభాగం సంయుక్త కార్యదర్శి. ఎన్. తేజ్ భరత్ (2018 బ్యాచ్): ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ కార్యదర్శి. ఎం. వరప్రసాద్: ఏపీ పౌరసరఫరాల సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్. ఈ పోస్టు పూర్తి అదనపు బాధ్యతల నుంచి కె. కన్నబాబుకు విముక్తి లభించింది. గెదెల శ్రీను కుమార్: స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు శాఖ డిప్యూటీ సెక్రటరీ.

ఇద్దరికి అదనపు బాధ్యతలు

ప్రస్తుతం ఉద్యానవన, సెరికల్చర్ డైరెక్టర్‌గా ఉన్న డాక్టర్ కె. శ్రీనివాసులుకు వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. అదేవిధంగా, పరిశ్రమల డైరెక్టర్‌గా ఉన్న శుభమ్ బన్సల్‌కు ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు కేటాయించారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని సాధారణ పరిపాలన శాఖ స్పష్టం చేసింది.

## ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్‌పై తెలంగాణ ప్రభుత్వం పునరాలోచన.. చార్జీల తగ్గింపుకు కసరత్తు

హైదరాబాద్: హైదరాబాద్‌లో ఇటీవల ప్రారంభించిన ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్ చార్జీలపై తెలంగాణ ప్రభుత్వం పునఃసమీక్ష చేయాలని నిర్ణయించింది. ప్రస్తుత ధరలు సామాన్యులకు భారంగా ఉన్నాయంటూ ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రస్తుతం రోజువారీ కామన్ పాస్‌కు రూ. 400 (మెట్రోకు రూ. 300, ఆర్టీసీకి రూ. 100), నెలవారీ పాస్‌కు రూ. 8,500 (మెట్రోకు రూ. 7,000, ఆర్టీసీకి రూ. 1,500) చొప్పున వసూలు చేస్తున్నారు. ఈ ధరల నిర్ణయంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన సూచన మేరకు, ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని చార్జీలను పునఃపరిశీలించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం ప్రజారవాణా వ్యవస్థను బలోపేతం చేయడమేనని, ప్రజలపై అదనపు భారం మోపడం తమ లక్ష్యం కాదని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రయాణికుల అవసరాలు, ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, త్వరలోనే ఉన్నతాధికారులతో సమావేశమై అందరికీ అందుబాటులో ఉండేలా ధరలపై సరైన నిర్ణయం తీసుకుంటామని ఆయన వివరించారు. ఈ పథకం ద్వారా ప్రయాణికులకు మేలు చేకూరేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## రైతు బజార్లలో కిలో సన్నబియ్యం రూ.50కే.. ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

అమరావతి: సామాన్య ప్రజలకు ఊరట కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, రైతు బజార్ల ద్వారా నాణ్యమైన సన్నబియ్యాన్ని సరసమైన ధరకే అందించేందుకు శ్రీకారం చుట్టింది. నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు బజార్లలో కేఎన్ఎం, ఆర్ఎన్ఆర్ రకం సన్నబియ్యాన్ని కిలో రూ. 50కే విక్రయిస్తున్నారు. ఇప్పటికే రైతు బజార్లలో బీపీటీ రకం బియ్యం కిలో రూ. 49కు అందుబాటులో ఉండగా, తాజాగా కేఎన్ఎం రకాన్ని కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఒక్కో కుటుంబానికి నెలకు 26 కిలోల ప్యాకింగ్‌ను పంపిణీ చేయనున్నారు. బహిరంగ మార్కెట్‌లో సన్నబియ్యం ధర కిలో రూ. 90 వరకు ఉన్న తరుణంలో, ప్రభుత్వ నిర్ణయం సామాన్యులకు భారీ ఊరటనివ్వనుంది. నాణ్యమైన బియ్యాన్ని తక్కువ ధరకే ప్రజలకు చేరవేయడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం. ఈ విక్రయాలను పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విజయవాడలోని భవానీపురం రైతు బజార్‌లో నేడు లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రజలు తమ సమీపంలోని రైతు బజార్లను సంప్రదించి ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ప్రభుత్వం సూచించింది.

## జేఎన్‌యూ ఘటన: రాహుల్, ప్రియాంక మౌనంపై పురందేశ్వరి ఫైర్

అమరావతి: జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)లో కాంగ్రెస్ ఎంపీ లైంగిక వేధింపులకు పాల్పడినట్టు ఆరోపణలు వచ్చిన ఘటనపై ఆ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మౌనంగా ఉండటంపై బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం ఆరోపణ కాదని, నిజమని తేలిన వాస్తవమని ఆమె స్పష్టం చేశారు. ఈ విషయంపై పురందేశ్వరి మాట్లాడుతూ... "జేఎన్‌యూ పరిపాలన విభాగం నియమించిన అంతర్గత విచారణ కమిటీ నివేదికలో, నిందితుడైన కాంగ్రెస్ ఎంపీ 11 మంది విద్యార్థినులను లైంగికంగా వేధించినట్లు స్పష్టంగా తేలింది. కాంగ్రెస్ ఎంపీపై ఇంతటి తీవ్రమైన నేరం రుజువైనప్పటికీ రాహుల్, ప్రియాంక ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం బాధాకరం" అని అన్నారు. పితృస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా ప్రచారం చేసే రాహుల్ గాంధీ, ఈ విషయంలో మౌనంగా ఉంటూ నిందితుడికి పరోక్షంగా మద్దతు ఇస్తున్నారని ఆమె ఆరోపించారు. కనీసం ఒక ప్రకటన కూడా చేయకపోవడం అంటే నిందితుడిని కాపాడటమేనని విమర్శించారు. ఈ దుష్ప్రవర్తనకు పాల్పడిన ఎంపీని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో బహిష్కరించాల్సిందని, కానీ అతనికి రక్షణ కల్పించడం ద్వారా ఆ పార్టీ ద్వంద్వ వైఖరి బయటపడిందని పురందేశ్వరి దుయ్యబట్టారు. మహిళల భద్రత, గౌరవం పట్ల కాంగ్రెస్ నాయకులకు ఉన్న చిత్తశుద్ధిని ఆమె ప్రశ్నించారు. నిందితుడిపై తక్షణమే కఠినమైన చట్టపరమైన, రాజకీయపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై బీజేపీ మహిళా మోర్చా పురందేశ్వరి నేతృత్వంలో ఢిల్లీలో నిరసన ప్రదర్శన చేపట్టింది.

## క్రియాయోగంతో మానసిక, శారీరక ఆరోగ్యం.. ఆధ్యాత్మిక వికాసం

హిమాలయ తపస్వి శ్రీ జ్ఞానానందగిరి మహారాజ్ ఉద్బోధన




**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** క్రియాయోగ సాధన ద్వారా మానసిక ప్రశాంతతను పొందడంతో పాటు శారీరక, మానసిక రుగ్మతలను అధిగమించే దిశగా ప్రతి ఒక్కరూ సాధన చేయాలని హిమాలయ తపస్వి శ్రీ జ్ఞానానందగిరి మహారాజ్ పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక వికాసంతో పాటు క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆయన సూచించారు.కడెం మండలం నవాపేట్‌లోని డాక్టర్ సత్యం ట్రెడిషనల్ యోగ ఆశ్రమంలో ఆదివారం నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై దివ్యోపదేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'బ్రహ్మ జ్ఞాన భారత్' ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో క్రియాయోగ సాధన కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన జీవనానికి ఆహారపు అలవాట్లు, దినచర్య, సమయపాలన, వ్యక్తిత్వ వికాసం ఎంతో ముఖ్యమని, వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.కుటుంబ వ్యవస్థే భావితరాలకు ఆదర్శంభారతీయ సంప్రదాయ కుటుంబ వ్యవస్థను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జ్ఞానానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. తల్లిదండ్రులను గౌరవించడం,గురువులనుపూజించడం, పెద్దలను, మహిళలను సముచితంగా గౌరవించడం ద్వారా భావితరాలకు ఉన్నతమైన విలువలను అందించవచ్చని చెప్పారు. నైతిక విలువలు, క్రమశిక్షణ, సంస్కారాలను చిన్ననాటి నుంచే పిల్లలకు నేర్పించాలని సూచించారు.దేశసేవ ప్రతి ఒక్కరి బాధ్యతప్రతి క్రియాయోగ సాధకుడు దేశానికి, తాను పుట్టిన నేలకు సేవ చేయడాన్ని అత్యున్నత బాధ్యతగా స్వీకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల్లో దేశభక్తి భావనను పెంపొందించి, యువతను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడంలో యోగ సాధకులు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక సాధన వ్యక్తిగత వికాసానికే పరిమితం కాకుండా సమాజ శ్రేయస్సుకు కూడా దోహదపడాలని స్పష్టం చేశారు. యోగ సాధకులకు సర్టిఫికెట్ల ప్రదానంసమావేశం అనంతరం క్రియాయోగ ధ్యాన తపోవనంలో శిక్షణ పూర్తి చేసి అర్హత సాధించిన పలువురు అభ్యర్థులకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు యోగ సాధకులు, స్థానిక ప్రముఖులు, ఆశ్రమ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వైఎఫ్‌సీఏ కార్యవర్గానికి కుత్బుల్లాపూర్ శెట్టిబలిజ సంఘం సన్మానం



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 12 ( లోకల్ గైడ్ ప్రతినిధి) :** జంట నగరాల శెట్టిబలిజ సంఘం (వైఎఫ్‌సీఏ) నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పిచ్చేటి దేవేందర్‌రావు, నూతన కార్యవర్గ సభ్యులను కుత్బుల్లాపూర్ శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో హెచ్‌ఎంటీ చింతల్‌లోని ఆలయం వద్ద శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శెట్టిబలిజ సంఘం అభివృద్ధి, సామాజిక వర్గ ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలనిపిలుపునిచ్చారు. యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు దంపనబోయిన శ్రీనివాస్, కార్యదర్శి దొమ్మేటి శ్రీనివాస్, కోశాధికారి చెల్లుబోయిన కొండల్‌రావు, కుత్బుల్లాపూర్ శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు కందిబోయిన శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బండల నాగపూర్‌లో 130 కుటుంబాలకు సొంతింటి భరోసా..

పేదల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం



**అదిలాబాద్ లోకల్ గాడు అక్టోబర్ 12 :** బండల నాగపూర్ గ్రామాన్ని బంగారు నాగపూర్ చేసింది కేసీఆర్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి హయాంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించి తాంసి మండలం బండల నాగపూర్ గ్రామంలో 130 మంది లబ్ధిదారులకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు సోమవారం పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ.. పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో కేసీఆర్ గారు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను నిజం చేయాలనే గొప్ప ఆలోచనతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపట్టిందని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన ఇళ్లు.. పేద కుటుంబాలకు ఆత్మగౌరవానికి ప్రతీకలు అని తెలిపారు. పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, ప్రజల అభ్యున్నతే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు.బండల నాగపూర్ గ్రామంలోని 130 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందడం సంతోషకరమని, అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు తెలిపారు. అదేవిధంగా ఆనాడు పేదింటి బిడ్డ పెళ్లికి ఆర్థిక భరోసా అని ప్రారంభించిన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ.లిఅదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి



**అదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 12 :** తెలంగాణ ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రతిష్టాత్మకంగా నిర్మించి ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ, కల్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులను తాంసి మండల కేంద్రంతో పాటు బండల్ నాగపూర్ గ్రామంలో నేడు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారితో కలిసి ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి గారు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్దిదారులకు సంబంధిత చెక్కులను పంపిణీ చేసి శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ పేదింటి సొంతింటి కల సాకారం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి గారి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇళ్లను నిర్మిస్తూ వారి కళ్ళల్లో ఆనందం నింపుతోందన్నారు. కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ అడ్డి భోజరెడ్డి , ఆత్మ కమిటీ చైర్మన్ కౌడాల నారాయణ, బండల్ నాగపూర్ సర్పంచ్ పుష్ప, హౌసింగ్ ఏఈ నషీర్, హౌసింగ్ డీఈ రమేష్, ఎంపిడివో మోహన్ రెడ్డి, తాంసి ఎమ్మార్వో మధుసూదన్, తలమడుగు ఎమ్మార్వో రాజేష్ మోహన్ ,మార్కెట్ కమిటీ మెంబెర్ ధనుంజయ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తిపాకలో ప్రగతి బాట: రూ.64 లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ గూగులోత్ జ్యోతి రమేష్ నాయక్




**లోకల్ గైడ్ అక్టోబర్ 12 మహబూబాబాద్ :** మహబూబాబాద్ కేంద్రంలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ 20వ వార్డు పత్తిపాక లో రూ.64 లక్షలతో నూతన సీసీ రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 20వ వార్డు పత్తిపాక బజారులో స్థానిక కౌన్సిలర్ ఎన్నికల సమయంలో 20వ వార్డును సంపూర్ణంగా అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని ప్రజలకు మాటిచ్చామని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఆ దిశగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని మహబూబాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గూగులోత్ జ్యోతి రమేష్ నాయక్ తెలిపారు. వారితోపాటు మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ వినోద్ కుమార్ ఇందులో భాగంగా 20వ వార్డులో రూ.64 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను అంగరంగ వైభవంగా చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించి, వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు, ఇచ్చిన మాట విదంగా మహబూబాబాద్ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ సహకారంతో 20వ వార్డును మరింత అభివృద్ధి పదంలో నడిపిస్తున్నామని దయచేసి రానున్న రోజుల్లో హథిరాం నాయక్ మీరందరూ అండదండగా నిలవాలని స్థానికుడిగా తను ఓడిపోయిన సరే తన వార్డు అభివృద్ధి చెందాలని ఇక్కడ ఉన్న ప్రజలు ఇబ్బంది పడకూడదని నిత్యం ఇక్కడున్నటువంటి ప్రజల గురించి ఆలోచిస్తూ ఇక్కడ అభివృద్ధి చెరగాలని పట్టుబట్టి చేసి చూపిస్తున్నాడు కాబట్టి ఎలాంటి మాయ మాటలు చెప్పే వాళ్ళని నమ్మకండి, స్థానికుడైన హత్తి రామ్ నాయక్ గారు మీకు ఏ అవసరం ఉన్న ఏ కష్టం ఉన్న మీకు అందుబాటులో ఉండే నాయకుడిని మీరు కాపాడుకోవాలని సూచించారు, ఏదో జాతరకు వచ్చి పోయినట్టు ఎప్పుడో ఒకసారి వార్డులో తిరిగి వెళ్లే వాళ్లను దయచేసి ప్రోత్సహించకండి స్థానికుడైన అత్తిరాం నాయక్ గారిని ఇకనుండి నైనా మీరు ఆదరించి భవిష్యత్ తరాల్లో మీరు అతను వెంటే ఉండాలని కోరారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిపోయిన సరే మీ వెన్నంటే ఉంటూ మీయొక్క కష్ట సుఖాల్లో తోడుంటే ఈ యొక్క వార్డులో ఎలాంటి సమస్యలున్న పరిష్కరించడానికి నిత్యం మీ వెంటే ఉంటూ కృషి చేస్తానన్నారు ఈ యొక్క కార్యక్రమంలో 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ధరావత్ హాతీరం నాయక్, ఎనిమిదో వార్డు కౌన్సిలర్ బానోత్ భాస్కర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, డిఈ ఉపేందర్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తాళ్ల పెళ్లి అజయ్, కృష్ణ, శ్యామ్, తిరుమలేష్, సిపిఎం పార్టీ నాయకులు, లాలయ్య, మహేందర్, రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు...

## అమెరికా 'కల'.. మారిన వాస్తవాలు!

**ఓపీటీపై 70 వేల డాలర్ల ఫీజు ప్రతిపాదన..**

**విదేశీ విద్యార్థుల్లో ఆందోళన**

**విదేశీ విద్య వెనుక పెరుగుతున్న ఆర్థిక భారం.. వీసా అనిశ్చితితో సవాళ్లు.. భావోద్వేగాలకు కాదు, వాస్తవాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన సమయం**

**సంపాదకీయం**




**వనం రామకృష్ణ,మేడ్చల్ జిల్లా ప్రతినిధి :** అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించి, మంచి ఉద్యోగం సంపాదించి, అక్కడే స్థిరపడాలనే ఆకాంక్ష దశాబ్దాలుగా భారతీయ మధ్యతరగతి కుటుంబాలను ప్రభావితం చేస్తోంది. ఈ లక్ష్య సాధన కోసం తల్లిదండ్రులు తమ జీవితకాల పొదుపును ఖర్చు చేయడంతోపాటు, లక్షల రూపాయల విద్యా రుణాలు తీసుకోవడానికీ వెనుకాడటం లేదు. అయితే విదేశీ విద్యకు పెరుగుతున్న వ్యయం, మారుతున్న ఉద్యోగ మార్కెట్, వీసా నిబంధనల్లో అనిశ్చితి విద్యార్థులు తమ భవిష్యత్తు ప్రణాళికలను పునఃపరిశీలించుకునే పరిస్థితిని కల్పిస్తున్నాయి. అమెరికా వెళ్లడమే విజయానికి హామీ కాదనే వాస్తవాన్ని గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది.

### రుణాల భారం.. ఉద్యోగంపై అనిశ్చితి

అమెరికాలో చదువుకోవడానికి ట్యూషన్ ఫీజులు, నివాసం, ఆరోగ్య బీమా, ప్రయాణం, ఇతర వ్యక్తిగత ఖర్చుల కోసం భారీ మొత్తంలో డబ్బు అవసరమవుతుంది. విశ్వవిద్యాలయం, కోర్సు, నగరాన్ని బట్టి ఈ వ్యయం మారుతుంది. కొన్ని కుటుంబాలు రూ.35 లక్షల నుంచి రూ.50 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ మొత్తాన్ని వెచ్చించాల్సి వస్తోంది. విద్యా రుణాలతో ఈ ఖర్చును భరించినప్పుడు, చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగం సంపాదించి అప్పులు తీర్చాలనే ఒత్తిడి విద్యార్థులపై పడుతుంది.అయితే విదేశీ డిగ్రీ పొందిన ప్రతి ఒక్కరికీ వెంటనే ఉద్యోగం లభిస్తుందనే హామీ లేదు. ఉద్యోగాన్వేషణకు పట్టే సమయం, ప్రారంభ వేతనం, జీవన వ్యయం, రుణ వాయిదాలు ఆర్థిక పరిస్థితిని ప్రభావితం చేస్తాయి. అందువల్ల విశ్వవిద్యాలయం పేరును మాత్రమే చూసి నిర్ణయం తీసుకోకుండా, కోర్సు నాణ్యత, పరిశ్రమలో డిమాండ్, ఉద్యోగ అవకాశాలు, మొత్తం ఖర్చు, పెట్టుబడిపై ఆశించగల ప్రతిఫలాన్ని అంచనా వేయాలి.

### ఓపీటీపై 70 వేల డాలర్ల ప్రతిపాదన

అమెరికా ఉన్నత విద్యను ఎంచుకునే భారతీయ విద్యార్థుల్లో ఆందోళన పెంచుతున్న మరో పరిణామం ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రెనింగ్ (ఓపీటీ) కార్యక్రమానికి సంబంధించిన కొత్త ఫీజు ప్రతిపాదన. అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం 2026 అక్టోబర్ 8న ఫెడరల్ రిజిస్టర్‌లో ప్రచురించిన ప్రతిపాదిత నిబంధన ప్రకారం, అర్హత కలిగిన ఎఫ్-1 అంతర్జాతీయ విద్యార్థికి తొలిసారి ఓపీటీ అవకాశం కల్పించేందుకు సంబంధిత విద్యాసంస్థ 70 వేల డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. తదుపరి ఓపీటీ సిఫారసుకు 30 వేల డాలర్ల ఫీజును ప్రతిపాదించారు. ఇక్కడ ఒక కీలక విషయాన్ని స్పష్టంగా గుర్తించాలి. ఇది ప్రతిపాదిత నిబంధన మాత్రమే; అమల్లోకి వచ్చిన తుది నిర్ణయం కాదు. ప్రతిపాదన ప్రకారం నేరుగా ఫీజు చెల్లించాల్సిన బాధ్యత విద్యాసంస్థలపై ఉంటుంది. అయితే ఈ భారీ వ్యయాన్ని సంస్థలు విద్యార్థులకు, ఇతర విద్యార్థులకు లేదా యజమానులకు బదిలీ చేసే అవకాశం ఉందని కూడా అమెరికా ప్రభుత్వం ప్రస్తావించింది. అందువల్ల ఈ ప్రతిపాదన తుది రూపం దాల్చితే విదేశీ విద్యార్థులకు అవకాశాలు, విశ్వవిద్యాలయాల నిర్ణయాలు, నియామక సంస్థలపై ఎలాంటి ప్రభావం పడుతుందనేది పరిశీలించాల్సి ఉంది. ప్రజాభిప్రాయాలు స్వీకరించిన తర్వాతే తుది నిబంధనపై స్పష్టత వస్తుంది.

### ఓపీటీ, హెచ్-1బీ.. తేడా తెలుసుకోవాలి

సాధారణంగా అర్హత కలిగిన అంతర్జాతీయ విద్యార్థులు చదువు పూర్తయ్యాక తమ విద్యకు సంబంధించిన రంగంలో 12 నెలల వరకు ఓపీటీ ద్వారా పనిచేసే అవకాశం పొందవచ్చు. అర్హత కలిగిన సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, గణితం (స్టెమ్) కోర్సుల గ్రాడ్యుయేట్లు మరో 24 నెలల పొడిగింపునకు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇందుకు నిర్దిష్ట అర్హతలు, యజమానికి సంబంధించిన నిబంధనలు వర్తిస్తాయి. దీర్ఘకాలిక ఉద్యోగం కోసం హెచ్-1బీ వీసా మరో కీలక దశ. తగిన ఉద్యోగం లభించడం, యజమాని స్పాన్సర్‌షిప్, చట్టపరమైన అర్హతలు, వర్తించే ఎంపిక ప్రక్రియ వంటి అంశాలు ఇందులో కీలకం. ఓపీటీ లభించిందంటే హెచ్-1బీ వీసా ఖాయమైనట్లు కాదు. అలాగే అమెరికాలో చదివిన ప్రతి ఒక్కరికీ అక్కడే స్థిరపడే అవకాశం ఉంటుందని భావించడం సరికాదు.

### పార్ట్‌టైమ్ ఉద్యోగాలు.. నిబంధనలే ముఖ్యం

చదువుకుంటూనే పార్ట్‌టైమ్ ఉద్యోగం చేసి ఖర్చులు తగ్గించుకోవాలని అనేకమంది విద్యార్థులు భావిస్తారు. అయితే విద్యార్థి వీసా నిబంధనల ప్రకారం అనుమతించిన పని, గంటలు, ఉద్యోగ రకాన్ని తప్పనిసరిగా పాటించాలి. ఆదాయం కోసం నిబంధనలను ఉల్లంఘించడం భవిష్యత్తులో ఇమ్మిగ్రేషన్ సమస్యలకు దారితీయవచ్చు.ఉద్యోగం ఖాయం చేస్తామని, వీసా సులభంగా వస్తుందని హామీ ఇచ్చే కన్సల్టెన్సీలను గుడ్డిగా నమ్మకూడదు. విశ్వవిద్యాలయ గుర్తింపు, ఫీజుల వివరాలు, ఆర్థిక పత్రాలు, వీసా ప్రక్రియను అధికారిక సమాచారంతో సరిపోల్చుకోవాలి. ఒప్పందాలను చదివి, చెల్లింపులకు రసీదులు తీసుకోవాలి. తప్పుడు పత్రాలు సమర్పించడం వల్ల కలిగే పరిణామాలను తక్కువగా అంచనా వేయకూడదు.

### స్వదేశంలో అవకాశాలనూ పరిశీలించాలి

అమెరికాపై భారతీయ విద్యార్థుల ఆసక్తి తగ్గిపోయిందని లేదా అందరూ స్వదేశానికి తిరిగి వస్తున్నారని ఆధారాలు లేకుండా నిర్ధారించలేం. అలాంటి వాదనలకు బదులుగా అధికారిక గణాంకాలను పరిశీలించాలి. అదే సమయంలో భారత్‌లో సాంకేతిక పరిజ్ఞానం, డేటా విశ్లేషణ, ఇంజినీరింగ్, ఆర్థిక సేవలు, పరిశోధన, స్టార్టప్‌ల వంటి రంగాల్లో ఉన్న అవకాశాలను కూడా అంచనా వేయాలి.విదేశీ విద్యను పూర్తిగా తిరస్కరించాల్సిన అవసరం లేదు. విదేశాల్లో చదివితేనే మంచి భవిష్యత్తు ఉంటుందనే భావనకూ ఆధారం లేదు. దేశీయ విద్యాసంస్థల్లో నాణ్యమైన కోర్సులు, తగిన నైపుణ్యాలు, పరిశ్రమ అనుభవం ద్వారా కూడా కెరీర్‌ను నిర్మించుకోవచ్చు. విదేశీ, స్వదేశీ విద్యా మార్గాలను ఖర్చు, నాణ్యత, ఉద్యోగ అవకాశాలు, దీర్ఘకాలిక లక్ష్యాల ఆధారంగా పోల్చుకోవాలి.

### ప్రభుత్వాలు, విద్యాసంస్థల బాధ్యత ఏమిటి

విదేశీ విద్యకు సంబంధించిన అధికారిక సమాచారం విద్యార్థులకు సులభంగా అందుబాటులో ఉండాలి. వీసా నిబంధనలు, విద్యా రుణాలు, విశ్వవిద్యాలయ గుర్తింపు, విదేశాల్లో విద్యార్థుల హక్కులపై అవగాహన కల్పించాలి. విదేశీ విద్య పేరుతో మోసాలకు పాల్పడే ఏజెన్సీలపై ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను బలోపేతం చేయాలి. బ్యాంకులు కూడా రుణాల వడ్డీ, తిరిగి చెల్లింపు గడువు, మారటోరియం అనంతర బాధ్యతలను స్పష్టంగా వివరించాలి.అమెరికా ప్రభుత్వం ప్రతిపాదించిన ఫీజు అమల్లోకి వస్తుందా? వస్తే దాని వ్యయాన్ని విద్యాసంస్థలు భరిస్తాయా, విద్యార్థులపై మోపుతాయా? భారతీయ విద్యార్థుల ప్రవేశాలు, ఉద్యోగ అవకాశాలపై దాని ప్రభావాన్ని అంచనా వేయడానికి సమగ్ర సమాచారం ఉందా? ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు అవసరం. విధాన మార్పులపై విద్యార్థులు, విశ్వవిద్యాలయాలు ముందుగానే సమాచారం పొందేలా పారదర్శకత ఉండాలి.

### నిర్ణయం కలతో కాదు.. లెక్కలతో!

విదేశీ విద్య ఒక అవకాశం మాత్రమే; అది ఉద్యోగానికి, అధిక ఆదాయానికి లేదా శాశ్వత నివాసానికి హామీ ఇచ్చే ఒప్పందం కాదు. అమెరికా వెళ్లే ముందు మొత్తం ఖర్చు, రుణ భారం, కోర్సు నాణ్యత, ఉద్యోగ అవకాశాలు, వీసా నిబంధనలు, అత్యవసర పరిస్థితుల్లో కుటుంబం భరించగల ఆర్థిక సామర్థ్యాన్ని సమగ్రంగా పరిశీలించాలి.అమెరికా కలను వదులుకోవాలా, కొనసాగించాలా అనేది వ్యక్తిగత నిర్ణయం. కానీ అది పుకార్ల ఆధారంగా కాకుండా, ధ్రువీకరించిన సమాచారం, వాస్తవిక అంచనాలు, ఆర్థిక సామర్థ్యంపై ఆధారపడి ఉండాలి. విద్యార్థుల ఆశయాల కోసం కుటుంబాల ఆర్థిక భద్రతను పణంగా పెట్టకూడదు. విదేశీ విద్య నిజమైన అవకాశంగా మారాలంటే ముందుచూపు, సరైన ప్రణాళిక, నిబంధనలపై అవగాహన తప్పనిసరి. విదేశాలకు వెళ్లడం విజయానికి కొలమానం కాదు; నేర్చుకున్న విద్యతో జీవితాన్ని స్థిరంగా నిర్మించుకోవడమే అసలైన విజయం.

## చిట్యాల పోలీస్ స్టేషన్ ను సందర్శించి తనిఖీ చేసిన ఐజీ షాహనవాజ్ ఖాసిం

**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** చిట్యాల పోలీస్ స్టేషన్‌ను యాదాద్రి జోన్ ఐజీ షాహనవాజ్ ఖాసిం సందర్శించి, పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న విధులు, కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డులు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐజీ వెంట ఉన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల పరిష్కారం, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళలు, బాలల భద్రతకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఐజీ షాహనవాజ్ ఖాసిం మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సావధానంగా విని చట్టప్రకారం సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించి, బాధితులకు పోలీస్ శాఖపై నమ్మకం కలిగించేలా విధులు నిర్వహించాలని ఆదేశించారు.చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారితో పాటు ఇతర రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఐజీ సూచించారు. తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించి, సంబంధిత శాఖల సమన్వయంతో నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాహనదారులకు హెల్మెట్, సీట్‌బెల్ట్



వినియోగం, వేగ నియంత్రణ, రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ ప్రమాదాల నివారణకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి క్షతగాత్రులకు సకాలంలో వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పోక్సో (ఫ్యాజూలా) చట్టం కింద నమోదయ్యే కేసుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఐజీ తెలిపారు. బాలలపై లైంగిక నేరాలకు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే చట్టప్రకారం స్పందించి, బాధిత బాలబాలికలకు అవసరమైన రక్షణ, భరోసా కల్పించాలని సూచించారు. బాధితుల గోప్యతను కాపాడుతూ, నిబంధనల ప్రకారం సున్నితంగా విచారణ చేపట్టాలని, సంబంధిత కేసుల్లో శాస్త్రీయ ఆధారాలు సేకరించి నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని ఆదేశించారు. బాలలపై నేరాలు జరగకుండా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలపై ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించేలా చైతన్యం కల్పించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు, ఇళ్ల దొంగతనాలు, వాహనాల చోరీలు, ఇతర ఆస్తి సంబంధిత నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఐజీ సూచించారు. గతంలో దొంగతనాలు జరిగిన ప్రాంతాలు, నేరాలు ఎక్కువగా నమోదయ్యే ప్రాంతాలను గుర్తించి నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచడంతో పాటు సీసీ కెమెరాల వినియోగాన్ని ప్రోత్సహించాలని, నేరస్తుల కదలికలను గుర్తించేందుకు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆదేశించారు. దొంగతనాల కేసుల్లో నిందితులను గుర్తించేందుకు పక్కా ఆధారాలు సేకరించి, చోరీకి గురైన ఆస్తిని రికవరీ చేసేందుకు సమన్వయంతో దర్యాప్తు చేపట్టాలని సూచించారు.రౌడీషీటర్లు, గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తులు, పునరావృత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలతో సమన్వయం పెంచుకుంటూ, అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించేలా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. సైబర్ నేరాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులు వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేసేలా ప్రచారం నిర్వహించాలని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తూ, దర్యాప్తులను వేగవంతం చేయాలని, నేరాలకు సంబంధించిన సాక్ష్యాధారాలను పకడ్బందీగా సేకరించాలని ఐజీ ఆదేశించారు. కోర్టు కేసుల్లో సాక్షుల హాజరు, సమన్ల అమలు, చార్జిషీట్ల దాఖలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, నేరస్తులకు శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహిస్తూ, విధుల్లో పారదర్శకత, క్రమశిక్షణ పాటించాలని తెలిపారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, జిల్లా పోలీస్ శాఖ తరఫున రోడ్డు ప్రమాదాల నివారణ, నేరాల నియంత్రణ, మహిళలు, బాలల భద్రత, దొంగతనాల అరికట్టడం, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఐజీ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత పెంచి, పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే లక్ష్యంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఐజీ షాహనవాజ్ ఖాసిం. సూచించారు.ఈ తనిఖీలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్‌తో పాటు నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి చిట్యాల సీఐ సురేష్, ఎస్.ఐ వెంకట్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశం




**అదిలాబాదు లోకల్ గాడు అక్టోబర్ 12 :** ప్రజావాణి ద్వారా అందే ప్రతి ఫిర్యాదును నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యాన్ని సహించబోమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ఉపాధి హామీ పథకం, భూభారతి తదితర అంశాలపై కలెక్టరేట్ స్థాయిలో 42, మండల స్థాయిలో 47 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఇతర శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి, ఫిర్యాదుల పరిష్కారానికి తీసుకున్న చర్యలను నిర్ణీత గడువులోగా ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ఒకే సమస్యపై ప్రజలు పదేపదే ఫిర్యాదులు చేయాల్సిన పరిస్థితి రాకుండా శాశ్వత పరిష్కారాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా రెవెన్యూ అధికారి స్రవంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంలో భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ



**అదిలాబాదు లోకల్ గైడ్ అక్టోబర్ 12 నిర్మల్ :** నిర్మల్ కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సోమవారం నెలవారీ తనిఖీల్లో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలోని రికార్డులు, రిజిస్టర్లను తనిఖీ చేసి, సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక వ్యవస్థల సన్నద్ధతను సమీక్షించారు. ఈవీఎం గోదాం వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు నిరంతరం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. పోలీసు సిబ్బంది సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన పరికరాలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, ఎలాంటి లోపాలకు తావులేకుండా చూడాలని సూచించారు. ఈ తనిఖీలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, డీపీఆర్వో ఇ. విష్ణువర్ధన్, తహసీల్దార్ రాజు, అధికారులు స్వాతి, పోలీసు, అగ్నిమాపక శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల హక్కుల సాధనకు ఐక్యంగా కదలాలి

తుడుందెబ్బ కరపత్రం విడుదల..

17న తహసీల్దార్ కార్యాలయం ముట్టడి



**చర్ల, లోకల్ గైడ్ న్యూస్ :** ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉద్యమించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) నాయకులు పిలుపునిచ్చారు. ఈ నెల 17న చర్ల తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం కొమరం భీమ్ విగ్రహం ఎదుట కరపత్రాలను విడుదల చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టం, 1996 పేసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, గిరిజనేతరుల వలసలను నియంత్రించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఏజెన్సీ ఉద్యోగాల్లో ఆదివాసీలకు నిబంధనల ప్రకారం అవకాశాలు కల్పించాలని, అక్రమ భవన నిర్మాణాలు, అధిక వడ్డీ వ్యాపారాలు, అక్రమ రియల్ ఎస్టేట్ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివాసీల భూముల పరిరక్షణతో పాటు ఏజెన్సీ చట్టాలను నిర్వీర్యం చేసే చర్యలను అరికట్టాలని స్పష్టం చేశారు. చట్టాల అమలులో నిర్లక్ష్యం వహించే అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, తమ హక్కుల సాధన కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని నాయకులు తెలిపారు. ఈ నెల 17న జరిగే ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తాటి రామకృష్ణ, పూనెం రవికిరణ్, తాటి తేజశ్రీ, తుర్రం ఆదినారాయణ, కోరం బిక్షపతి, కలం శ్రీనివాస్, తాటి శ్రీను, సరేం సందీప్, అలెం కిషోర్, పర్శిక వినయ్, కోరం వేణు, ఇర్ప అరుణ్ తేజ్, కారం కన్నారావు, సోయం సీతారాములు, పూజారి సంతోష్, కారం సాయి, తుర్రం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకు ఇసుక లారీలు నిలిపివేయాలి

చర్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ మహా ధర్నా



**చర్ల, లోకల్ గైడ్ న్యూస్ :** భద్రాచలం నుంచి వెంకటాపురం వరకు రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకు ఇసుక లారీల రాకపోకలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ చర్ల మండల బీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహా ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొని ఇసుక లారీల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ, భద్రాచలం నుంచి వెంకటాపురం వరకు రహదారిపై ఇసుక లారీల రాకపోకల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లారీల కారణంగా వెలువడే ఇసుక ధూళితో ప్రజలు అలర్జీలు, ఊపిరితిత్తుల సమస్యలతో అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తున్నామని చెబుతున్నప్పటికీ, భద్రాచలం నుంచి వెంకటాపురం వరకు ప్రయాణిస్తే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అర్థమవుతాయని విమర్శించారు. రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. విద్యుత్, నీటి సమస్యలతో పంటలు పండుతాయో లేదోనని రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకు ఇసుక లారీలను నిలిపివేయాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పంజా రాజు, కాకి అనిల్, తడికల బుల్లబ్బాయి, అంబోజి సతీష్, కుప్పాల నిరంజన్, కనుకు భద్రం, పలక రమేష్, రావుల కిషోర్, మామిడి రాజు, ఎడ్ల రామదాసు, కట్టం కన్నారావు, పాసిగంటి సంతోష్, గాదంశెట్టి కిషోర్, మెంతుల నాగరాజు, రాట్నాల శ్రీరామ్మూర్తి, కొంగూరి సోమరాజు, బట్ట కొమరయ్య, గుమ్మల నరేంద్ర, ఎలకం నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రిమ్స్ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు ఎమ్మెల్యే పాయల్ శంకర్

**అదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 12 :** ఆదిలాబాద్: ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాయల్ శంకర్ అధికారులను ఆదేశించారు. రిమ్స్ ఆసుపత్రిని సందర్శించిన ఆయన, మంజూరైన మరియు ప్రతిపాదించిన వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా ఆసుపత్రుల తర్వాత పెద్ద సంఖ్యలో రోగులు ఆదిలాబాద్ రిమ్స్‌కు వైద్యం కోసం వస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల ప్రజలకు రిమ్స్ ఆసుపత్రి ప్రధాన వైద్య కేంద్రంగా ఉందని, పెరుగుతున్న రోగుల సంఖ్యకు అనుగుణంగా ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని తెలిపారు. రిమ్స్‌లో రూ.50 కోట్ల వ్యయంతో ఎంసీహెచ్ (వీజం) భవన నిర్మాణానికి ,అలాగే సుమారు రూ.11.10 కోట్ల వ్యయంతో మరుగుదొడ్ల నిర్మాణం, అంతర్గత సీసీ రోడ్లు, ప్లంబింగ్ తదితర పనులను మంజూరు లభించిందని వెల్లడించారు. . ఆసుపత్రిలో రోగులకు పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన రవాణా సౌకర్యాలు, అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే ఈ పనుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ పనులను వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో చేపట్టి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. మున్సిపల్, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ (=ఒడీ), వైద్య ఆరోగ్య శాఖలకు చెందిన ఇంజినీరింగ్ అధికారులకు సంబంధిత పనుల బాధ్యతలను అప్పగించి, పరస్పర సమన్వయంతో పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది సేవలే రోగులకు ఎంతో విలువైనవని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలు వైద్యులను దేవుళ్లుగా భావించి ఆసుపత్రికి వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి రోగికి మానవతా దృక్పథంతో, అంకితభావంతో వైద్య సేవలు అందించాలని కోరారు. రోగుల పట్ల సానుభూతితో వ్యవహరిస్తూ మెరుగైన చికిత్స అందించేందుకు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రిమ్స్‌లో



వైద్యుల నియామకాల సమస్యను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, మారుమూల ప్రాంతాల్లో వైద్యులు పనిచేసేలా ప్రోత్సాహకాలు కల్పించే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా రిమ్స్ ఆసుపత్రిలో మరిన్ని అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.98 కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ నిధులు అత్యంత అవసరమని పేర్కొంటూ, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు రూ.98 కోట్ల ప్రతిపాదనలకు అనుమతులు మంజూరు చేసి, అవసరమైన నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్ రిమ్స్‌నుప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే సమర్థవంతమైన వైద్య కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి కొనసాగిస్తాననిఅన్నారు

## పనిమనిషే హంతకురాలు.. భర్తతో కలిసి ఘాతుకం!

వృద్ధురాలిని హత్య చేసి 8 తులాల బంగారు ఆభరణాల దోపిడీ

గతంలోనూ చోరీలకు పాల్పడిన నిందితురాలు..

భార్యాభర్తల అరెస్ట్




**కామారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 12 (లోకల్ గైడ్ తెలంగాణ) :** నమ్మకంగా ఇంట్లోకి అడుగుపెట్టింది.. అదును చూసి బంగారు ఆభరణాలపై కన్నేసింది.. తనను గుర్తుపడుతుందనే భయంతో వృద్ధురాలి ప్రాణాలనే బలిగొంది. పనిమనిషిగా ఉంటూ నమ్మకాన్ని సంపాదించిన మహిళ.. తన భర్తతో కలిసి హత్యకు పథకం రచించింది. చివరకు వృద్ధురాలిని హత్య చేసి, ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను దోచుకెళ్లింది. కామారెడ్డి పట్టణంలోని ముష్రీఫ్‌బాగ్‌లో సంచలనం సృష్టించిన వృద్ధురాలి హత్య, దోపిడీ కేసును పట్టణ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నిందితులైన భార్యాభర్తలను అరెస్ట్ చేసి, సుమారు 8 తులాల బంగారు ఆభరణాలతో పాటు సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. గతంలోనూ మరో ఇంట్లో పనిమనిషిగా పనిచేస్తూ బంగారు ఆభరణాలను చోరీ చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.

### ఒంటరిగా ఉన్న సమయంలో హత్య

పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. కామారెడ్డి పట్టణంలోని ముష్రీఫ్‌బాగ్‌కు చెందిన చిట్మల్ అనసూయ (66) సెప్టెంబర్ 29న సాయంత్రం 6 గంటల నుంచి 7.30 గంటల మధ్య హత్యకు గురయ్యారు. ఆమె భర్త ఇంటి నుంచి బయటకు వెళ్లిన సమయంలో అనసూయ ఇంట్లో ఒంటరిగా ఉన్నారు. తిరిగి వచ్చిన భర్త ఆమె మంచంపై అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించారు. మెడపై గాయాల గుర్తులు ఉండటంతో పాటు, ఆమె ధరించిన బంగారు పుస్తెల తాడు, రెండు ఉంగరాలు, చెవి ఆభరణాలు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు హత్య, దోపిడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### పక్కా ప్రణాళికతో ఘాతుకం

జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్ పర్యవేక్షణలో పట్టణ పోలీస్ ఇన్‌స్పెక్టర్ బి. నరహరి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. సంఘటనా స్థలంలో లభించిన ఆధారాలు, సాంకేతిక సమాచారాన్ని విశ్లేషిస్తూ నిందితుల కోసం గాలించారు. ఈ క్రమంలో మృతురాలి ఇంట్లో పనిమనిషిగా పనిచేస్తున్న బోసు రజితపై అనుమానం రావడంతో ఆమె కదలికలపై నిఘా పెట్టారు. రజిత, ఆమె భర్త బోసు నర్సింగ్‌లను గంజ్ పాఠశాల సమీపంలో అదుపులోకి తీసుకుని విచారించగా నేరానికి సంబంధించిన వివరాలు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించాలనే దురాలోచనతో అనసూయ ఇంట్లోని బంగారు ఆభరణాలను దొంగిలించాలని భార్యాభర్తలు పథకం వేసుకున్నట్లు విచారణలో వెల్లడైందని పేర్కొన్నారు. తమను అనసూయ గుర్తించే అవకాశం ఉందని భావించి ఆమెను హత్య చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.పథకంలో భాగంగా అనసూయ భర్త ఇంట్లో లేని సమయంలో రజిత తన భర్త నర్సింగ్‌తో కలిసి ఇంట్లోకి ప్రవేశించినట్లు పోలీసులు వెల్లడించారు. అనసూయ పూజ చేస్తున్న సమయంలో విద్యుత్ సరఫరాను నిలిపివేసి, ఆమెను కింద పడేసి మరో గదిలోకి ఈడ్చుకెళ్లినట్లు తెలిపారు. అనంతరం తువ్వాలుతో గొంతు బిగించి హత్య చేసి, ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను తీసుకుని వెళ్లినట్లు విచారణలో వెల్లడైందని పేర్కొన్నారు. హత్య అనంతరం అనుమానం రాకుండా రజిత యథావిధిగా పనిమనిషిగా వ్యవహరించినట్లు పోలీసులు తెలిపారు.

### గతంలోనూ బంగారం చోరీ

రజిత గతంలోనూ దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. 2023 సెప్టెంబర్‌లో కామారెడ్డికి చెందిన భూమయ్య ఇంట్లో పనిమనిషిగా పనిచేసిన సమయంలో సుమారు నాలుగు తులాల బంగారు పుస్తెల తాడు, ఐదు గ్రాముల బంగారు చెవి కమ్మలను చోరీ చేసినట్లు విచారణలో తెలిపిందని పేర్కొన్నారు. ఇంటి యజమాని, ఆయన భార్య వేర్వేరు పనులపై బయటకు వెళ్లిన సమయంలో ఈ చోరీ జరిగినట్లు వెల్లడించారు.

### 8 తులాల బంగారం స్వాధీనం

ఈ కేసులో నిందితులైన బోసు రజిత (40), ఆమె భర్త బోసు నర్సింగ్ (48)లను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరు కామారెడ్డిలోని బతుకమ్మ కుంట ప్రాంతానికి చెందినవారు. నిందితుల నుంచి బంగారు పుస్తెల తాడు, రెండు ఉంగరాలు, చెవి ఆభరణాలు కలిపి సుమారు 8 తులాల బంగారంతో పాటు నిందితురాలి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్ నిమిత్తం న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రజావాణిలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు



**ఖమ్మం, అక్టోబర్ - 12: లోకల్ గైడ్ :** ప్రజావాణిలో ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదు దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ముదిగొండ మండలం మల్లన్నపాలెం గ్రామానికి చెందిన ఎస్.కే. జాన్ బీ తన సదరం సర్టిఫికెట్‌లో తప్పుడు వివరాల కారణంగా దివ్యాంగుల పింఛన్ నిలిచిపోయిందని, తిరిగి పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. ఈ విషయాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని డీఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు. పీడీఎస్‌యూ అధ్యక్షుడు టి. లక్ష్మణ్ పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పేరుతో ముందస్తు ఇంటర్మీడియట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్న వేదాంత లెర్నింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దీనిపై పరిశీలించి నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఏదులాపురం పట్టణానికి చెందిన ఎస్.కే. ఆఫ్సానా తాను ఎంబీఏ పూర్తి చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, విద్యార్హతలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలపై పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపాధి అధికారికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్ కు వ్యతిరేకంగా ఢిల్లీలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** సర్ కు వ్యతిరేకంగాడకేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి రాజీనామా చేయాలని ఏఐసీసీ ఆధ్వర్యంలో దేశ రాజధాని న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న భారీ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు

## సరస్వతి నగర్ కు మంచి నీటి సౌకర్యం కల్పించండి



**నారాయణపేట అక్టోబర్ 12:**నారాయణపేట పట్టణంలోని మూడో వార్డు లోనీ సరస్వతి నగర్ కాల నీకి మంచినీటి సౌకర్యం కల్పించాలని వార్డు కౌన్సి లర్ కాకర్ల నారాయణమ్మ కాలనీవాసులతో కలిసి సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రా న్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ గత 6నెలల నుండి సరస్వతి నగర్ లో మంచి నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని మంచినీటి సరఫరా చేసేందుకు కృషి చేయాలని అన్నారు. కాలనీలో 100 నుండి 150 కుటుంబాలు ఉన్నాయని గత ఆరు నెల ల ముందు కాలనీకి మిషన్ భగీరథ పైప్ లైన్ వేశారు. భగీరథ పైప్ లైన్ లో మంచి నీటి రావడంలేదని ఆమె తెలిపారు. సరస్వతి నగర్లో నెలకొన్న నీటి సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు.

# పి ఎం ధన్‌ధాన్య కృషి యోజన అమలులో విశిష్ట సేవలకుపేట కలెక్టర్ కు ఉత్తమ అవార్డు

**న్యూఢిల్లీలో వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ ప్రియాంక.**




**నారాయణపేట అక్టోబర్ 12:** నారాయణపేట జిల్లా లో ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన కార్యక్రమం అమలులో విశిష్ట సేవలు అందించినందుకు జిల్లా కలెక్టర్ ప్రియాంక సోమ వారం న్యూఢిల్లీలో వ్యవ సాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు. వ్యవసా య రంగ అభివృద్ధి, రైతుల సంక్షేమం, ప్రభుత్వ పథకా ల సమర్థవంతమైన అమ లులో జిల్లా యంత్రాంగం చేసిన కృషికి ఈ గుర్తింపు లభించడం విశేషం.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన లక్ష్యాలకు అనుగుణంగా వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతులకు ప్రభుత్వ పథకాల ప్రయోజ నాలు అందించడం, వ్యవ సాయ సంబంధిత కార్యక్ర మాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం వంటి అంశాల్లో అధికారులు అంకితభా వంతో పనిచేయడం అభి నందనీయమని పేర్కొ న్నారు. జిల్లాలో వ్యవసా య రంగానికి సంబంధిం చిన అభివృద్ధి కార్యక్రమా లను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తూ, సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.ఈ అవార్డు సాధనలో భాగస్వాములైన జిల్లా అధికారులందరికీ, వారి బృందాలకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినం దనలు తెలిపారు. ప్రతి ఒక్కరి సహకారం, కృషి, బాధ్యతాయుతమైన పనితీరు ఈ విజయానికి పునాది అని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే బృంద స్ఫూర్తిని కొనసా గిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు జిల్లా అభివృద్ధిలో మరిన్ని మైలురాళ్లను సాధించాలని ఆకాంక్షిం చారు.నారాయణపేట జిల్లాకు లభించిన ఈ గుర్తింపు జిల్లా యంత్రాంగా నికి మరింత బాధ్యతను పెంచిందని, రానున్న రోజు ల్లో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ఈ అవార్డు ప్రేరణగా నిలుస్తుం దని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రత్యేక విద్యాబోధనకు అవకాశం.

**– బంట్వారం మోడల్ స్కూల్లో గెస్ట్ స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టు భర్తీ.**

**– ఐదు నెలల పాటు ఉద్యోగ అవకాశం.**

**– నెలకు రూ.16,500 గౌరవ వేతనం.**



**లోకల్ గైడ్/బంట్వారం :** ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు బంట్వారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో గెస్ట్ స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టును భర్తీ చేయనున్నారు. ఈ పోస్టుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బ్యూలా తెలిపారు. ఇవీ విద్యార్హతలు.బీఎడ్ (స్పెషల్ ఎడ్యుకేషన్) పూర్తి చేసిన అభ్యర్థులు ఈ పోస్టుకు అర్హులని ప్రిన్సిపాల్ వెల్లడించారు. సాధారణ బీఎడ్‌తో పాటు డిప్లొమా ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్ లేదా పీజీ డిప్లొమా ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్ పూర్తి చేసిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నెలకు రూ.16,500 గౌరవ వేతనం.ఎంపికైన అభ్యర్థులు ఐదు నెలల పాటు విధులు నిర్వహించాల్సి ఉంటుందని, నెలకు రూ.16,500 చొప్పున గౌరవ వేతనం చెల్లించనున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించి, వారి విద్యాభివృద్ధికి తోడ్పడటమే ఈ పోస్టు ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు పూర్తి వివరాల కోసం బంట్వారం తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలను సంప్రదించాలని ప్రిన్సిపాల్ బ్యూలా సూచించారు.

# రోడ్డు ప్రమాద బాధిత సర్పంచ్ దంపతులకు గిరిజన సంఘం అండ!

**ఆసుపత్రిలో గుగులోత్ సుజాత, సంతోష్‌లను పరామర్శించిన గిరిజన సంఘం మండల కమిటీ సభ్యులు.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష**



**కారేపల్లి (సింగరేణి), అక్టోబర్ 12 (లోకల్ గైడ్ న్యూస్):** రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సింగరేణి మండలం పాటిమీది గుంపు గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ సుజాత, ఆమె భర్త సంతోష్‌లను కారేపల్లి మండల గిరిజన సంఘం కమిటీ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వెళ్లిన కమిటీ సభ్యులు దంపతుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న సర్పంచ్ దంపతులు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ధైర్యం చెబుతూ, కష్టకాలంలో మనోధైర్యంతో ఉండాలని సూచించారు. ప్రజాప్రతినిధిగా గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్న సర్పంచ్ సుజాత త్వరగా కోలుకుని తిరిగి ప్రజాసేవలో పాల్గొనాలని వారు ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కారేపల్లి మండల గిరిజన సంఘం కమిటీ సభ్యులు బన్సీలాల్ నాయక్, అజ్మీర శోభన్, ధరావత్ వినోద్ కుమార్, ధరావత్ రవికుమార్ నాయక్ పాల్గొని సర్పంచ్ దంపతులకు తమ సంఘీభావాన్ని తెలిపారు.

# గీతంలో ఘనంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం 2.0

ఏఐ యుగంలో నిరంతర అభ్యసం అవశ్యం..
జీఎస్బీ ప్యానెల్ చర్చలో నిపుణులు




**పఠాన్ చేరు, అక్టోబర్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో సోమవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం 2.0 ను ఘనంగా నిర్వహించారు. గీతం స్టూడెంట్ లైఫ్ సహకారంతో స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్హెచ్ఎస్) లోని అప్లైడ్ సైకాలజీ విభాగం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. 'అవగాహనతో ఉండండి, దయతో ఉండండి, మీలాగే ఉండండి' అనే ఇతివృత్తంతో 'మెరుగైన మనస్సులు, ఆరోగ్యకరమైన జీవితాలు, మరింత దయగల రేపటి రోజు' అనే దార్శనికతతో నిర్వహించారు. డాక్టర్ ఎం.రెజా, డైరెక్టర్, స్కూల్ ఆఫ్ సైన్స్, జీఎస్హెచ్ఎస్ డైరెక్టర్ ఇన్ ఛార్జ్ డాక్టర్ శామ్యూల్ థరుల సమక్షంలో హ్యూమానిటీస్ డీన్ డాక్టర్ రథిన్ రాయ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను చాటారు. మానసిక ఆరోగ్య పజిల్, మానసిక ఆరోగ్య క్యాసినో, అన్ లాక్ యువర్ మైండ్ మినీ ఎస్కేప్ రూమ్, ఆర్ట్ థెరపీ, ఫోటోబూత్, కమిట్ మెంట్ వాల్, అఫర్మేషన్ సెంటెన్సెస్, వన్ విష్ విల్లో, లెటర్స్ టు మై ఫ్యూచర్ సెల్ఫ్, చెక్-ఇన్ బోర్డు, బ్యాడ్జ్ తయారీ, బెలూన్ పాప్, లాఫింగ్ ఛాలెంజ్ వంటి కార్యకలాపాలు ఆకట్టుకున్నాయి. లలిత, ప్రదర్శన కళల విభాగం, విద్యార్థి క్లబ్ ల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రేమ నైటీ జార్జ్ తన సహచర అధ్యాపకుల సహకారంతో సమన్వయం చేశారు. అదే రోజు గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎస్బీ) లో 'మానవ వనరుల విభాగం భవిష్యత్తు-దిశా నిర్దేశం: కార్మిక చట్టాలు, మారుతున్న చట్టపరమైన పరిస్థితులు' అంశంపై ప్యానెల్ చర్చ జరిగింది. ఏఐ యుగంలో నిరంతర అభ్యాసం అవశ్యమని, నైపుణ్యాభివృద్ధి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే విధానం అవలంబించాలని నిపుణులు సూచించారు. గెయిన్ సైట్ ఇండియా సీనియర్ డైరెక్టర్-కంట్రీ హెడ్ (హెచ్ఆర్) ఇ.హరిత, కార్య ఐటీ సొల్యూషన్స్ డైరెక్టర్ (హెచ్ఆర్) లెర్నింగ్-గ్రోత్ డాక్టర్ శైలజ, ఇన్ ఫోర్ మాజీ సీనియర్ డైరెక్టర్, హెచ్ఆర్ విభాగాధిపతి బి.అనిల్ కుమార్ పాల్గొని కొత్త కార్మిక చట్టాల ప్రభావాలు, హెచ్ఆర్ పాత్రపై విలువైన అంతర్దృష్టులు పంచుకున్నారు. విద్యార్థులు స్వతంత్రంగా ఆలోచించి ఏఐను బాధ్యతా యుతంగా ఉపయోగించాలన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.ఎన్.రేఖ ప్రారంభించగా, డాక్టర్ కున్మాన్ మిశ్రా సమన్వయం చేశారు.

# ఖమ్మం ప్రాంతానికి ఆధ్యాత్మిక శోభను తీసుకురానున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం... శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి

కులమతాలకు అతీతంగా ధర్మమార్గంలో పయనించాలి

ప్రజలందరికీ శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహం కలగాలి

ఆలయ నిర్మాణానికి భక్తులందరూ తమ వంతు సహకారం అందించాలి

ఖమ్మంలో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి భూమి పూజ, శంకుస్థాపన

ఆలయ నిర్మాణానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి ప్రధాన కారణం : టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు

ఆలయ నిర్మాణానికి పలువురు దాతల విరాళాల ప్రకటన



**ఖమ్మం, అక్టోబర్-12: లోకల్ గైడ్ :** ఖమ్మం ప్రాంతానికి ఆధ్యాత్మిక శోభను తీసుకువచ్చేలా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం శుభసూచకమని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి అన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని కొత్తగూడెం అల్లీపురంలో టీటీడీ ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి, టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్ లతో కలిసి భూమి పూజ, శంకుస్థాపన నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య హోమం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో శ్రీవారి భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., కొత్తగూడెం, సత్తుపల్లి ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివ రావు, మట్టా రాగమయి దయానంద్, టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ. శరత్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, తదితరులు పాల్గొన్నారు. శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి మాట్లాడుతూ రెండు రాష్ట్రాలకు అనుసంధానంగా ఉన్న ఖమ్మం నగరంలో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో శుభప్రదమని అన్నారు. దేశంలో ఏ శు భకార్యాన్ని ప్రారంభించినా రైతులు, కుమ్మరులు సహా అన్ని వర్గాల ప్రజలు ముందుగా భగవంతుడిని స్మరించుకుని తమ పనులను ప్రారంభిస్తారని తెలిపారు. భగవంతుడిని స్మరించుకోవడం మన సంస్కృతిలో అంతర్భాగమని అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రస్తుత టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు టెలివిజన్ మాధ్యమం ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు.

### శ్రీవారి అలంకార విశేషాల్లో అంతర్లీనమైన ఆధ్యాత్మిక సందేశం

శ్రీరాముడు బోయవాడిని, శబరిని, పక్షి రూపంలో ఉన్న జటాయువును, విభీషణుడిని కరుణించిన విషయాలను ప్రస్తావిస్తూ, భగవంతుని దృష్టిలో భక్తి, మంచి మనసు, ధర్మబద్ధమైన జీవనానికి ప్రాధాన్యత ఉంటుందని వివరించారు.

### ధర్మ పరిరక్షణకు ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు:

ప్రజలందరూ ధర్మమార్గాన్ని అనుసరించేలా శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం ప్రేరణ నిస్తుందని శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి తెలిపారు. ఆలయాలు కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం కాకుండా, ధర్మం, మానవత్వం, పరస్పర సహకారం, సమాజ శ్రేయస్సు వంటి విలువలను ప్రజల్లో పెంపొందించే కేంద్రాలుగా నిలవాలని అన్నారు. శ్రీరాముడు, శ్రీ వేంకటేశ్వర స్వామి మధ్య విడదీయలేని ఆధ్యాత్మిక అనుబంధం ఉందని పేర్కొన్నారు. భగవంతుని అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, సమాజంలో సద్భావన, ఐక్యత పెంపొందాలని ఆకాంక్షించారు.

### ప్రతి భక్తుడు ఆలయ నిర్మాణంలో భాగస్వామి కావాలి:

ఖమ్మంలో నిర్మించనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి భక్తులందరూ తమ వంతు సహకారం అందించాలని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి పిలుపు నిచ్చారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా విరాళాలు అందించాలని, ప్రతి భక్తుడు ఒక ఇటుక అందించినా ఆలయ నిర్మాణంలో భాగస్వామి అయినట్లేనని అన్నారు. టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నేతృత్వంలో త్వరలోనే సుందరమైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఆలయం ఖమ్మం ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచి, భక్తులకు స్వామివారి సేవలో పాల్గొనే అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి ఖమ్మం నగరానికి విచ్చేసి ప్రజలందరినీ ఆశీర్వదిస్తున్నారని, ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులందరూ భాగస్వాములు కావాలని శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి కోరారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మంలో టీటీడీ ఆలయ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఈ పవిత్ర కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామికి, ఆలయ నిర్మాణానికి అనుమతి మంజూరు చేసిన టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడుకు, టీటీడీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీరాముడి ఆశీస్సులతో భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, ప్రస్తుతం పనులు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. నేడు శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహంతో ఖమ్మంలో టీటీడీ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన జరగడం ఆనందంగా ఉందన్నారు. త్వరలోనే ఆలయ నిర్మాణం పూర్తయి ఈ ప్రాంతం ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఖమ్మం ఆలయ నిర్మాణానికి మంత్రి తుమ్మల కృషి కీలకం:

టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు మాట్లాడుతూ ఖమ్మంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం ప్రారంభం కావడానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన కృషి ప్రధాన కారణమని అన్నారు. చిన్నతనంలో విక్రమార్కుడి గురించి చదువుకున్నామని, ప్రస్తుతం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రూపంలో అలాంటి వ్యక్తిత్వాన్ని చూస్తున్నామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా టీటీడీ ఆధ్వర్యంలో ఆలయాల నిర్మాణం చేపడుతున్నామని, రాబోయే ఏడాది కాలంలో ఐదు వేల ఆలయాలను నిర్మించాలనే ప్రణాళిక ఉందని తెలిపారు. అలిపిరి వద్ద రూ. 2,700 కోట్లతో సమగ్ర టౌన్‌షిప్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారని, రద్దీ సమయాల్లో సుమారు 20 వేల మందికి వసతి కల్పించేలా ఈ టౌన్‌షిప్‌ను అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, తదితర రాష్ట్రాల్లో టీటీడీ ఆధ్వర్యంలో ఆలయాల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. తెలంగాణలో ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కొడంగల్ తర్వాత ఖమ్మంలో శ్రీవారి ఆలయానికి అనుమతి లభించిందని, కరీంనగర్‌లోనూ త్వరలో నిర్మాణ పనులు ప్రారంభమవు తాయని చెప్పారు. టీటీడీ నిబంధనల ప్రకారం స్థానిక ఆలయ నిర్మాణానికి 25 శాతం నిధులను స్థానిక భక్తులు సమకూర్చాల్సి ఉంటుందని తెలిపారు. ఖమ్మంలో సుమారు రూ.100 కోట్ల విలువైన భూమిని టీటీడీకి కేటాయించినందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఆలయ నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు.

### భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణం పూర్తి చేస్తాం:

టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ. శరత్ మాట్లాడుతూ "వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన। వేంకటేశ సమో దేవో న భూతో న భవిష్యతి॥" అనే శ్లోకం శ్రీ వేంకటేశ్వర స్వామి మహిమను తెలియజేస్తుందని అన్నారు. టీటీడీ నమూనాలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం ఖమ్మంలో నిర్మితం కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని, శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా భూమి పూజ జరగడం మరింత విశేషమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర రాజధానులతో పాటు ముఖ్యమైన పట్టణాల్లోనూ శ్రీవారి ఆలయాల నిర్మాణానికి టీటీడీ చర్యలు తీసుకుంటోందని అన్నారు. భక్తుల సహకారంతో ఖమ్మం ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆలయ నిర్మాణానికి విరాళాలు ప్రకటించిన దాతల వివరాలను మంత్రి వెల్లడించారు. ఎంపీ బండి పార్థసారథి రెడ్డి రూ.60 లక్షలు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రూ.50 లక్షలు, ఎమ్మెల్సీ తాతా మధు రూ.25 లక్షలు విరాళంగా ప్రకటించారు. కార్యక్రమంలో భోజన ఏర్పాట్లు చేసిన వ్యక్తి కూడా ఆలయ నిర్మాణానికి అదనంగా రూ.11 లక్షలు విరాళంగా అందించారు. విరాళాలు ప్రకటించిన దాతలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ వేంకటేశ్వర స్వామిపై భక్తి, విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణానికి తమ వంతు విరాళాలు అందించి ఈ పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ప్రజా ప్రతినిధులు రాయల నాగేశ్వర రావు, విద్యుత్, ఆర్ అండ్ బి, రెవెన్యూ, దేవాదాయ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఇంటి స్థలం కబ్జా చేశారని మహిళ ఆవేదన

– ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం.

– తల్లిదండ్రుల స్థలం ఇతరులకు విక్రయించారని ఆరోపణ.

– రెవెన్యూ అధికారులు స్పందించి న్యాయం చేయాలి.




**లోకల్ గైడ్/బంట్వారం:** తన తల్లిదండ్రులకు ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలాన్ని కబ్జా చేసి, ఇతరులకు విక్రయించారని సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన మొత్కుపల్లి బాలమణి ఆరోపించారు. ఈ విషయంపై పలుమార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా, మండల రెవెన్యూ అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఆమె మీడియా ముందు విజ్ఞప్తి చేశారు. వివరాల్లోకి వెళితే.. వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన కొత్త హన్మమ్మ, బాలయ్య దంపతులకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ప్రభుత్వం ఇంటి స్థలం కేటాయించినట్లు బాలమణి తెలిపారు. ఆ స్థలానికి సంబంధించిన పత్రాలను అదే గ్రామానికి చెందిన ఈడ్గి అనంతయ్య వద్ద ఉంచగా, తన తల్లిదండ్రులు మరణించిన అనంతరం ఆయన స్థలాన్ని ఆక్రమించుకున్నారని ఆరోపించారు. అంతటితో ఆగకుండా, తానే ఆ ఇంటి స్థలానికి వారసుడినని పేర్కొంటూ గ్రామానికి చెందిన మరో వ్యక్తికి విక్రయించారని వాపోయారు. ఈ విషయంపై బంట్వారం మండల తహసీల్దార్‌ను కలిసి సమస్యను వివరించగా, తనను బెదిరించి పంపించారని బాలమణి ఆరోపించారు. పలుమార్లు ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు.

**అధికారులు స్పందించి న్యాయం చేయాలి.**

తన తల్లిదండ్రులకు కేటాయించిన ఇంటి స్థలంపై సమగ్ర విచారణ జరిపించాలని బాలమణి కోరారు. స్థలానికి సంబంధించిన పత్రాలను పరిశీలించి, వాస్తవాలను వెలికితీసి, తమ కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా, మండల రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. తమ తల్లిదండ్రుల పేరున కేటాయించిన ఇంటి స్థలాన్ని తిరిగి తమకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# కుష్ఠువ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి...

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రారంభ దశలో గుర్తిస్తే అంగవైకల్యాన్ని నివారించవచ్చు

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో కుష్ఠువ్యాధికి ఉచిత చికిత్స

ఈ నెల 22 నుండి నవంబర్ 4 వరకు కుష్ఠు వ్యాధి గుర్తింపు కార్యక్రమం



**ఖమ్మం, అక్టోబర్-12: లోకల్ గైడ్ :** కుష్ఠువ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించి, సకాలంలో చికిత్స తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కుష్ఠు వ్యాధి నిర్మూలనపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా ప్రజలకు కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించడంతో పాటు, వ్యాధి లక్షణాలు ఉన్నవారిని ముందస్తుగా గుర్తించి, చికిత్స అందించేందుకు ఈ నెల 22 నుండి నవంబర్ 4 వరకు కుష్ఠు వ్యాధి గుర్తింపు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి, ప్రజలకు కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పిస్తారని, అనుమానిత లక్షణాలు ఉన్నవారిని గుర్తించి, అవసరమైన వైద్య పరీక్షల నిమిత్తం సంబంధిత వైద్యాధికారులకు సూచిస్తారని అన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల ద్వారా ఉచితంగా చికిత్స అందించబడుతుందని తెలిపారు. కుష్ఠువ్యాధి మైకోబ్యాక్టీరియం లెప్రే అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని, ఇది ప్రధానంగా చర్మం, నరాలపై ప్రభావం చూపుతుందని తెలిపారు. వ్యాధి లక్షణాలు బయటపడటానికి సగటున మూడు సంవత్సరాల వరకు సమయం పట్టవచ్చని పేర్కొన్నారు. చర్మంపై సహజ చర్మరంగు కంటే తక్కువ రంగులో లేదా ఎరుపు, రాగి రంగులో మచ్చలు కనిపించడం, ఆయా మచ్చల వద్ద స్పర్శజ్ఞానం తగ్గడం లేదా లేకపోవడం కుష్ఠువ్యాధి ముఖ్య లక్షణాలని తెలిపారు. శరీరంలోని ఏ భాగంలోనైనా ఇటువంటి మచ్చలు కనిపించవచ్చని, వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కుష్ఠువ్యాధి ఎవరికైనా రావచ్చని, దీనికి వయస్సు, లింగభేదం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ఇది వంశపారంపర్య వ్యాధి కాదని, శాపం లేదా పాపం వల్ల వచ్చే వ్యాధి కాదని స్పష్టం చేశారు. కుష్ఠువ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా వారిని గౌరవంగా చూడాలని కోరారు. కుష్ఠువ్యాధికి ఎండీటీ (బహుళ ఔషధ చికిత్స) ద్వారా సాధారణంగా 6 నుంచి 12 నెలల్లో పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించి, వైద్యుల సూచనల మేరకు పూర్తి స్థాయి చికిత్స తీసుకుంటే అంగవైకల్యాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో వైద్యుల సలహా మేరకు శస్త్ర చికిత్స ద్వారా అంగవైకల్య సంబంధిత సమస్యలను సరిచేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. కుష్ఠువ్యాధికి సంబంధించిన చికిత్స అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. చర్మంపై స్పర్శజ్ఞానం తగ్గిన మచ్చలు కనిపించినప్పుడు సమీప ఆరోగ్య కార్యకర్తను లేదా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలోని వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు. కుష్ఠువ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, బాధితులకు సకాలంలో చికిత్స అందేలా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. కుష్ఠువ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గీతంలో ఘనంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం 2.0

ఏఐ యుగంలో నిరంతర అభ్యసం అవశ్యం..
జీఎస్బీ ప్యానెల్ చర్చలో నిపుణులు




**పఠాన్ చేరు, అక్టోబర్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో సోమవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం 2.0 ను ఘనంగా నిర్వహించారు. గీతం స్టూడెంట్ లైఫ్ సహకారంతో స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్హెచ్ఎస్) లోని అప్లైడ్ సైకాలజీ విభాగం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. 'అవగాహనతో ఉండండి, దయతో ఉండండి, మీలాగే ఉండండి' అనే ఇతివృత్తంతో 'మెరుగైన మనస్సులు, ఆరోగ్యకరమైన జీవితాలు, మరింత దయగల రేపటి రోజు' అనే దార్శనికతతో నిర్వహించారు. డాక్టర్ ఎం.రెజా, డైరెక్టర్, స్కూల్ ఆఫ్ సైన్స్, జీఎస్హెచ్ఎస్ డైరెక్టర్ ఇన్ ఛార్జ్ డాక్టర్ శామ్యూల్ థరుల సమక్షంలో హ్యూమానిటీస్ డీన్ డాక్టర్ రథిన్ రాయ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను చాటారు. మానసిక ఆరోగ్య పజిల్, మానసిక ఆరోగ్య క్యాసినో, అన్ లాక్ యువర్ మైండ్ మినీ ఎస్కేప్ రూమ్, ఆర్ట్ థెరపీ, ఫోటోబూత్, కమిట్ మెంట్ వాల్, అఫర్మేషన్ సెంటెన్సెస్, వన్ విష్ విల్లో, లెటర్స్ టు మై ఫ్యూచర్ సెల్ఫ్, చెక్-ఇన్ బోర్డు, బ్యాడ్జ్ తయారీ, బెలూన్ పాప్, లాఫింగ్ ఛాలెంజ్ వంటి కార్యకలాపాలు ఆకట్టుకున్నాయి. లలిత, ప్రదర్శన కళల విభాగం, విద్యార్థి క్లబ్ ల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రేమ నైటీ జార్జ్ తన సహచర అధ్యాపకుల సహకారంతో సమన్వయం చేశారు. అదే రోజు గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎస్బీ) లో 'మానవ వనరుల విభాగం భవిష్యత్తు-దిశా నిర్దేశం: కార్మిక చట్టాలు, మారుతున్న చట్టపరమైన పరిస్థితులు' అంశంపై ప్యానెల్ చర్చ జరిగింది. ఏఐ యుగంలో నిరంతర అభ్యాసం అవశ్యమని, నైపుణ్యాభివృద్ధి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే విధానం అవలంబించాలని నిపుణులు సూచించారు. గెయిన్ సైట్ ఇండియా సీనియర్ డైరెక్టర్-కంట్రీ హెడ్ (హెచ్ఆర్) ఇ.హరిత, కార్య ఐటీ సొల్యూషన్స్ డైరెక్టర్ (హెచ్ఆర్) లెర్నింగ్-గ్రోత్ డాక్టర్ శైలజ, ఇన్ ఫోర్ మాజీ సీనియర్ డైరెక్టర్, హెచ్ఆర్ విభాగాధిపతి బి.అనిల్ కుమార్ పాల్గొని కొత్త కార్మిక చట్టాల ప్రభావాలు, హెచ్ఆర్ పాత్రపై విలువైన అంతర్దృష్టులు పంచుకున్నారు. విద్యార్థులు స్వతంత్రంగా ఆలోచించి ఏఐను బాధ్యతా యుతంగా ఉపయోగించాలన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.ఎన్.రేఖ ప్రారంభించగా, డాక్టర్ కున్మాన్ మిశ్రా సమన్వయం చేశారు.

## సైబరాబాద్‌లో వారాంతపు ప్రత్యేక తాగి వాహనం నడిపే తనిఖీలు

-265 మందిపై కేసులు.. పట్టుబడ్డవారిలో 237 మంది ద్విచక్ర వాహనదారులే



**సైబరాబాద్, అక్టోబర్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పోలీసులు చేపట్టిన వారాంతపు ప్రత్యేక తాగి వాహనం నడిపే తనిఖీలలో 265 మంది పట్టుబడ్డారని రవాణా అదనపు ఉప కమిషనర్ (పరిపాలన) జి.నరేందర్ తెలిపారు. ఈ తనిఖీల్లో 237 మంది ద్విచక్ర వాహనదారులు, 5 ఆటో నడిపేవారు, 20 నాలుగు చక్రాల వాహనం నడిపేవారు, 3 భారీ వాహనాలు నడిపేవారు మద్యం తాగి వాహనాలు నడుపుతూ దొరికిపోయారు. రక్తంలో మద్యం పరిమాణం ఆధారంగా చూస్తే: 36 మి.గ్రా/100 మి.లీ నుంచి 200 మి.గ్రా/100 మి.లీ మధ్య - 219 మంది, 201 మి.గ్రా/100 మి.లీ నుంచి 300 మి.గ్రా/100 మి.లీ మధ్య - 26 మంది, 301 మి.గ్రా/100 మి.లీ నుంచి 550 మి.గ్రా/100 మి.లీ మధ్య - 20 మంది మద్యం తాగి పట్టుబడ్డారు. వీరందరినీ న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం తీవ్రమైన నేరమని పోలీసులు హెచ్చరించారు. తాగి వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే భారతీయ న్యాయ సంహిత - 2023 లోని 105వ విభాగం (హత్యగా పరిగణించబడని నేరపూరిత హత్య) కింద కేసు నమోదు చేస్తామన్నారు. దీనికి 10 ఏళ్ల వరకు కారాగార శిక్ష, అపరాధ రుసుము పడే అవకాశం ఉందని స్పష్టం చేశారు. గత వారం 2026 అక్టోబర్ 05 నుంచి 2026 అక్టోబర్ 10వరకు న్యాయస్థానాలు 97 తాగి వాహనం నడిపిన కేసులను పరిష్కరించాయని, అందులో 6 మందికి అపరాధ రుసుముతో పాటు సమాజ సేవ, 91 మందికి అపరాధ రుసుము విధించినట్లు రవాణా పోలీసులు వెల్లడించారు.

## మాగనూరు మండల బిజెపి అధ్యక్షుడు జయానంద్ రెడ్డిపై ఫిర్యాదు



**నారాయణపేట అక్టోబర్ 12 :** నారాయణపేట జిల్లా మాగనూరు మండల బీజేపీ అధ్యక్షుడు జయానంద్ రెడ్డి వ్యవహారశైలిపై భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షు డు సత్య యాదవ్‌కు ఫిర్యాదు చేసినట్లు బీజేపీ మాగనూరు మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్ తెలిపారు. ఈ సంద ర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ పార్టీకి నిబద్ధతతో పనిచేస్తున్న తనను మండల ప్రధాన కార్యదర్శి బాధ్యతల నుంచి తొలగిస్తున్నట్లు పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించారని తెలిపారు. అయితే, తనకు ఎలాంటి షోకాజ్ నోటీసు ఇవ్వకుం డా, తన వివరణ తీసుకో కుండా పదవి నుంచి తొల గించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన గౌరవం ఇవ్వాలని, పార్టీ నియమ నిబంధన లకు అనుగుణంగా నిర్ణ యాలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ విద్యాసాగర్ మాజీ మండ ల అధ్యక్షుడు జి నారాయ ణ బిజెపి సీనియర్ నాయకులు మురళీధర్ గౌడ్ కౌన్సిలర్ బీజేవైఎం నాయకులు భరత్ కుమార్ పాల్గొన్నారు.

## హోరాహోరీగా కొనసాగు తున్న రెజ్లింగ్ పోటీలు



**నారాయణపేట అక్టోబర్ 12 :** దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న 70వ ఎస్ జి ఎఫ్ అండర్ 14 రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలు నువ్వానేనా అన్నట్లు కొనసాగుతు న్నాయి.అన్ని జట్ల నుండి వచ్చిన క్రీడాకారులు అద్భు తమైన ఆటతీరును ప్రద ర్శించారు.రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుండి సుమారు 200మంది క్రీడాకారులు పాల్గొన్నారని, బరువు ఆదరితంగా జరిగే ఈ పోటీలు ఆ కేటగిరీలో సెలెక్ట్ అయిన క్రీడాకారులు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలో పాల్గొంటా రని, కుస్తీ పోటీలు మన పురాణాల కాలం నుండి మన చరిత్రలో ఒక భాగం అని ఎస్ జి ఎఫ్ నారాయ ణపేట జిల్లా సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేష్ శెట్టి జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సిములు,కార్యదర్శి రవికుమార్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ రామకృష్ణ రెడ్డి, మెంబర్ సాయినాథ్,కోచ్ శ్రీనివాస్ వ్యాయమ ఉపా ధ్యాయులు వెంకటప్ప, బాలరాజు,రాజశేఖర్,నర్సింహా రెడ్డి,బస్వరాజు, బీరప్ప, శశికాంత్ రెడ్డి,రాజేష్, రమేష్ లు పాల్గొన్నారు. కుస్తీ పోటీలు తిలకించడా నికి కానుకుర్తి గ్రామ పెద్దలు యువత పెద్దఎత్తున హాజ రయ్యారు.

# తెలంగాణ సంస్కృతి, ఆత్మగౌరవం ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించాలి.....

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
బతుకమ్మ వేడుకల్లో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయాలి
బతుకమ్మ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు, మండలాల వారీగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి
ఇందిరమ్మ మహిళా డెయిరీ పథకం అమలులో అవినీతికి తావులేకుండా అర్హులకు లబ్ధి చేకూర్చాలి



**ఖమ్మం, అక్టోబర్ 12: లోకల్ గైడ్:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవం ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి బతుకమ్మ వేడుకలు, ఇందిరమ్మ మహిళా డెయిరీ కార్యక్రమం అమలుపై జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ 2011లో తాను బతుకమ్మ పండుగ గురించి పెద్దగా వినలేదని, నేడు ఈ పండుగ తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలను వైభవంగా నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ ఈ వేడుకల్లో పాల్గొనేలా చూడాలని సూచించారు. అందరినీ భాగస్వాములను చేస్తూ, పండుగ కార్యక్రమాలను సురక్షితంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.అన్ని మండలాల అధికారులు, మున్సిపల్



కమీషనర్లు, స్థానిక సంస్థల అధికారులు సమన్వయ సమావేశాలు నిర్వహించి బతుకమ్మ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. మహిళలు బతుకమ్మ ఆడే ప్రదేశాల్లో పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాల ఏర్పాటు, బతుకమ్మ నిమజ్జన ప్రాంతాల్లో ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం, పబ్లిక్ అనౌన్స్‌మెంట్ వ్యవస్థ ఏర్పాటు, తదితర అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని, ప్రతి మండలం నుంచి కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని ఆదేశించారు. మహిళల ఆరోగ్యం, కౌమారదశలో బాలికలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించే అంశాలను బతుకమ్మ కార్యక్రమాల్లో భాగంగా చేర్చాలని, సంబంధిత శాఖలు సమన్వయంతో కార్యక్రమాలను అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ మహిళా డెయిరీ కార్యక్రమంపై సమీక్షిస్తూ మొదటి విడత యూనిట్ల మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలని, రెండు రోజుల్లోగా పశువుల కొనుగోలుకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలనలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ పథకం అమలులో ఎలాంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. చిన్నపాటి అవకతవకలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి అధికారి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు..అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 10 నుంచి 18వ తేదీ వరకు శాఖల వారీగా బతుకమ్మ కార్యక్రమాల రోజువారీ షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తూ, అక్టోబర్ 18న పెవిలియన్ గ్రౌండ్స్‌లో పెద్ద ఎత్తున సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రధాన కూడళ్లలో పూల బతుకమ్మలను ఏర్పాటు చేయాలని, ట్యాంక్ బండ్లు, చెరువుల వద్ద నిమ జ్జనానికి అవసరమైన ఏర్పాట్లను గ్రామ పంచాయతీలు, మున్సిపల్ శాఖలు సమన్వయంతో చేపట్టాలని తెలిపారు.ట్రాఫిక్ ఐలాండ్లను అందంగా అలంకరించి బతుకమ్మ నమూనాలను ఏర్పాటు చేయాలని, ఏరియా ఆసుపత్రులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మాతా శిశు ఆరోగ్య కేంద్రాల్లో బతుకమ్మ వేడుకల వాతావరణం కల్పించాలని సూచించారు. ఆడపిల్ల జన్మించిన సందర్భాల్లో మిఠాయిలు పంపిణీ చేసి వేడుకలు నిర్వహించడం ద్వారా బాలికల పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందించాలని తెలిపారు. ఆసుపత్రుల ప్రసూతి వార్డుల్లోనూ బతుకమ్మ సంబరాలు నిర్వహించాలన్నారు.మున్సిపల్ కమీషనర్లు పట్టణంలోని హోటళ్లు, రెస్టారెంట్లలో బతుకమ్మ ఇతి వృత్తంతో విద్యుద్దీపాలంకరణలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. దేవాలయాలు, బస్‌స్టాండ్లు, రైల్వే స్టేషన్లలోనూ బతుకమ్మ పండుగ ప్రత్యేకతను ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు.మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలు, బాలికలు, చిన్నారులను భాగస్వాములను చేస్తూ క్రీడా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బాలల సంరక్షణ గృహాలు, వృద్ధాశ్రమాలను సందర్శించి అక్కడి వారిని కూడా బతుకమ్మ వేడుకల్లో భాగస్వాములను చేయాలన్నారు. బతుకమ్మ కార్యక్రమాల సందర్భంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీనగర్ కాలనీలో దేవీ నవరాత్రి పూజలు ప్రారంభం

-అమ్మవారి కరుణతో పాడిపంటలు బాగుండాలి..
కాలనీ అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** శేరిలింగంపల్లి నేతాజీనగర్ కాలనీలో దేవీ నవరాత్రి పూజ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ..దుర్గా భవాని అమ్మవారి కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకున్నారు. వర్షాలు బాగా పడి పాడిపంటలు బాగుండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా, ఐక్యమత్యంగా జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. దేవీ నవరాత్రులలో మాల ధరించిన భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిస్తే, విద్యా, వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెంది ఆరోగ్యంగా ఉంటారని, అమ్మవారి చల్లని దీవెనలు లభిస్తాయని అన్నారు. భక్తులందరూ నిష్ఠా నియమాలతో అమ్మవారిని పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, ఉపాధ్యక్షుడు రాయుడు, కె.నరసింహ యాదవ్, అన్నదొర, సత్తెమ్మ, రాజు, కిషోర్, కృష్ణ, ఆలయ అర్చకులు సందీప్ శర్మ తదితరులు పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించారు.

## కారేపల్లిలో మీరా ఫోమ్ వాష్ సెంటర్ ప్రారంభించిన సర్పంచ్ టోనీ

**కార్లు, బైకులు సహా ఇతర వాహనాలకు ఫోమ్ వాష్ సేవలు.. ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించిన నిర్వాహకుడు సలీం పాషా**



**కారేపల్లి, అక్టోబర్ 12 (లోకల్ గైడ్ న్యూస్ ) :** కారేపల్లి మెయిన్ రోడ్డులోని ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో షేక్ సలీం పాషా నూతనంగా ఏర్పాటు చేసిన మీరా ఫోమ్ వాష్ కార్ సర్వీసింగ్ సెంటర్‌ను కారేపల్లి గ్రామ సర్పంచ్ మేదరి టోనీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ టోనీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని, నూతన సర్వీసింగ్ సెంటర్‌ను ప్రారంభించి నిర్వాహకుడు షేక్ సలీం పాషాకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సర్వీసింగ్ సెంటర్‌లో కార్లు, బైకులు సహా ఇతర రకాల వాహనాలకు ఫోమ్ వాష్ సేవలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకుడు సలీం పాషా తెలిపారు. వాహనదారులకు అందుబాటు ప్రాంతంలో నాణ్యమైన వాషింగ్ సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

ముఖ్య అతిథులకు ఘన సన్మానం

ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన కారేపల్లి సర్పంచ్ మేదరి టోనీ, మాజీ వైస్ ఎంపీపీ కొండబోయిన నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్, సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబులను సెంటర్ నిర్వాహకుడు షేక్ సలీం పాషా ఘనంగా సత్కరించి, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమానికి విచ్చేసి నూతన వ్యాపారాన్ని ప్రారంభించినందుకు ముఖ్య అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ టోనీతో పాటు ఇతర ప్రముఖులు సలీం పాషాకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మీరా ఫోమ్ వాష్ సర్వీసింగ్ సెంటర్ విజయవంతంగా కొనసాగాలని, వాహనదారులకు మెరుగైన సేవలు అందిస్తూ వ్యాపారంలో మంచి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బైక్, ఆటో మెకానిక్‌లు, మొబైల్ షాప్ యజమానులు, ఇతర వ్యాపార ప్రముఖులు పాల్గొని నిర్వాహకుడు సలీం పాషాకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదాయం ఉన్నవారి తెల్ల రేషన్ కార్డులు రద్దు చేయాలి



-కులాల వారీగా ఉచితాలు వద్దు, విద్య, వైద్యం అందరికీ ఉచితంగా ఇవ్వాలి
-సామాజిక కార్యకర్త బద్దం కొండల్ రెడ్డి

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** శేరిలింగంపల్లి - నెలకు లక్షల రూపాయల అద్దెలు వచ్చే భవనాలు, ఇళ్లు, స్థలాలు, పొలాలు, బుల్లెట్, పల్సర్ బండ్లు, ఇన్నోవా కార్లు, ఐఫోన్లు కలిగి ఉండి, ఆదాయపు పన్ను చెల్లించే స్తోమత ఉన్నవారు కూడా తెల్ల రేషన్ కార్డులను కలిగి ఉండడం సరికాదని, వారి కార్డులను వెంటనే తొలగించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన సామాజిక కార్యకర్త బద్దం కొండల్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిజమైన పేదలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ధనవంతులు అక్రమంగా పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత లేని వారి కార్డులను తొలగించి, అర్హులైన పేదలకు కొత్త కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రాష్ట్రంలో ఏ కులానికి కూడా ఉచిత పథకాలు ఇవ్వకూడదని ఆయన సూచించారు. రైతులకు మాత్రం నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందించాలని, అందరికీ ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించాలని కోరారు. దీనికి మించి ఎవరికీ ఉచితాలు ఇవ్వకపోతే రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళుతుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కుల, మతాలకు అతీతంగా అందరికీ సమానంగా విద్య, వైద్యం అందితేనే సమాజం బాగుపడుతుందని, ప్రభుత్వాలు ఉచితాల పేరుతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడం మానుకోవాలని బద్దం కొండల్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రజావాణిలో 72 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్..



**లోకల్ గైడ్ (12అక్టోబర్ కామారెడ్డి (ప్రతినిధి ) :** కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి 72 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్‌కు విన్నవించగా, ఆయా ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, డిప్యూటీ శిక్షణ కలెక్టర్ రవి తేజ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మియాపూర్ లో ఎస్టీపీ, బతుకమ్మ ఘాట్ లను తనిఖీ చేసిన డీసీ

-డీఈఈఈ, శానిటరీ సిబ్బంది, ఆర్డబ్ల్యూఏతో కలిసి పరిశీలన



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** మియాపూర్ డివిజన్ పరిధిలో సోమవారం అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. వార్డు నంబర్ 240, ఏఎస్ రాజు నగర్ లోని మిత్రా పంచజన్య గేటెడ్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్టీపీ) ను డీసీ మియాపూర్ తనిఖీ చేశారు. ఎస్టీపీ సక్రమంగా పనిచేస్తోందా, శుద్ధి చేసిన నీటిని తిరిగి వినియోగిస్తున్నారా, నిర్వహణ ప్రమాణాలు పాటిస్తున్నారా అనే అంశాలను పరిశీలించారు. నిబంధనల ప్రకారం ఎస్టీపీ నిర్వహణ చేపట్టాలని కాలనీ నిర్వాహకులకు సూచించారు. అనంతరం మియాపూర్ సర్కిల్-48, ఎస్ఎల్పీజెడ్ పరిధిలోని గురునాథ్ చెరువు వద్ద ఉన్న బతుకమ్మ ఘాట్ ను కూడా పరిశీలించారు. బతుకమ్మ పండుగ నేపథ్యంలో ఘాట్ వద్ద పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లు, లైటింగ్, ఇతర మౌలిక వసతులపై ఆరా తీశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డీఈఈఈ, శానిటరీ సూపర్ వైజర్, ఎస్ఆర్పీ సిబ్బంది, స్థానిక ఆర్డబ్ల్యూఏ ప్రతినిధులు పాల్గొన్నారు. పండుగ వేళ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను డీసీ ఆదేశించారు.

## సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్ వీడియోలను దొంగిలించిన నకిలీ ఫేస్‌బుక్ పేజీ

-17 వీడియోలు అప్‌లోడ్..చందానగర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు




**సైబరాబాద్, అక్టోబర్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్ వీడియోల చోరీ ఘటన వెలుగులోకి వచ్చింది. కౌశిక్ మారిడి అనే ఆటోమొబైల్ కంటెంట్ క్రియేటర్ తన ఒరిజినల్ వీడియోలను అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా ప్రచురిస్తుంటారు. అయితే గుర్తుతెలియని వ్యక్తి 2026 సెప్టెంబర్ 27న "కౌశిక్ ఆటోమొబైల్" పేరుతో నకిలీ ఫేస్‌బుక్ పేజీని సృష్టించి, ఫిర్యాదుదారుడి అనుమతి లేకుండా అతని ఒరిజినల్ వీడియోలను డౌన్‌లోడ్ చేసి తిరిగి అప్‌లోడ్ చేస్తున్నాడు. 2026 అక్టోబర్ 11 నాటికి మొత్తం 17 వీడియోలను అప్‌లోడ్ చేసినట్లు ఫిర్యాదుదారుడు తెలిపాడు. ఈ విషయంపై మెటా సంస్థకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ నకిలీ పేజీ తొలగించబడలేదు. నకిలీ పేజీ కారణంగా తన బ్రాండ్ పేరుపై ప్రజల్లో గందరగోళం ఏర్పడటంతో పాటు అధికారిక ఫేస్‌బుక్ పేజీని ప్రారంభించడంలో ఇబ్బంది ఎదురవుతోందని బాధితుడు పేర్కొన్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు నకిలీ పేజీని సృష్టించి వీడియోలను అనధికారికంగా వాడుకుంటున్న గుర్తుతెలియని వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరగా, చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## అమీన్‌పూర్ బీజేపీ డివిజన్ అధ్యక్షుడిగా కొత్తపల్లి రమేష్ ఎన్నిక

-పార్టీ బలోపేతానికి కృషి చేస్తా..కొత్తపల్లి రమేష్



**అమీన్‌పూర్, అక్టోబర్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** భారతీయ జనతా పార్టీ అమీన్‌పూర్ డివిజన్ అధ్యక్షుడిగా కొత్తపల్లి రమేష్ ఎన్నికయ్యారు. ఆయన ఎన్నిక పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి రమేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ డివిజన్ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 12 లోకల్ గైడ్ :** కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి 72 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్‌కు విన్నవించగా, ఆయా ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, డిప్యూటీ శిక్షణ కలెక్టర్ రవి తేజ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## టీబీ బాధితులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం, అక్టోబర్ -12: లోకల్ గైడ్ :** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ క్షయవ్యాధి (టీబీ) బాధితులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. టీబీ బాధితులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, వ్యాధి నుంచి కోలుకునేందుకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. టీబీ బాధితులు వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులు వాడుతూ, పౌష్టికాహారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చికిత్స మధ్యలో నిలిపివేయకుండా పూర్తికాలం కొనసాగించాలని, ఆరోగ్య సిబ్బంది సూచనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, టీబీ ఆసుపత్రి ఇన్‌చార్జి, జిల్లా టీబీ నియంత్రణ అధికారిణి డా. నివేదిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో టేకు కలప మాయం!

అక్రమంగా నరికిన కలప ఎక్కడ..

అధికారులకు తెలియకుండానే తరలించారా.

రూ.2 లక్షల విలువైన కలపపై అనుమానాలు.. అధికారుల వివరణపై అసంతృప్తి





**కల్లూరు అక్టోబర్ 12 : లోకల్ గైడ్ :** మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని ఐదు టేకు చెట్లకు సంబంధించిన సుమారు రూ.2 లక్షల విలువైన కలప మాయమైనట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. సుమారు 120 నుంచి 150 అడుగుల మేర కలప ఏమైందన్న ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. నరికిన కలపను రహస్యంగా మారుమూల గ్రామపంచాయతీకి తరలించినట్లు వస్తున్న ఆరోపణలు మరింత అనుమానాలకు తావిస్తున్నాయి.ఈ వ్యవహారంపై తహసీల్దార్‌ను వివరణ కోరగా తమకు తెలియదని, ఫారెస్ట్ రేంజర్ తమ శాఖకు సంబంధం లేదని తెలిపినట్లు సమాచారం. అయితే, ఐదు టేకు చెట్లను నరికేందుకు అనుమతులు ఉన్నాయా? కలప తరలింపు వెనుక ఎవరున్నారు? అనే ప్రశ్నలకు సమాధానాలు లభించాల్సి ఉంది. చట్టాలను ఉల్లంఘించే సామాన్యులపై చర్యలు తీసుకునే అధికారులు, ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటే బాధ్యత వహించరా? అంటూ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో అధికారుల పాత్ర ఏమైనా ఉందా? అనే ఆరోపణలపైనా స్పష్టత రావాల్సి ఉంది. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టి, కలప తరలింపు వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఒక దేశం..ఒక ఓటరు..ఒకే ఓటు విధానం అమలు కావాల్సిందే

-దేశంలో నకిలీ, డబుల్ ఓట్ల తొలగింపు కోసమే ఎస్ఐఆర్ ప్రక్రియ.. దేశవ్యాప్తంగా స్వాగతించాలి




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దాదాపు 10 సార్లు ఓటర్ల జాబితా సవరణ (సర్ - స్పెషల్ ఇంటెన్సివ్ రివేషన్) ప్రక్రియ జరిగింది. ఇది రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన ప్రక్రియ. ఈ ప్రక్రియపై కనీస అవగాహన లేకుండా కొందరు టీవీ చర్చల్లో కూర్చొని నాన్సెన్స్ అంటూ న్యూసెన్స్ సృష్టించడం సరికాదు. ఈ దేశంలో 140 కోట్ల మంది ప్రజలు ప్రతిరోజూ తమ వ్యాపార, వినియోగ అవసరాల ద్వారా పరోక్షంగా పన్నులు చెల్లిస్తున్నారు. ప్రతి భారతీయుడికి ఓటు హక్కు ఉంది. అయితే ఒకరికి రెండు చోట్ల ఓట్లు ఉండడం, చనిపోయిన వారి ఓట్లు జాబితాలో కొనసాగడం, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వలస వెళ్లిన తర్వాత కూడా పాత చోట ఓటు ఉండడం వంటి లోపాలను సరిదిద్దేందుకే ఈ సవరణ చేపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఒక ఓటు, తెలంగాణలో ఒక ఓటు, కర్ణాటకలో ఒక ఓటు ఇలా ఒకే వ్యక్తికి అనేక ఓట్లు ఉండడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ఒకరికి రెండు ఓట్లు ఉంటే ఒకటి తొలగించడం న్యాయమే. తన ఓటు విషయంలో అనుమానం ఉంటే సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్ఓ) ను కలిసి వివరణ ఇచ్చుకోవాలి. ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని గౌరవించాలి. భారతదేశం ఒక రాజ్యాంగబద్ధ దేశం. ఇక్కడ రాజ్యాంగాన్ని పరిరక్షించే సంస్థలు ఉన్నాయి. ఆ సంస్థల పరిధిలోనే ఓటర్ల లెక్కింపు జరుగుతుంది. భారతదేశం ఏమీ సత్రం కాదు. ఎవరైనా వచ్చి బతకడానికి వీలులేదు. భారతీయుడిని అని గుండె మీద చేయి వేసుకుని చెప్పుకునే ప్రతి ఒక్కరికి ఓటు ఉండాలి, అది ఒకే ఓటు అయి ఉండాలి. తన ఉనికిని భారతీయుడిగా నిరూపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఓటరుపై ఉంది. జీఎస్టీ విషయంలో కూడా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. జీఎస్టీ ద్వారా వచ్చే ఆదాయంతోనే దేశం అభివృద్ధి చెందుతోంది. నేడు భారతదేశం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగడంలో జీఎస్టీ పాత్ర ఉంది. దానిని ఎగతాళి చేయడం సరికాదు. బూత్ లో ఏజెంట్ల నియామకం, ఓట్ల పరిశీలన, ఏరివేత, కూడికలు, నిజ నిర్ధారణ వంటి ప్రక్రియలపై దమ్ముంటే చర్చ పెట్టాలి. నిజమైన భారతీయ ఓటర్లను కాపాడుకోవడం, నకిలీ ఓట్లను తొలగించడం కోసం జరుగుతున్న ఈ ఎస్ఐఆర్ ప్రక్రియకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని భారతదేశానికి చెందిన ప్రజలు కోరుకుంటున్నారు

## రైతు నేస్తం కార్యక్రమంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన

జిల్లా కలక్టర్ ఆశిష్ సంఘ్వన్.






**లోకల్ గైడ్ (12అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి ) :** రైతు నేస్తం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎల్నినో ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని, వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు మరియు కూరగాయల సాగును ప్రోత్సహించాలని దిశానిర్దేశం చేశారు కామారెడ్డి జిల్లాలో ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల తగ్గుదలను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుంటూ, సమగ్ర వ్యవసాయ విధానాలు, సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా తక్కువ పెట్టుబడితో మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. చిన్నమల్లారెడ్డి రైతు వేదికలో నిర్వహించిన రైతుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత వానాకాలంలో వర్షపాతం లోటు, ఎల్నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేపట్టాలని సూచించారు. జిల్లాలోని 72 రైతు వేదికల్లో నిర్వహించిన సమావేశాల్లో సుమారు 5,000 మంది రైతులు, 200 మంది ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొని పంటల సాగు, నీటి సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటలపై చర్చించినట్లు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో భూగర్భ జలమట్టాలు సగటున నాలుగు మీటర్ల మేర తగ్గిన నేపథ్యంలో నీటి వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా కంది, పెసర, మినుములు, శనగలు, వేరుశనగ, ప్రొద్దు తిరుగుడు, జొన్న, మొక్కజొన్న వంటి ప్రత్యామ్నాయ పంటలను నేల స్వభావం, స్థానిక పరిస్థితులు, నీటి లభ్యతకు అనుగుణంగా సాగు చేయాలని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని కోరారు. ప్రణాళిక బద్ద మరియు సమగ్ర వ్యవసాయంతో అదనపు ఆదాయం పొందుతూ,పంటల వైవిధ్యం, సహజ వ్యవసాయ పద్ధతులు, నీటి సంరక్షణతో రైతులు వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవచ్చని రైతు శ్రీకాంత్ తన అనుభవంతో నిరూపిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. మూడు ఎకరాల భూమిలో పసుపు, ఉల్లిగడ్డ, కూరగాయలు, పెసర్లు, డ్రాగన్ ఫ్రూట్ వంటి పలు రకాల పంటలను సాగు చేస్తూ, రసాయన ఎరువులు, యూరియా వినియోగాన్ని తగ్గించేందుకు ఆయన చర్యలు చేపడుతున్నారని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు పొలంలో నీటి కుంటను ఏర్పాటు చేసుకోవడంతో పాటు, నేల సారాన్ని పెంచేందుకు పెసర్లను పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగిస్తున్నారు. వరి పొలంలో పెంపకం ద్వారా యూరియా అవసరాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారు. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ పంటలు పండించేందుకు పందిరి విధానాన్ని అనుసరిస్తూ, అందుబాటులో ఉన్న స్థలాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటున్నారు. అర ఎకరంలో సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ ద్వారా మొదటి ఏడాది రూ.1.50 లక్షలు, రెండో ఏడాది రూ.3 లక్షలు, మూడో ఏడాది నుంచి సుమారు రూ.5 లక్షల వరకు ఆదాయం పొందుతున్నట్లు ఈ సందర్భంగా రైతు శ్రీకాంత్ వెల్లడించారు. పంటల వైవిధ్యం, సహజ వనరుల సంరక్షణ, సమగ్ర వ్యవసాయ విధానాలు రైతులకు దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూరుస్తాయని కలెక్టర్ తెలిపారు. పామాయిల్తో పాటు అంతర పంటల సాగుతో అదనపు లాభాలు పామాయిల్ సాగుతో పాటు అంతర పంటలను సాగు చేస్తూ అదనపు ఆదాయం పొందుతున్న గాంధారి మండలం గుడిమెట్ గ్రామ రైతు అనుభవం ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. గతంలో తన 15 ఎకరాల భూమిలో సోయాబీన్, మొక్కజొన్న, వరి పంటలను సాగు చేసిన సదరు రైతు, వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపుతూ 2023 జూన్లో పామాయిల్ సాగు ప్రారంభించారు. పామాయిల్ తోటలో మొదటి ఏడాది పత్తి, మునగ; రెండో ఏడాది మునగ, కంది పంటలను అంతర పంటలుగా సాగు చేశారు. ప్రస్తుతం మూడో ఏడాది ఉద్యానవన శాఖ ద్వారా పొందిన బంతిపూల మొక్కలతో సాగు చేపట్టారు. పామాయిల్తో పాటు అంతర పంటలు సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందుతున్నట్లు రైతు తెలిపారు. మొదటి కోతలో మూడు క్వింటాళ్ల వరకు పామాయిల్ దిగుబడి వచ్చిందని, పంట విక్రయించిన మూడు నుంచి నాలుగు రోజుల్లోనే డబ్బులు ఖాతాలో జమ కావడం సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. నీటి వసతి తగ్గిన నేపథ్యంలో గతంలో నాలుగు నుంచి ఐదు ఎకరాల్లో సాగు చేసిన వరిని ప్రస్తుతం ఇంటి సమీపంలోని ఒక ఎకరానికే పరిమితం చేసినట్లు తెలిపారు. రానున్న యాసంగి సీజన్లో ఆ ఎకరంలో కూడా వరికి బదులుగా మునగ సాగు చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. రైతులు నీటి లభ్యతను అంచనా వేసుకుని పంటల ఎంపికలో తగిన మార్పులు చేసుకోవాలని, పామాయిల్ వంటి దీర్ఘకాలిక పంటలతో పాటు అనువైన అంతర పంటలను సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణ, నేల ఆరోగ్య పరిరక్షణ, పంటల వైవిధ్యం, సహజ వ్యవసాయ పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీమాయాల లక్ష్మి , కామారెడ్డి ఏఎంసీ చైర్మన్ ధర్మగోని లక్ష్మి, రైతులు , ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అందుబాటులో ఉన్న సహజ వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారిని జ్యోతి, తహసిల్దార్ హిమబిందు, డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లా కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య,వి రాములు,జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.మంచిర్యాల పట్టణంలోని ఆర్కా బేకరీలో పని చేస్తున్న ఉద్యోగులు తమకు గత 3నెలలుగా రావలసిన జీతాలను ఇప్పించాలని,కాసిపేట మండలం కొత్తహరిపేట గ్రామానికి చెందిన భానోత్ దేశాయ్ తనకు గ్రామంలోని భూమి నిషేధిత జాబితాలో చూపుతోందని,సవరించాలని,కోటపల్లి మండలం మల్లంపేట గ్రామానికి చెందిన కొండ్ర సుదర్శన్ తమ గ్రామంలో జరిగిన గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని,వేమనపల్లి మండలం సుంపుటం గ్రామానికి చెందిన కుబిడే వెంకటేశం రైతులతో కలిసి నీల్వాయి ప్రాజెక్టు ఎడమ కాలువలో పూడుకుపోయిన మట్టిని తొలగించి పంట సాగుకు నీటిని అందించాలని,చెన్నూరు మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన ఆతుకూరి సుప్రజ చెన్నూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో తనకు ఉపాధి కల్పించాలని,మంచిర్యాల పట్టణానికి చెందిన అబ్దుల్ సత్తార్ ఓవర్ బ్రిడ్జి సమీపంలోని పోచమ్మ చెరువు నుండి వచ్చే వరద కాలువకు సంబంధించి జరిగిన భూ ఆక్రమణలను తొలగించాలని కోరుతు దరఖాస్తులు అందజేశారు.అదేవిదంగా సిపిఎం జిల్లా ప్రతినిధి బోడెంకి చందు జిల్లాలోని నెన్నెల మండలం కోనంపేట ఆదివాసి సాగు భూములలో జరిగే దౌర్జన్యాలు,దాడులను ఆపి పోడు సాగు చేసుకుంటున్న భూములు వారికి ఇప్పించాలని,భీమారం మండలం మద్దికల్ గ్రామానికి చెందిన జయ్యారపు దుర్గ ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి జాబితాలో తన పేరు వచ్చిందని,ఇల్లు మంజూరు చేయాలని,నస్పూర్ మండల కేంద్రంలోని సుందరయ్య కాలనీకి చెందిన లిక్కి శంకరయ్య తన కూతురుకు గిఫ్టు డీడ్ ద్వారా ఆస్తి ఇచ్చానని,ఇప్పుడు తనకు ఎలాంటి ఆధారం లేకుండా ఉన్నానని,తనకు ఆ ఆస్తిని తిరిగి ఇప్పించాలని,నస్పూర్ లోని 37వ వార్డుకు చెందిన జె కృష్ణారావు తమ వార్డు ప్రగతి నగర్ లో సిసి రహదారులు,మురుగు కాలువలు ఏర్పాటు చేయాలని కోరుతు దరఖాస్తులు అందజేశారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 47దరఖాస్తులు అందాయని,ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో వెట్టి చాకిరీ నిర్మూలనపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు రూపొందించిన స్వేచ్ఛా రథం వాహనాన్ని జిల్లా కలెక్టర్,జిల్లా సహాయ కార్మిక శాఖ అధికారి క్రాంతి కుమార్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు వెట్టి చాకిరీ,బలవంతపు శ్రమ వంటి దురాచారాలను నిర్మూలించి కార్మికులకు న్యాయం జరిగేలా స్వేచ్ఛ రథం ద్వారా అవగాహన కల్పించడంతో పాటు బాధితులకు సహాయ సేవలు అందించనున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో బాండెడ్ లేబర్ హెల్ప్ లైన్ నంబర్ 080 69434434పై అందరికీ తెలిసే విధంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు.ఇటుక బట్టీలు,ఆక్వాకల్చర్,భూగర్భ గనులు,క్వారీయింగ్,వ్యవసాయ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు అవగాహన కల్పించి వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలనకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

## ప్రత్యామ్నాయ పంటలు ఎంచుకోండి

అదనపు కలెక్టర్ శ్రీను



**నారాయణపేట అక్టోబర్ 12 :** ప్రత్యామ్నాయ పంటల సాగు, సమగ్ర వ్యవసాయ విధానాలతో రైతులకు అధిక ఆదాయంనీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలి జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శీను సూచించా రు.నారాయణపేటజిల్లాలో ప్రస్తుత వర్షాభావ పరిస్థి తులు, భూగర్భ జలాల తగ్గుదలను దృష్టిలో ఉంచు కుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ శీను గారు సూచించారు. నీటి లభ్యత కు అనుగుణంగా పంటల ను ఎంపిక చేసుకుంటూ, సమగ్ర వ్యవసాయ విధానాలు, సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా తక్కువ పెట్టుబడితో మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. సింగారంరైతు వేదికలో నిర్వహించిన రైతుల సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత వానాకాలంలో వర్షపాతం లోటు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళి కతో వ్యవసాయం చేపట్టా లని సూచించారు. జిల్లా లోని 38 రైతు వేదికల్లో నిర్వహించిన సమావేశాల్లో సుమారు 4500మంది రైతులు, 250 మంది ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొని పంటల సాగు, నీటి సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటలపై చర్చించినట్లు తెలిపారు.గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో భూగర్భ జలమట్టాలు సగటున నాలుగు మీటర్ల మేర తగ్గిన నేపథ్యంలో నీటి వినియో గంలో అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా కంది, పెసర, మినుములు, శన గలు, వేరుశనగ, సూర్య కాంతి, జొన్న, మొక్కజొన్న వంటి ప్రత్యామ్నాయ పంటలను నేల స్వభావం, స్థానిక పరిస్థితులు, నీటి లభ్యతకు అనుగుణంగా సాగు చేయాలని తెలిపా రు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని కోరారు.సమగ్ర వ్యవసా యంతో అదనపు ఆదా యం పొందుతున్న రైతు ప్రతాప్ రెడ్డిపంటల వైవి ధ్యం, సహజ వ్యవసాయ పద్ధతులు, నీటి సంరక్షణతో రైతులు వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చు కోవచ్చని రైతు ప్రతాప్ రెడ్డి తన అనుభవంతో నిరూ పిస్తున్నారని అడిషనల్ కలెక్టర్ పేర్కొన్నారు.

## అన్నదానం మించిన గొప్ప దానం మరొకటి లేదు

సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

టీయూడబ్ల్యూజే (ఐజే యూ) జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి




**నారాయణపేట అక్టోబర్ 12:** అన్నదానానికి మించిన గొప్ప దానం మరొకటి లేదని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నారాయణపేట జిల్లా అధ్యక్షుడు కోయిల కొండ నారాయణరెడ్డి అన్నారు. పుట్టినరోజు వేడుకలను కేవలం వ్యక్తిగత సంబరాలకే పరిమితం చేయకుండా, నిరుపేదలకు సేవ చేసే కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ఆ రోజు కు మరింత సార్థకత చేకూ రుతుందని పేర్కొన్నారు. తన జన్మదినాన్ని పురస్క రించుకుని సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సత్యనారా యణ చౌరస్తాలో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'మీల్స్ ఆన్ వీల్స్' కార్యక్ర మంలో ఆయన పాల్గొని నిరుపేదలకు భోజనాన్ని పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ సమా జంలో ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చు కోవా లని పిలుపునిచ్చారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ కనీస అవసరాలను తీర్చుకోలేని పేదలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. తమకు చేతనైనంత మేరకు ఆప న్నులకు సహాయం అంది స్తూ, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని, నిరుపేదల ఆకలి తీర్చడం ద్వారా లభించే సంతృప్తి వెలకట్టలేనిదని పేర్కొన్నారు.నారాయణపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో వంద రోజులకు పైగా ప్రతిరోజూ మధ్యాహ్నం నిరుపేదలకు భోజనం అందించడం అభినంద నీయమని నారాయణరెడ్డి అన్నారు. నిరుపేదల ఆకలి తీర్చాలనే సంకల్పంతో నిరంతరాయంగా సేవా కార్యక్రమాన్ని కొనసాగించ డం ఇతరులకు స్ఫూర్తిదా యకమని కొనియాడారు. ఇటువంటి సేవా కార్యక్ర మాలు సమాజంలో మాన వత్వాన్ని, పరస్పర సహకా ర భావనను పెంపొంది స్తాయని అభిప్రాయప డ్డారు.తన జన్మదినం సందర్భంగా నిరుపేదలకు భోజనం అందించే కార్యక్ర మంలో పాల్గొనడం ఆనం దంగా ఉందని తెలిపారు. జన్మదిన వేడుకలకు అన వసర ఖర్చులు చేయడం కంటే, పేదలకు ఉపయోగ పడే కార్యక్రమాలు చేపట్టడం ఎంతో సంతృప్తి నిస్తుందని అన్నారు. భవిష్యత్తులోనూ తన వంతుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటా నని పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్, మాజీ మార్కెట్ కమి టీ వైస్ చైర్మన్, లయన్ కన్న జగదీష్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జాతీయ కౌన్సిల్ సభ్యుడు నక్క శ్రీనివాస్, జిల్లా ఆరోగ్య విభాగం కన్వీనర్ సంజీవ ప్రకాష్ ముదిరాజ్, జిల్లా విద్యా విభాగం కన్వీనర్ రాజేష్ కుమార్, జిల్లా ప్రచార విభాగం ప్రతినిధి సురేష్,ఉపాధ్యక్షులు తఖీ,బోయ శ్రీనివాస్, చక్రి లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

రూరల్ ఎస్ఐ సతీష్ రెడ్డి



**నారాయణపేట అక్టోబర్ 12** : నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో పేకాట నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు రూరల్ ఎస్సై ఎస్. సతీష్ రెడ్డి తన సిబ్బందితో కలిసి పేకాట శిబిరంపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగు రు వ్యక్తులను పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి పేకాటకు సంబంధించిన నగదు రూ.5,420తో పాటు ఐదు సెల్‌ఫోన్లను, పెకముక్క లను స్వాధీనం చేసుకొని గేమింగ్ యాక్ట్ ప్రకారం ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాల కు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపా లపై ప్రజలకు ఏవైనా సమా చారం తెలిస్తే వెంటనే లోక ల్ పోలీసులకు తెలియజే యాలనీ కోరారు.

## రాణిపేట్‌లో ఉచిత పశువైద్య శిబిరం

22 పాడి పశువులకు చికిత్స.. 15 దూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ



**మిడ్జిల్అక్టోబర్ 12 (లోకల్ గైడ్):** మిడ్జిల్ మండలం రాణిపేట్ గ్రామంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ, తెలంగాణ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ సమన్వయంతో గర్భకోశ వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమంతో పాటు ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 22 పాడి పశువులకు చికిత్సలు అందించగా, 15 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ అనుప శివరాజ్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావాలను తట్టుకుంటూ పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయానికి అనుబంధంగా పాడి పశువుల పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. సెక్స్ సార్టెడ్ సీమెన్ సాంకేతికతతో ఆడ దూడల జననానికి అవకాశం ఉంటుందని వివరించారు. రాయితీపై గడ్డి విత్తనాల పంపిణీ, పశువులకు టీకాలు, అవసరమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పర్వీన్ బేగం, గ్రామ పెద్దలు కర్నె కోట మల్లేష్, శ్రీకాంత్, పాడి రైతులు యాదయ్య, శ్రీను, హుస్సేన్, పశువైద్య సిబ్బంది సత్యం (జేవీఓ), దామోదర్ (వీఎల్ఓ), సత్యం (ఓఎస్), గోపాలమిత్రులు రామకృష్ణ, నర్సింలు, యాదగిరి, మల్లేష్, వేణుగోపాల్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఆదిశక్తి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు



**నారాయణపేట అక్టోబర్ 12** : నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ అంబ భవాని మందిర్ ఎస్ ఎస్ కె సమా జము ధ్రువ పేట నారాయ ణపేట వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారు సోమవారం ఆదిశక్తి రూపంలో దర్శన నిచ్చా రు.ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## లక్ష్మిగూడ లోని సర్వే నెంబర్ 156/1 లోని ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన రెవిన్యూ అధికారులు.

లక్ష్మిగూడ సర్వేనెంబర్ 156/1 లో తప్పుడు పాత్రాలతో వెంచర్ ఏర్పాటు.

హైకోర్టు తీర్పుతో ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై రెవిన్యూ అధికారుల ఉక్కు పాదం.

నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి రక్షణకై కంచెను ఏర్పాటు చేసిన జిహెచ్ఎంసి అధికారులు.

అక్రమ నిర్మాణాలకు కూల్చివేతలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ పోలీసు బందోబస్త్ ఏర్పాటు.





**రాజేంద్రనగర్ ( లోకల్ గైడ్ ):** అత్తాపూర్ సర్కిల్ లక్ష్మిగూడ మైలార్దేవ్ పల్లి రెవెన్యూ సర్వేనెంబర్ 156/1 (ప్రభుత్వ) లో వెలసిన అక్రమ నిర్మాణాలను రెవిన్యూ అధికారులు సోమవారం కూల్చివేశారు. ఈ భూమి పక్కనే ఉన్న సర్వే నెం 165/2 ప్రయివేట్ పట్ట భూమి సర్వే నెంబర్ వేసి ప్రభుత్వం భూమి 4 ఎకరాల భూమి కబ్జాచేసి ప్లాట్లు (వెంచర్ ) గా చేశారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసి వెంచర్ చేశారని స్థానికులు అప్పట్లో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు రెవిన్యూ అధికారులు కబ్జాదారులపై కేసులను నమోదు చేశారు. ఇది ప్రైవేట్ స్థలం అంటూ కబ్జాదారులే కోర్టుకెళ్లారు. దీంతో రెవెన్యూ అధికారులు సైతం కోర్టులో ఈ భూమికి సంబంధించిన ఆధారాలను సమర్పించారు. గత రెండేళ్లుగా హైకోర్టులో వాదోపవాదాలు జరిగిన అనంతరం చివరికి ఇది ప్రభుత్వ స్థలమని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టుకు ఉత్తర్వుల మేరకు రాజేంద్రనగర్ డిప్యూటీ తాసిల్దార్ బి. రాములు ఈ స్థలంలో ప్రభుత్వ భూమి స్థలం అంటూ బోర్డును ఏర్పాటు చేశారు. జిహెచ్ఎంసి రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సోమవారం ఈ ప్రభుత్వంలో వెలిసిన అక్రమ నిర్మాణాలను జెసిబిల సహాయంతో కూల్చివేశారు. కూల్చి వేసిన అనంతరం చుట్టూ ప్రహరి ( కంచె ) ని ఏర్పాటు చేశారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మైలార్దేవ్ పల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది కూడా అందుబాటులో ఉన్నారు. ప్రభుత్వ భూములు ఎవరు కబ్జా చేసినా అలాంటి వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ డిప్యూటీ తహసిల్దార్ బి రాములు హెచ్చరించారు.

## అర్హులైన రైతులకు సకాలంలో రుణాలు అందించటమే ప్రభుత్వ లక్ష్యం..

రైతు సాధికారతకు సరైన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసిన..

చైర్మన్ తుమ్మలపల్లి అనిత జితేందర్ రెడ్డి..



**లోకల్ గైడ్ న్యూస్ 12 కొందుర్గ్.** : కొందుర్గ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పాలక మండలి కార్యవర్గ సమావేశం నిర్వహి చారు ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అర్హులైన అందరికీ రుణాలు త్వరగా మంజూరు చేయాలని అలాగే అతి త్వరలో జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించుకుంటామని అంతకుముందే మన వద్ద దరఖాస్తు చేసుకున్న అర్హత కలిగిన రైతులకు అందరికీ రుణాలు త్వరిత మంజూరు చేయాలని కోరారు అలాగే రుణాలను రికవరీ కూడా సాధ్యమైనంత తొందరగా మంజూరు చేయాలని తెలిపారు సహకార సంఘంలో పనిచేసే సిబ్బంది ప్రతి ఒక్కరూ వారి వారికి కేటాయించిన పనులను సమర్థవంతంగా నిర్వహించి మన సంఘానికి మంచి పేరు తీసుకుని రావాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు భీమారం మానయ్య ,ఏజాజ్ అలీ,జగన్మోహన్ రెడ్డి, నర్సింలు, రాములు మల్లేష్,వెంకటేష్,నంద కుమారి కాశరత్నమ్మ, నారాయణ చారి, కూర వీరన్న మరియు సిబ్బంది పాల్గొన్నారు

## హకీంపేట్ బాధితుడిని మిషన్ హాస్పిటల్లో పరామర్శించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో

భూ నిర్వాసిత రైతు ఆత్మహత్యాయత్నం

- బాధితుడిని పరామర్శించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

- ప్రభుత్వమే అన్యాయం చేస్తే రైతులు ఎవరిని ఆశ్రయించాలి?: సబితా ఇంద్రారెడ్డి



**లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. తన భూమిని ప్రభుత్వం బలవంతంగా స్వాధీనం చేసుకుంటోందనే తీవ్ర మనోవేదనతో హకీంపేట్ గ్రామానికి చెందిన వెంకటయ్య (47) అనే రైతు పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ప్రస్తుత మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మిషన్ ఆసుపత్రికి వెళ్లి, చికిత్స పొందుతున్న రైతు



వెంకటయ్యను పరామర్శించారు. డాక్టర్ అవినాష్ ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. తమకు చెందిన 6 ఎకరాల 19 గుంటల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటోందని, అయితే ఇప్పటివరకు తగిన నష్టపరిహారం అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికి వచ్చిన పంట సాగులో ఉన్న పొలాన్ని రాత్రికి రాత్రే జేసీబీలతో చదును చేయడంతో మనస్తాపం చెంది ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలిపారు.

**ప్రభుత్వాన్ని నిలదీసిన సబితా ఇంద్రారెడ్డి :**

ఈ ఘటనపై స్పందించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "రైతులకు ఏవైనా సమస్యలు వస్తే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవచ్చు. కానీ, ప్రభుత్వమే స్వయంగా రైతుల పొలాలను లాక్కుని అన్యాయం చేస్తే.. అన్నదాతలు ఎవరిని ఆశ్రయించాలి?" అని ప్రశ్నించారు. వెంటనే స్పందించి బాధిత రైతుకు మెరుగైన వైద్యం అందించాలని, వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఫోన్ చేసి రైతుల భూమి సమస్య ఏమైనా ఉంటే పరిష్కరించాలని కోరారు ఆయన కుటుంబానికి ప్రభుత్వం తగిన న్యాయం చేసి ఆసరాగా నిలవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పరిగి శాసనసభ మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి,తాండూర్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి, మాజీ బీసీ కమిషన్ శుభ ప్రద్ పటేల్ సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగేందర్ గౌడ్ వికారాబాద్ మునిసిపల్ మాజీ కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 12 లోకల్ గైడ్ :** రైతు నేస్తం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎల్నినో ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని, వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు మరియు కూరగాయల సాగును ప్రోత్సహించాలని దిశానిర్దేశం చేశారు కామారెడ్డి జిల్లాలో ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల తగ్గుదలను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుంటూ, సమగ్ర వ్యవసాయ విధానాలు, సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా తక్కువ పెట్టుబడితో మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. చిన్నమల్లారెడ్డి రైతు వేదికలో నిర్వహించిన రైతుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత వానాకాలంలో వర్షపాతం లోటు, ఎల్నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేపట్టాలని సూచించారు. జిల్లాలోని 72 రైతు వేదికల్లో నిర్వహించిన సమావేశాల్లో సుమారు 5,000 మంది రైతులు, 200 మంది ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొని పంటల సాగు, నీటి సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటలపై చర్చించినట్లు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో భూగర్భ జలమట్టాలు సగటున నాలుగు మీటర్ల మేర తగ్గిన నేపథ్యంలో నీటి వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా కంది, పెసర, మినుములు, శనగలు, వేరుశనగ, ప్రొద్దు తిరుగుడు, జొన్న, మొక్కజొన్న వంటి ప్రత్యామ్నాయ పంటలను నేల స్వభావం, స్థానిక పరిస్థితులు, నీటి లభ్యతకు అనుగుణంగా సాగు చేయాలని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని కోరారు. ప్రణాళిక బద్ద మరియు సమగ్ర వ్యవసాయంతో అదనపు ఆదాయం పొందుతూ, పంటల వైవిధ్యం, సహజ వ్యవసాయ పద్ధతులు, నీటి సంరక్షణతో రైతులు వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవచ్చని రైతు శ్రీకాంత్ తన అనుభవంతో నిరూపిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. మూడు ఎకరాల భూమిలో పసుపు, ఉల్లిగడ్డ, కూరగాయలు, పెసర్లు, డ్రాగన్ ఫ్రూట్ వంటి పలు రకాల పంటలను సాగు చేస్తూ, రసాయన ఎరువులు, యూరియా వినియోగాన్ని తగ్గించేందుకు ఆయన చర్యలు చేపడుతున్నారని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు పొలంలో నీటి కుంటను ఏర్పాటు చేసుకోవడంతో పాటు, నేల సారాన్ని పెంచేందుకు పెసర్లను పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగిస్తున్నారు. వరి పొలంలో పెంపకం ద్వారా యూరియా అవసరాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారు. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ పంటలు పండించేందుకు పందిరి విధానాన్ని అనుసరిస్తూ, అందుబాటులో ఉన్న స్థలాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటున్నారు. అర ఎకరంలో సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ ద్వారా మొదటి ఏడాది రూ.1.50 లక్షలు, రెండో ఏడాది రూ.3 లక్షలు, మూడో ఏడాది నుంచి సుమారు రూ.5 లక్షల వరకు ఆదాయం పొందుతున్నట్లు ఈ సందర్భంగా రైతు శ్రీకాంత్ వెల్లడించారు. పంటల వైవిధ్యం, సహజ వనరుల సంరక్షణ, సమగ్ర వ్యవసాయ విధానాలు రైతులకు దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూరుస్తాయని కలెక్టర్ తెలిపారు. పామాయిల్తో పాటు అంతర పంటల సాగుతో అదనపు లాభాలు పామాయిల్ సాగుతో పాటు అంతర పంటలను సాగు చేస్తూ అదనపు ఆదాయం పొందుతున్న గాంధారి మండలం గుడిమెట్ గ్రామ రైతు అనుభవం ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. గతంలో తన 15 ఎకరాల భూమిలో సోయాబీన్, మొక్కజొన్న, వరి పంటలను సాగు చేసిన సదరు రైతు, వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపుతూ 2023 జూన్లో పామాయిల్ సాగు ప్రారంభించారు. పామాయిల్ తోటలో మొదటి ఏడాది పత్తి, మునగ; రెండో ఏడాది మునగ, కంది పంటలను అంతర పంటలుగా సాగు చేశారు. ప్రస్తుతం మూడో ఏడాది ఉద్యానవన శాఖ ద్వారా పొందిన బంతిపూల మొక్కలతో సాగు చేపట్టారు. పామాయిల్తో పాటు అంతర పంటలు సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందుతున్నట్లు రైతు తెలిపారు. మొదటి కోతలో మూడు క్వింటాళ్ల వరకు పామాయిల్ దిగుబడి వచ్చిందని, పంట విక్రయించిన మూడు నుంచి నాలుగు రోజుల్లోనే డబ్బులు ఖాతాలో జమ కావడం సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. నీటి వసతి తగ్గిన నేపథ్యంలో గతంలో నాలుగు నుంచి ఐదు ఎకరాల్లో సాగు చేసిన వరిని ప్రస్తుతం ఇంటి సమీపంలోని ఒక ఎకరానికే పరిమితం చేసినట్లు తెలిపారు. రానున్న యాసంగి సీజన్లో ఆ ఎకరంలో కూడా వరికి బదులుగా మునగ సాగు చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. రైతులు నీటి లభ్యతను అంచనా వేసుకుని పంటల ఎంపికలో తగిన మార్పులు చేసుకోవాలని, పామాయిల్ వంటి దీర్ఘకాలిక పంటలతో పాటు అనువైన అంతర పంటలను సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణ, నేల ఆరోగ్య పరిరక్షణ, పంటల వైవిధ్యం, సహజ వ్యవసాయ పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీమయాల లక్ష్మి , కామారెడ్డి ఏఎంసీ చైర్మన్ ధర్మగోని లక్ష్మి, రైతులు , ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అందుబాటులో ఉన్న సహజ వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారిని జ్యోతి, తహసిల్దార్ హిమబిందు, డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కరువు పరిస్థితులపై ప్రభుత్వం ఒక అంచనా వేయాలి.. ..

ఎల్నినో ప్రభావంతో ఎండిన.

పంటలు దిక్కు తోచని స్థితిలో రైతన్న...

ఎండుతున్న పంటలకు నష్ట పరిహారం వెంటనే చెల్లించాలి

బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేత ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్,

రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు.చేసిన..

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్..



**లోకల్ గైడ్ న్యూస్ 12 కొందుర్గ్ :** కొందుర్గ మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశ్యమలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆర్ .ఎస్ ప్రవేనుమార్ ,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ రాష్ట్ర ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు రాష్ట్రంలో రైతులు పంటలు, ఎండిపోతున్న విద్యుత్ కోతలు, ఎరువుల కొరత వంటి పలు అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కేంద్రంలోని జి.ఎం. పటేల్ మినీ గార్డెన్‌లో ,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాల కొరత, విద్యుత్ కోతల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని అన్నారు. పంటలు ఎండిపోతున్నా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తగిన ఉపశమన చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. తెలంగాణ నదీ జలాలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించుకుపోతున్నారని ఆరోపిస్తూ, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ముఖ్యమంత్రి తగిన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.షాద్‌నగర్ ఎమ్మెల్యే తెలంగాణ ఉద్యమకారుల పట్ల, తెలంగాణ జాతిపితగా తాము భావించే కేసీఆర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని, మరోవైపు బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్‌ను అరెస్టు చేసి, దుస్తులు విప్పించి జైలుకు పంపించారని విమర్శించారు. ఈ వ్యవహారంలో పోలీసుల వ్యవహారశైలిపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలు పెరిగాయని, ప్రజలు ప్రభుత్వ పనితీరును గమనిస్తున్నారని అన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్ సభ్యత్వ నమోదును చురుగ్గా చేపట్టాలని పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు

**ఎండిన పంటలను పరిశీలించి రైతులకు నష్ట పరిహారం అందించాలి...**

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎరువుల కొరత, విద్యుత్ కోతలు, ఎల్‌నినో ప్రభావం వంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతుబంధు పథకం అమలుపైనా విమర్శలు చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతుల పొలాలను సందర్శించి, ఎండిపోయిన పంటలను పరిశీలించి, నష్ట వివరాలతో నివేదికలు రూపొందించాలని కోరారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా తగిన పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ళు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని అంజయ్య యాదవ్ విమర్శించారు. ప్రభుత్వం మిగిలిన కాలంలోనైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సూచించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వ్యవసాయ రంగానికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో కొందుర్గు సర్పంచ్ చౌడపురం ప్రభాకర్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నె కవిత నారాయణ యాదవ్, బీఆర్ఎస్ మండల, మున్సిపల్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, హఫీజ్, నటరాజన్, లక్ష్మణ్ నాయక్, మాజీ జడ్పీటీసీ బంగారు రాములు, మాజీ ఎంపీపీ తనయుడు పోతురాజు గోపాల్, సర్పంచులు మోహనచారి, సోని శేఖర్, నాయకులు కొండి యాదయ్య, వెంకటేష్, సత్య ప్రమోద్ పంతులు, దానగల్ల రాములు, ఆకుల మానయ్య, రెడ్డి నర్సింలు, దర్గా రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు హాజరయ్యారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పోరాటం

ఢిల్లీలో ఇండియా కూటమి నిరసనలో

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఓటర్ల హక్కులు, ఎన్నికల పారదర్శకతను కాపాడాలని డిమాండ్



**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 12 :** ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ విలువలను పరిరక్షించడంతోపాటు ఓటర్ల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన సహచర ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై జవాబుదారీతనం కోరుతూ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకతను నిర్ధారించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ నినాదాలు చేశారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా ఎన్నికల ప్రక్రియ ఉండాలని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటాన్ని అడ్డుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఓటర్ల జాబితాల్లో అక్రమాలు, బలహీన వర్గాల ఓటు హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. నిరసనల సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలపై ఆంక్షలు విధించడం, వారిని నిర్బంధించడం వంటి చర్యలు ప్రజాస్వామ్య హక్కులకు విఘాతమని నాయకులు విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన తన పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఇండియా కూటమి నాయకులు పాల్గొన్నారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# అర్ధనారీశ్వరి అవతారంలో వాసవి అమ్మవారు

శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు.. హోమంలో పాల్గొన్న భక్తులు







**లోకల్ గైడ్ ఆమనగల్లు :** ఆమనగల్లు పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం అమ్మవారు అర్ధనారీశ్వరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామ్మోహన్, కోశాధికారి డాక్టర్ బి. శ్రీనివాస్ పాల్గొన్నారు. కట్ట దేవేందర్ శెట్టి, బిక్కుమాండ్ల ప్రమోద్ కుమార్ దంపతులు హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. కిట్టు పూజారి, దినేష్ పూజారి, ఆకుతోట శ్రీనివాస్, మండలం చంద్రశేఖర్, సామల కృష్ణయ్య, శ్యాంసుందర్, శ్యామ్, బిక్కుమాండ్ల కొండయ్య, అర్థం లక్ష్మయ్య, లక్ష్మయ్య, పెండ్యాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భ్రమరాంబికా దేవికి గంప దంపతుల ప్రత్యేక పూజలు

ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థనలు





**లోకల్ గైడ్ కడ్తాల్, అక్టోబర్ 12 :** కడ్తాల్ మండల కేంద్రంలోని శివాలయంలో శ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామివార్లకు సోమవారం గంప లక్ష్మయ్య కుటుంబ సభ్యులు, డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా దంపతులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వలిపే రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ పూజా కార్యక్రమాలు జరిగాయి. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ మండపంలో ప్రతిష్ఠించిన దుర్గామాత శ్రీ భ్రమరాంబికా దేవి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గామాత మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో గంప వెంకటేష్ గుప్తా, వంశిక దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ ఎండల తీవ్రత తగ్గి, వాతావరణం చల్లబడి సమృద్ధిగా వర్షాలు కురవాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండి, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చాట్ల సర్వేశ్, కమిటీ సభ్యులు అంజయ్య శెట్టి, బుచ్చప్ప, మల్లేష్, గంప లక్ష్మయ్య ట్రస్ట్ సభ్యులు కె. శ్రీనివాస్ గుప్తా, నవీన్ గుప్తా, ఈ. రమేష్ గుప్తా, దుర్గామాత మిత్రమండలి అధ్యక్షుడు కర్ణాకర్, హనుమాన్ యూత్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు రవీందర్ రెడ్డి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు అమృతం పాండు, అశోక్ రెడ్డి, జానీష్ గౌడ్, తన్వి, వార్డు సభ్యులు హెచ్.ఆర్. మహేష్, యాదగిరి, సాయి, ప్రభు, శివ, శ్రీను, మల్లేష్ గౌడ్, నేటి మల్లేష్, గూడూరు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాస్న పెంటమ్మ మృతి తీరని లోటు

రాహుల్ గాంధీ పాదయాత్రలో ఆప్యాయంగా పలకరించిన జ్ఞాపకాలు

మాజీ వార్డు సభ్యురాలి మృతికి నాయకుల సంతాపం





**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 12:** ఆమనగల్లు పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త, మాజీ వార్డు సభ్యురాలు మాస్న పెంటమ్మ అనారోగ్యంతో సోమవారం ఉదయం స్వగృహంలో కన్నుమూశారు. ఆమె మృతి కాంగ్రెస్ శ్రేణులకు, కుటుంబ సభ్యులకు తీరని లోటుగా మిగిలింది. దివంగత కాంగ్రెస్ నాయకుడు మాస్న రామకోటి సతీమణి అయిన పెంటమ్మ గతంలో గ్రామపంచాయతీ పాలకవర్గంలో వార్డు సభ్యురాలిగా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ, పట్టణ ప్రజలతో ఆప్యాయంగా మెలిగేవారు. అందరినీ ఆత్మీయంగా పలకరిస్తూ పట్టణంలో సుపరిచితురాలిగా గుర్తింపు పొందారు. గతంలో రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్ర సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీతో కలిసి నడుస్తున్న సమయంలో పెంటమ్మను ఆప్యాయంగా పలకరించిన సంఘటనను స్థానికులు గుర్తు చేసుకున్నారు. పార్టీ పట్ల ఆమెకున్న నిబద్ధత, ప్రజలతో ఆమెకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. పెంటమ్మ మృతి వార్త తెలుసుకున్న స్థానిక నాయకులు, రాజకీయ ప్రముఖులు, పద్మశాలి సంఘం నాయకులు, పట్టణ పెద్దలు ఆమె నివాసానికి చేరుకుని పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమె కుమారులు మాస్న గిరి, మాస్న అప్పికి మనోధైర్యం కల్పించి, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పెంటమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాని

డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి

– వైఎస్సార్ కాలనీల్లో మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి హామీ





**గండిపేట్, అక్టోబర్ 12 (లోకల్ గైడ్):** ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే లక్ష్యంతో నిర్వహిస్తున్న వన్ డే -- వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నార్సింగి సర్కిల్ పరిధిలోని నెక్నంపూర్ డివిజన్ వైఎస్సార్ కాలనీల్లో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్, వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండుతున్న పంటలకు పరిహారం చెల్లించాలి

బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

కొందుర్గులో బిఆర్ఎస్ మీడియా సమావేశం..

రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు





**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఎండిపోతున్న పంటలు, విద్యుత్ కోతలు, ఎరువుల కొరత తదితర అంశాలపై బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలోని జి.ఎం. పటేల్ మినీ గార్డెన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాల కొరత, విద్యుత్ కోతల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పంటలు ఎండిపోతున్నా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తగిన ఉపశమన చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. తెలంగాణ నదీ జలాలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించుకుపోతున్నారని ఆరోపిస్తూ, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ముఖ్యమంత్రి తగిన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే తెలంగాణ ఉద్యమకారుల పట్ల, తెలంగాణ జాతిపితగా తాము భావించే కేసీఆర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని, మరోవైపు బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్‌ను అరెస్టు చేసి, దుస్తులు విప్పించి జైలుకు పంపించారని విమర్శించారు. ఈ వ్యవహారంలో పోలీసుల వ్యవహారశైలిపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలు పెరిగాయని, ప్రజలు ప్రభుత్వ పనితీరును గమనిస్తున్నారని అన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్ సభ్యత్వ నమోదును చురుగ్గా చేపట్టాలని, పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎండిన పంటలను పరిశీలించి రైతులకు పరిహారం అందించాలిమాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎరువుల కొరత, విద్యుత్ కోతలు, ఎల్‌నినో ప్రభావం వంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతుబంధు పథకం అమలుపైనా విమర్శలు చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతుల పొలాలను సందర్శించి, ఎండిపోయిన పంటలను పరిశీలించి, నష్ట వివరాలతో నివేదికలు రూపొందించాలని కోరారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా తగిన పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని అంజయ్య యాదవ్ విమర్శించారు. ప్రభుత్వం మిగిలిన కాలంలోనైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సూచించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వ్యవసాయ రంగానికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో కొందుర్గు సర్పంచ్ చౌడపురం ప్రభాకర్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నె కవిత నారాయణ యాదవ్, బీఆర్ఎస్ మండల, మున్సిపల్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, హఫీజ్, నటరాజన్, లక్ష్మణ్ నాయక్, మాజీ జడ్పీటీసీ బంగారు రాములు, మాజీ ఎంపీపీ తనయుడు పోతురాజు గోపాల్, సర్పంచులు మోహనచారి, సోని శేఖర్, నాయకులు కొండి యాదయ్య, వెంకటేష్, సత్య ప్రమోద్ పంతులు, దానగల్ల రాములు, ఆకుల మానయ్య, రెడ్డి నర్సింలు, దర్గా రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు హాజరయ్యారు.

# ప్రజావాణి దరఖాస్తులను నిర్లక్ష్యం చేస్తే అధికారులపై చర్యలు



**సిద్దిపేట, అక్టోబర్ 12( లోకల్ గైడ్ న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి హెచ్చరించారు. సోమవారం సిద్దిపేట ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి 91 దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా ప్రజావాణితో పాటు ముఖ్యమంత్రి ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాల్లో స్వీకరించిన దరఖాస్తులపై జిల్లా అధికారులు శాఖల వారీగా పర్యవేక్షణ చేపట్టాలని, వాటిని సత్వరమే పరిష్కరించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని, దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, డీఆర్ఓ నాగరాజమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం

ఆమనగల్లు లో నేడు 25వ ఉద్యోగ మేళా

యువత భవిష్యత్తుకు భరోసా.. మహిళా సాధికారతకు ప్రోత్సాహం

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఈఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 13:** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళా సాధికారతకు తోడ్పడటం, ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేయడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఈఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. ఆయన సహకారంతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆమనగల్లులో 25వ ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకురావడంతోపాటు, వారి నైపుణ్యాలకు తగిన ఉద్యోగాలు పొందేలా ప్రోత్సహించడమే ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో, కాటన్ మిల్ ఎదురుగా ఉన్న ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రజాసేవే లక్ష్యంగా, యువత భవిష్యత్తే ధ్యేయంగా ఐక్యత ఫౌండేషన్ వివిధ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోందని రాఘవేందర్‌రెడ్డి తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

నో బిన్ -- నో ట్రేడ్‌పై వ్యాపారులకు అవగాహన కల్పించిన:

శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లచ్చిరాం





**గండిపేట్, అక్టోబర్ 12 (లోకల్ గైడ్):** పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నార్సింగి సర్కిల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లచ్చిరాం అన్నారు. సోమవారం నార్సింగి సర్కిల్ పరిధిలోని 126వ వార్డు గౌలిదొడ్డిలో వ్యాపారులకు "నో బిన్ -- నో ట్రేడ్" విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లచ్చిరాం మాట్లాడుతూ, ప్రతి వ్యాపార సంస్థలో చెత్త సేకరణ కోసం తప్పనిసరిగా డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దుకాణాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టడంతో పాటు ప్రజారోగ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు. పరిశుభ్రత విషయంలో వ్యాపారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పారిశుధ్య నిర్వహణలో మున్సిపల్ సిబ్బందికి ప్రజలు, వ్యాపారులు సమిష్టిగా కృషి చేయాలని సహకరించాలని కోరారు. పరిశుభ్రమైన పరిసరాల సాధనకు ప్రజలు, వ్యాపారులు సమిష్టిగా కృషి చేయాలని లచ్చిరాం పిలుపునిచ్చారు.

# ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి

రైతులు రెండో పంట సాగు చేసి ఇబ్బందులు పడొద్దు

విద్యుత్, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 12:** ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో జలవనరుల సంక్షోభం ఏర్పడే పరిస్థితులు ఉన్నందున ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్ఓసీ పత్రాలు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా విద్యుత్ కొరత తీవ్రంగా ఉందని, యూనిట్‌కు రూ.15 చెల్లించేందుకు సిద్ధమైనా విద్యుత్ లభించని పరిస్థితులు ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భూగర్భ జలమట్టాలు పడిపోతున్న నేపథ్యంలో భవిష్యత్తులో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే సాగు చేసిన తొలి పంటను కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా రైతులు రెండో పంట సాగు చేసి ఇబ్బందులు పడవద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు ప్రత్యేక ప్యాకేజీ కోరుతాంఎల్‌నినో ప్రభావం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్రంగా ఉందని పేర్కొన్న ఎమ్మెల్యే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల బృందం ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను కలిసి పరిస్థితులను వివరించనున్నట్లు తెలిపారు. తెలంగాణకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలని, జీ రామ్ జీ పథకం కింద గ్రామాల్లో అదనపు పనిదినాలు కల్పించాలని కేంద్రాన్ని కోరనున్నట్లు వెల్లడించారు.

# ఎల్‌నినో సాకుతో రైతుల సమస్యల నుంచి తప్పించుకోలేరు

కరెంటు కోతలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే

బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా ప్యానలిస్టు లక్ష్మీ నరసింహారెడ్డి



**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 12:** ఎల్‌నినో ప్రభావాన్ని సాకుగా చూపి రైతుల సమస్యల నుంచి తప్పించుకోవాలని చూస్తే సహించేది లేదని బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా ప్యానలిస్టు లక్ష్మీ నరసింహారెడ్డి అన్నారు. సోమవారం ఆమనగల్లులో బీఆర్ఎస్ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పంటలు చేతికొచ్చే సమయంలో విద్యుత్ కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించారు. రైతు భరోసా, పంట రుణమాఫీ, సన్న వడ్ల బోనస్ పథకాల ప్రయోజనాలు అర్హులైన రైతులందరికీ అందాయా లేదా ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. సాగునీటి సరఫరా, వ్యవసాయానికి నిరంతర విద్యుత్, పంట నష్టపోయిన రైతులకు పరిహారం, ప్రత్యామ్నాయ పంటలపై ముందస్తు కార్యాచరణ ప్రకటించాలని సూచించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై విమర్శలు చేయడం మానుకుని, ప్రస్తుత ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పాలని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రకృతి పరిణామమే అయినప్పటికీ, దాని ప్రభావంతో రైతులు నష్టపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యతని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ ఖలీల్, చుక్కా నిరంజన్ గౌడ్, అనూషా శ్రీశైలం, అనంతుల సైదులు గౌడ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ రమేష్ నాయక్, మాజీ వార్డు సభ్యులు కోట శ్రీనివాస్, వస్పుల సాయిలు, మీసాల వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# 'అగ్నిగవాక్షం' పుస్తక ఆవిష్కరణ

పాల్గొన్న బీజేపీ సీనియర్ నాయకులు చెంది మహేందర్ రెడ్డి,

వంశీ కృష్ణ



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** షాద్‌నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత జూనియర్ కళాశాల లెక్చరర్ శ్రీ హరీష్ కుమార్ శర్మ రచించిన 'అగ్నిగవాక్షం' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకులు చెంది మహేందర్ రెడ్డి, వంశీ కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా రచయిత హరీష్ కుమార్ శర్మ ను శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో కవితలు, పుస్తకాలు రచించి సాహిత్య రంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## శ్రీ విద్యాంజలి కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 12( లోకల్ గైడ్ ) :** స్థానిక శ్రీ విద్యాంజలి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, అధ్యాపక బృందం రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సాంప్రదాయ దుస్తుల్లో ఉత్సాహంగా ఆడారు. చప్పట్లు, బతుకమ్మ పాటలతో కళాశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అనిత కుమారి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, ప్రకృతి విశిష్టతలను చాటే గొప్ప పండుగ బతుకమ్మ అని కొనియాడారు. మహిళల ఆత్మగౌరవానికి, సమైక్యతకు ఈ పండుగ ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సరస్వతి, శైలజ, జాన్సీ, శోభారాణి, భాను రేఖ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ పిట్టల రమేష్ మృతి బాధాకరం

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరిగూడ మండలం వీరన్నపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పిట్టల రమేష్ ఈ రోజు ఉదయం హఠాత్తుగా మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. రమేష్ మృతి పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిట్టల రమేష్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో ఆ కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించి పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

పతాంజలి యోగ సెంటర్లో భవాని మాత పూజా మరియు అన్నవితరణరణ కార్యక్రమం

అన్నవితరణరణ ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి

హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని షాద్ నగర్ పట్టణంలోని పతంజలి యోగ సెంటర్‌లో కొలువుదీరిన భవానీ మాతను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దర్శించుకున్నారు.దేవీ నవరాత్రులలో భాగంగా కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి ఏర్పాటుచేసిన పూజ మరియు అన్న వితరణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. భవానీ మాత అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని,దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని,ప్రతి ఒక్కరి జీవితాల్లో ఈ నవరాత్రులు కొత్త వెలుగులు నింపాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్ మాజీ కౌన్సిలర్లు రేటికల్ నందీశ్వర్, యుగంధర్,చెట్ల నర్సింహులు,పాలమాకుల చెన్నయ్య,కంటెస్టెంట్ కౌన్సిలర్లు నక్కల వెంకటేష్,రాజేందర్ సింగ్ ,లింగం దాన సర్పంచ్ నాగిల వెంకటేష్,మాజీ సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,శేఖర్ పంతులు,శ్రీనివాస్ రెడ్డి,ఉపసర్పంచ్ యారం రాంరెడ్డి, నాయకులు శ్రీకాంత్ గౌడ్,దినేష్ సాగర్, భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హస్లీ యాడి అమ్మవారి ఆలయ నిర్మాణానికి రాధాకృష్ణ ట్రస్ట్

## రూ.25,000 విరాళం - మాజీ జెడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్





**కడ్తాల్, అక్టోబర్ 12 - లోకల్ గైడ్ :** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల పరిధిలోని పెద్ద వేముల బాయ్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో గల చిన వేముల బై తండాలో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన గిరిజనుల ఆరాధ్యదైవం 'హస్లీ యాడి' అమ్మవారి దేవాలయ నిర్మాణానికి కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆలయ నిర్మాణ పనుల నిమిత్తం రూ.25,000 నగదును తన చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన తండాల ఆచార వ్యవహారాలకు, తరతరాల సంస్కృతికి, ఆధ్యాత్మిక వైభవానికి హస్లీ యాడి అమ్మవారి కృపాకటాక్షాలు తండా ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని తెలిపారు. సమాజంలో శాంతి సౌఖ్యాలు, ఐక్యతను పెంపొందించేందుకు ఇలాంటి పవిత్ర దేవాలయాల నిర్మాణాలు ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు. రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరంతరం సేవా, ధార్మిక కార్యక్రమాలను బాధ్యతగా నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులోనూ అమ్మవారి ఆలయ పురోగతికి, తండాల అభివృద్ధికి తమ వంతు సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఆలయ పనులను భక్తులందరూ కలిసికట్టుగా, నాణ్యతతో, అత్యంత వైభవంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. తమ తండాలో భక్తిశ్రద్ధలతో చేపట్టిన హస్లీ యాడి దేవాలయ నిర్మాణానికి పిలవగానే స్పందించి ఉదారంగా ఆర్థిక సాయం అందించిన దశరథ్ నాయక్ కి ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు, తండా పెద్దలు, గిరిజన మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినోద్ నాయక్, పాండు నాయక్, శీను, రమేష్, ఆలయ కమిటీ ప్రతినిధులు, తండా పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్ రవాణా ప్రయాణ రక్షణ చర్యలు చేపట్టాలి..

కొందుర్గ్ మండల పరిధిలోని రోడ్డు కు ఇరుప్రక్కల చెట్లతొలగింపు గుంతలు కూర్చుట....

తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షులు దర్గా వెంకటేష్...




**లోకల్ గైడ్ న్యూస్ 12 కొందుర్గ్.. :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యములో ప్రజా సమస్యలపై స్తానిక మండల ప్రజావాణి కార్యక్రమంలో పిర్యాదు చేశారు..గ్రామీణ ప్రాంత రోడ్ మార్గాలకు ఇరువైపుల దట్టమైన పిచ్చి గడ్డి ముళ్ళ పొదలు పెరిగి అప్పారెడ్డి గూడ నుండి లాల్‌పహాడ్ వరకు అలాగే గ్రామీణ ప్రాంత రోడ్డులకు ఇరువైపుల అలుముకొని మూల మలుపున దగ్గర ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక రాత్రి వేళలో ప్రమాదకరుణంగా తయారయ్యాయి పాదచారులు నడవడానికి వీలుగా లేకుండా రోడ్ ను ఆక్రమించాయి గడ్డి, చెట్లు తొలగిస్తూ రోడ్డు గుంతలుగా మారిన రోడ్ బాగుచేయలన్నీ మరిగైన ప్రజా రవాణ మార్గాన్ని. మరింత సులభ తరం చేయాలని, మందల ప్రజా వాణి అధికారులకు టీఆర్పీ మండల అధ్యక్షులు దర్గా వెంకటేష్ పిర్యాదు చేశామని మీడియాకు తెలిపారు..

## .ఘనంగా జే. సురేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు..



**మాదాపూర్ లోకాల్ గైడ్:** సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే జే. సురేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు మాదాపూర్ లో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, సన్నిహితులు పెద్ద ఎత్తున హాజరై కేక్ కట్ చేసి, శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.తన జన్మదిన వేడుకలకు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ సురేష్ ముదిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలలో అనిల్ యాదవ్,నేహా యాదవ్, శ్రీకాంత్ యాదవ్, విశాల్ యాదవ్, తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**హైద్రాబాద్ అక్టోబర్ 12( లోకల్ గైడ్ న్యూస్):** బాలానగర్‌లోని స్కై టన్ ఫంక్షన్ హాల్‌లో ఉడిది సన్నిత్-- వైష్ణవిల నిశ్చితార్థ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులు సన్నిత్, వైష్ణవిలను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వారు ప్రేమానురాగాలు, పరస్పర నమ్మకం, గౌరవం, సంతోషాలతో జీవితాంతం ఆదర్శవంతమైన దాంపత్య జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. వారి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆశీపాల్గొన్నార ఈ కార్యక్రమంలో దుబ్బాక పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, ప్రవీణ్, నూతన వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావం -- వ్యవసాయంపై వాతావరణ మార్పులపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న చైర్‌పర్సన్ జ్యోతి రమేష్ నాయక్



**లోకల్ గైడ్ అక్టోబర్ 12 మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావంతో సంభవించే వాతావరణ మార్పులు, రానున్న కాలంలో ఏర్పడే వర్షపాత పరిస్థితులు, వ్యవసాయంపై వాటి ప్రభావం గురించి రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మున్సిపల్ చైర్‌పర్సన్ గూగులోత్ జ్యోతి రమేష్ నాయక్ పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

ఈ కార్యక్రమంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతంలో సంభవించే మార్పులు, వ్యవసాయ రంగం ఎదుర్కొనే సవాళ్లు, రైతులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, పంటల సాగులో అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ పద్ధతులపై అవగాహన కల్పించారు.వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికలు రూపొందించుకోవడం, నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవడం, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించడం ద్వారా పంట నష్టాలను తగ్గించుకోవచ్చని ఈ కార్యక్రమం ద్వారా వివరించారు. రైతులకు ఉపయోగపడే ప్రభుత్వ కార్యక్రమాలు, వ్యవసాయ సంబంధిత సమాచారాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో. ఖుశీ విజయ్ చంద్ర, మధుసూదన్ రాజు,మావో తిరుపతి రెడ్డి,ఎంపీడీఓ రామ్మోహన్ రెడ్డి ,ఎంపీడీసీల్ నాగార్జున్, ఎమ్మార్వో రాజేశ్వర్ సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పాత్రికేయ మిత్రులు రైతులు తదితరులు పాల్గొన్నారు...

## పాపిరెడ్డి నగర్ లో 24 గంటలు వెలుగుతున్న వీధి దీపాలు

-ప్రభుత్వానికి లక్షల్లో నష్టం, అధికారుల నిర్లక్ష్యంపై సామాజిక కార్యకర్త ఆవేదన




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లో వీధి దీపాలు 24 గంటలు వెలుగుతూ ఉండటం వల్ల ప్రభుత్వ ఖజానాకు లక్షల రూపాయల నష్టం జరుగుతోందని సామాజిక కార్యకర్త బద్దం కొండల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పాపిరెడ్డి నగర్ ప్లాట్ నంబర్ 1780, 1719 వద్ద, అలాగే విద్యుత్ సబ్ స్టేషన్ వెనుక ఉన్న సీసీ రోడ్డులో వీధి దీపాలు పగలు, రాత్రి తేడా లేకుండా నిరంతరం వెలుగుతున్నాయని ఆయన తెలిపారు. గతంలో ఇలాంటి పొరపాట్లు జరిగేవి కావని, ఇప్పుడు ఎవరికి చెప్పాలో, ఎవరు బాధ్యతలు చూస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. పగటిపూట కూడా దీపాలు వెలుగు తుండటం వల్ల విద్యుత్ వృథా అవుతోందని, ఇది ప్రజాధనం దుర్వినియోగమేనని పేర్కొన్నారు. వెంటనే సిఎంసీ, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, పాడైన టైమర్లు, సెన్సార్లను మరమ్మతు చేయాలని, బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని బద్దం కొండల్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ సొమ్మును కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, నిర్లక్ష్యం వీడి విధుల్లో బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ం

## గ్రీవిన్స్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి :: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ .



**లోకల్ గైడ్ అక్టోబర్ 12మహబూబాబాద్ :**మహబూబాబాద్ జిల్లా ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తు లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ పురుషోత్తం, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్, డి.ఆర్.ఓ నాగలక్ష్మి లతోకలిసి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యలపై ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న ప్రజల యొక్క దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అన్నారు.ఈ రోజు వచ్చిన దరఖాస్తులలో మహబూబాబాద్ లోని గుమ్ముడూరు ప్రాంతానికి చెందిన అవారి నిర్మల సర్వే నెంబర్.36/ఊ లో గల ఒక ఎకరం 19 గుంటల భూమి నిషేధిత జాబితా నుండి పట్టా భూమి మార్చి పట్టా ఇప్పించగలరని కోరారు. కురవి మండలం బలపాల గ్రామానికి చెందిన దేసంగి మహాలక్ష్మి తాను గత 20 సంవత్సరాలుగా రేకుల ఇంట్లో నివాసిస్తున్నానని, ఇంతవరకు సరైన నివాస గృహం లేదని ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరని కోరారు.కేసముద్రం మండలం పెనుగొండ గ్రామానికి చెందిన పురుషోత్తం రెడ్డి గ్రామ పంచాయతీ వారు గ్రామ రోడ్డు విస్తరణ లో భాగంగా తన ఇంటి ప్రహారీ గోడకు 3 ఫీట్ల రోడ్డు వెడల్పు కోసం నోటీసులు ఇచ్చి అక్రమంగా 12 ఫీట్ల వరకు తన స్థలశీలోకి వచ్చి దౌర్జన్యంగా రోడ్డు వెడల్పు పనులు చేపడుతున్నారని తన సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించి జిల్లా కేంద్రంలో( 119 ), డివిజనల్ కేంద్రంలో(03) మండలాలలో(81) మొత్తంగా (203) దరఖాస్తులను పరిష్కారినికై సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూధనరాజు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్ కుమార్, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి రవిరాథోడ్, జిల్లా న్యాయ సలహా పశుసంవర్ధక శాఖ అధికారి కిరణ్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి దేశీరాం, ఇంచార్జ్ డి.ఈ.ఓ మందుల శ్రీరాములు, జిల్లా పంచాయతీ అధికారి రేవంత్, సివిల్ సప్లై అధికారి రమేష్, పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, ఇతర శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పలు విభాగాల సూపరింటెండెంట్ లు, భూభారతి జిల్లా కో ఆర్డినేటర్ సురేష్, ఈ.డి.ఎం యుగేందర్, సంబందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించండి - రంగారెడ్డి జిల్లా అదన కలెక్టర్ కిరణ్మయి.



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ):** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు వెంటనే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా ఆదరణ కలెక్టర్ కిరణ్మయి సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (102) ఫిర్యాదులు అందాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుంచి సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి తో కలిసి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ--49, ఇతర శాఖలు --53, మొత్తం 102 దరఖస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రబీ సీజన్ లో వరి వద్దు

రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు మంత్రుల సూచన

పాల్గొన్న స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి అక్టోబర్, 12 ( లోకల్ గైడ్) :** సోమవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాదు నుంచి పలువురు ఉన్నతాధికారులతో కలిసి రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల్లోని రైతు వేదికల్లో పాల్గొన్న సంబంధిత శాఖల అధికారులు, రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబీ సీజన్లో ఎట్టి పరిస్థితుల్లో రైతులు వరి సాగు చేయవద్దన్నారు. బిందు సేద్యంతో పామ్ తోటలు, కూరగాయలు వంటి స్వల్పకాలిక పంటలను సాగు చేయవచ్చన్నారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, బోర్వెల్స్ రీఛార్జ్, తదితర పనులను చేపట్టి జలవనరులను కాపాడుకోవాలన్నారు. రాష్ట్రంలో 315 మండలాల్లో వర్షపాతం తక్కువగా ఉందని, ప్రభుత్వం త్వరలోనే కరువు మండలాలను ప్రకటిస్తుందన్నారు. వచ్చే వర్షాకాలం నాటికి తాగునీటి సమస్యలు ఉత్పన్నమవ్వకుండా నీటిని పొదుపుగా వాడాలని సూచించారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరాపై సరైన ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. భూగర్భ జల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు గ్రౌండ్ లెవెల్ నివేదికలను అందజేయాలన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపడుతుందన్నారు. సోమవారం భువనగిరి మండలం మాసుకుంట లోని రైతు వేదిక నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, భువనగిరి మున్సిపల్ చైర్మన్ శ్రీ వాణి,జిల్లా వ్యవసాయ అధికారి రమణా రెడ్డి , జిల్లా ఉద్యానశాఖ అధికారి హేమలత, అధికారులతో, రైతులు,ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


# ట్రాఫిక్ నిబంధనలు పాటించి.. ప్రమాదాలు నివారించండి



విద్యార్థులు, ఆటో డ్రైవర్లకు ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసుల అవగాహన సదస్సు

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 12( లోకల్ గైడ్ ) :** రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ సిహెచ్. జితేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులు, ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు...ఈ సందర్భంగా ఎస్హెచ్ఓ మాట్లాడుతూ.. ప్రయాణాల్లో చిన్నపాటి నిర్లక్ష్యం కుటుంబాలకు తీరని శోకాన్ని మిగులుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు, ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా కింది నిబంధనలు పాటించాలని సూచించారు రక్షణ కవచాలు తప్పనిసరి: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని స్పష్టం చేశారు. -పరిమితి దాటితే ప్రమాదం: ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం చట్టరీత్యా నేరమని, ఇది ప్రయాణికుల ప్రాణాలకే ముప్పని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్: వాహనం నడిపే ప్రతి ఒక్కరూ చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహన ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలి. నిబంధనల ఉల్లంఘన వద్దు: అతివేగం ప్రాణాంతకమని, మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రక్షణాత్మక డ్రైవింగ్: ప్రమాదాల బారిన పడకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ రక్షణాత్మక డ్రైవింగ్ అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ స్వీయ బాధ్యతగా పాటిస్తూ, ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరులో అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ గ్రామస్తులు కాచనపల్లి





**లోకల్ గైడ్ అక్టోబర్ 12బయ్యారం:** బయ్యారం మండలం కాచనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరులో అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వినతి పత్రం అందజేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుల పోరిక బలరాం నాయక్ మరియు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సహకారంతో, కాచనపల్లి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పర్శిక రాజు, ఎస్.కె. యూసుఫ్, బానోతు రాంబాబు ఆధ్వర్యంలో ఈ వినతి పత్రం అందజేశారు.

గ్రామస్తుల ఆవేదన:

“మా గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. వెరిఫికేషన్ కు వచ్చిన గ్రామపంచాయతీ సెక్రెటరీ ‘మీకు రేకుల ఇళ్లు ఉన్నాయి, =ాఖీ= పట్టా భూములు, 5 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉంది, అందుకే ఇళ్లు రావు’ అని చెబుతున్నారు” అని లబ్ధిదారులు వాపోయారు.“మాది ఏజెన్సీ ప్రాంతం. మాకున్నవి కేవలం అడవి హక్కు పట్టాలే ఇవి వర్షాధార భూములు, మార్కెట్ విలువ లేనివి. ఈ పట్టాలు ఉన్నాయనే కారణంతో ఇళ్లు నిరాకరించడం అన్యాయం. మేమంతా కూలి పనులు చేసుకుని జీవించే పేదలం” అని గ్రామస్తులు కలెక్టర్ స్నేహ శబరీష్ మొరపెట్టుకున్నారు.అటవీ హక్కు పట్టాలు ఉన్న పేద గిరిజనులకు కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, మాకు న్యాయం చేయాలని వారు కోరారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించి.. ప్రమాదాలు నివారించండి

**విద్యార్థులు, ఆటో డ్రైవర్లకు ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసుల అవగాహన సదస్సులి**





**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 12( లోకల్ గైడ్ ) :** రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ సిహెచ్. జితేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులు, ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు...ఈ సందర్భంగా ఎస్హెచ్ఓ మాట్లాడుతూ.. ప్రయాణాల్లో చిన్నపాటి నిర్లక్ష్యం కుటుంబాలకు తీరని శోకాన్ని మిగులుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు, ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా కింది నిబంధనలు పాటించాలని సూచించారు-రక్షణ కవచాలు తప్పనిసరి: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని స్పష్టం చేశారు. -పరిమితి దాటితే ప్రమాదం: ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం చట్టరీత్యా నేరమని, ఇది ప్రయాణికుల ప్రాణాలకే ముప్పని హెచ్చరించారు. -డ్రైవింగ్ లైసెన్స్: వాహనం నడిపే ప్రతి ఒక్కరూ చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహన ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలి. నిబంధనల ఉల్లంఘన వద్దు: అతివేగం ప్రాణాంతకమని, మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. -రక్షణాత్మక డ్రైవింగ్: ప్రమాదాల బారిన పడకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ రక్షణాత్మక డ్రైవింగ్ అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ స్వీయ బాధ్యతగా పాటిస్తూ, ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాత బకాయిలు చెల్లించాలని కలెక్టర్ కు మొరపెట్టుకున్న ఇనుగుర్తి మండల మాజీ సర్పంచ్లు



**లోకల్ గైడ్ అక్టోబర్ 12 మహబూబాబాద్ :** కేసముద్రం ఇ ఇనుగుర్తి మండలాల మాజీ సర్పంచులు మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన గ్రీవెన్స్ డే కు హాజరై జిల్లా అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ కు తమ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఇనుగుర్తి మండలం కోమటిపల్లి పాత తండా, తారసింగ్ తండా మాజీ సర్పంచులు నీలం యాకయ్య, ఇస్లావత్ బాలునాయక్, సపావత్ శంకర్ మహమూద్ పట్నం కు చెందిన మురలీ, టౌర్యా తండా మాజీ సర్పంచ్ బీ శ్రీనివాస్ మాట్లాడుతూ గత సర్పంచ్ హయాంలో తాము చేసిన ఎస్డీఎఫ్ నిధుల అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నందున వాటిని ఇప్పించుట గురించి గ్రీవెన్స్ లో వినతిపత్రం సమర్పించినట్లు తాము మహబూబాబాద్‌జిల్లా కేసముద్రం మరియు ఇనుగుర్తి మండలాలకు చెందిన మాజీ సర్పంచులమని, గత ప్రభుత్వంలో 2022-23 నిధులకుగాను =ాఖీ గ్రాంట్ ద్వారా విడుదల చేసినటువంటి పనులను చేయుటకుగాను మేము బయటనుండి అప్పులు తీసుకువచ్చి చేయించామని . కాని పనులు చేసి మూడేళ్లు గడుస్తున్నప్పటికీ, గత ప్రభుత్వం మాకు బిల్లులు ఇవ్వలేదని ప్రస్తుత ప్రభుత్వం ద్వారానైనా బిల్లులు వస్తాయని ఇప్పటి వరకు వేచి చూస్తున్నామని ఇట్టి అభివృద్ధి పనులు నిర్వహించేందుకు మేము అప్పులు తెచ్చినచోట వడ్డీలు పెరిగిపోయి మాజీ సర్పంచులము తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుచున్నామని మాలో కొంతమంది బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ ఆర్థిక ఇబ్బందులతో మరికొంత మంది కూడా ఆత్మహత్యలు చేసుకునే తప్పనిసరి పరిస్థితి నెలకొంది. కావున జిల్లా అడిషనల్ కలెక్టర్ ముందు తమ గోడు వెళ్ళబోసుకొని తమరు మాపై దయచూపి మాకు రావలసినటువంటి =ాఖీ ద్వారా వచ్చే నిధులను విడుదల చేయించి మమ్ములను ఆర్థికంగా ఆదుకోవాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నామంటూ అడిషనల్ కలెక్టర్ కే అనిల్ కుమార్ కు వినతిపత్రం సమర్పించామని కేసముద్రం ఇ ఇనుగుర్తి మండలాల మాజీ సర్పంచులు తెలియజేశారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు



**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 12 (లోకల్ గైడ్) :** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే పూల పండుగ బతుకమ్మ పండుగ సందర్భంగా సుల్తానాబాద్ కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. పూలతో దేవుళ్ళను పూజించే సంస్కృతి నీ తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మను ఆరాధిస్తారు. తీరొక్క పూలతో రంగు రంగులతో అలంకరించిన బతుకమ్మలను పేర్చి డిజే పాటలతో, కొలాటాలతో ఆడుతూ పాడుతూ ఉల్లాసంగా బతుకమ్మ పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్జి దుర్గం గణేశ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఏజీపీ దూడం ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఆవుల శివకృష్ణ, న్యాయవాదులు లక్ష్మీరాజం, ఆంజనేయులు, శ్రీరాములు, సరోత్తం రెడ్డి, రమేష్, భూమయ్య, రాజేంద్ర ప్రసాద్, కరుణాకర్, నర్సయ్య, శ్యామ్. వేముల స్నేహ, రామకృష్ణ రెడ్డి, శ్రీనివాస్, కోర్టు సిబ్బంది శ్రీనివాస్, రామకృష్ణ, సుమన్, సువర్ణ. శరణ్య, పద్మజ, రజని, శిరీష, హారిక, మౌనిక , పోలీస్ సిబ్బంది దేవరాజ్ పాల్గొన్నారు.

# మహిళా హక్కుల కోసం ఐక్య ఉద్యమం

**స్వేచ్ఛ, సమానత్వం.. మహిళా భద్రతే లక్ష్యం**

**మాణిక్యారంలో ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు**




**కారేపల్లి, అక్టోబర్ 12 (లోకల్ గైడ్ న్యూస్):** ఆడపిల్లల స్వేచ్ఛ, సమానత్వం, మహిళల భద్రత కోసం మహిళలంతా ఐక్యంగా ఉద్యమించాలని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి పిలుపునిచ్చారు. సోమవారం మాణిక్యారం గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.

**మహిళల హక్కుల సాధనకు పోరాటం**

“ఆడపిల్లను పుట్టనిద్దాం.. చదవనిద్దాం.. పెరగనిద్దాం” అనే నినాదంతో మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, వివక్షకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ గొంతెత్తాలని ఉమావతి పిలుపునిచ్చారు. మహిళలకు సమాజంలో సమాన హక్కులు, స్వేచ్ఛ, గౌరవం లభించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. మహిళలపై దాడులను అరికట్టేందుకు చట్టాలను కఠినంగా అమలు చేయడంతో పాటు, వారి రక్షణకు ప్రభుత్వాలు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళలను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు. విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి రంగాలతో పాటు చట్టసభల్లోనూ మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని అన్నారు. మహిళలు తమ హక్కుల పట్ల అవగాహన పెంచుకుని, అన్యాయాలను ఎదుర్కొనేందుకు ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు.

**ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు**

అనంతరం మాణిక్యారం గ్రామ కూడలిలో మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలతో ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా మహిళలంతా కలిసికట్టుగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోతర్ల సునీత, అజ్మీర జ్యోతి, బుసరాజు నాగమణి, మేకల స్వరూప, గడ్డిబోయిన సుభద్ర, వేపాకుల సుగుణమ్మ, సాయమ్మ, వీరమ్మ, పద్మ, రమ్య, సింధు, భవాని, పుల్లమ్మ తదితర మహిళలు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పరిధిలో గుప్తనిధుల తవ్వకాల భగ్నం.

మెటల్ డిటెక్టర్, కారు స్వాధీనం 8 మంది అరెస్ట్



**భూపాలపల్లి :(లోకల్ గైడ్ ప్రతినిధి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కాళేశ్వరం పరిధిలోని మసీదు వాడాలలో గుప్తనిధుల కోసం రహస్యంగా తవ్వకాలు జరుపుతున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నిన్న ఆదివారం అక్టోబర్ 11, 2026 రాత్రి సుమారు 11 గంటల సమయంలో మసీదు వాడాలలో ఉన్న మహమ్మద్ వాజిద్ ఇంట్లో కొందరు వ్యక్తులు గుప్తనిధుల కోసం పూజలు చేస్తూ రహస్యంగా తవ్వకాలు జరుపుతున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే ఆ ఇంటో సోదాలు నిర్వహించి, తవ్వకాలు జరుపుతున్న 8 మంది నిందితులను రెడ్‌హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువులు: నిందితుల వద్ద నుండి ఒక మెటల్ డిటెక్టర్, 7 మొబైల్ ఫోన్లు, ఒక పార, అలాగే వారి ట్రాన్స్పోర్ట్ కోసం ఉపయోగించిన ఒక బెలీనో కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.ఈ గుప్తనిధుల తవ్వకాల కేసులో పట్టుబడిన నిందితులు వివిధ ప్రాంతాలకు చెందినవారుగా గుర్తించారు. దొడ్డ వేణుగోపాల్ హైదరాబాద్, మూల మోహన్ కరీంనగర్, ముడిమడుగుల శంకర్ మంచిర్యాల. మహమ్మద్ వాజిద్ కాళేశ్వరం గ్రామం - ఇల్లు యజమాని, సయ్యద్ సలీం కాళేశ్వరం గ్రామం,సయ్యద్ సత్తార్ కాళేశ్వరం గ్రామం,షేక్ తాజుద్దీన్ ఏ బాబా కాళేశ్వరం గ్రామం,ఇలియాజ్ అసరెల్లి, సిరోంచా ఈ ముఠాకు సంబంధించి మరింత విచారణ కొనసాగుతోందని, గుప్తనిధుల మోసాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని అధికారులు స్పష్టం చేశారు.

## కాపేడు స్వచ్ఛంద సంస్థ మిషన్ ట్రైనింగ్ మహిళల బతుకమ్మ సంబరాలు...





**వాజేడు, లోకల్ గైడ్ ప్రతినిధి :-** వాజేడు మండల కేంద్రంలోని అయ్యవారిపేట గ్రామంలో కాపేడు స్వచ్ఛంద సంస్థ ఉచిత మిషన్ ట్రైనింగ్ మహిళలందరికీ కలిసి బతుకమ్మ సంబరాలు వైభవంగా నిర్వహించుకున్నారు వివిధ రకాల పూలతో బతుకమ్మలు అందంగా పేర్చి ఆట పాటలతో సందడి చేశారు కోలాటం ఆడారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాఫీడు స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లుర్దు రాజు హాజరు కావడం జరిగింది. బతుకమ్మలు అనేది సాంస్కృతిక వారసత్వానికి భవిష్యత్తు అని మహిళలకు చెప్పడం జరిగింది. బతుకమ్మ సంబరాల సందర్భంగా మహిళలందరికీ గులాబీ మొక్కలు పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళలందరూ కలిసి ఆటపాటలతో సందడి చేశారు స్పీకర్లు పెట్టి నృత్యాలు చేస్తూ దోహంగా గడిపారు బతుకమ్మలను సమీపంలో ఉన్న కుంటలో నిమా జ్జం నం చేశారు, సాంప్రదాయాల, బతుకమ్మ పండుగ ప్రాధాన్యం మహిళలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వాజేడు ఆనిమేటర్స్. వాజేడు మండల కోఆర్డినేటర్ మహిళా సంఘాలు పాల్గొనడం జరిగింది.

## రంగారెడ్డి జిల్లాలో కరువు పరిస్థితులను పరిశీలించి కరువు మండలాలుగా వెంటనే ప్రకటించాలి

- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం.





రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): జిల్లాలో కరువు పరిస్థితులను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు ఎం ప్రభు లింగం, జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డిలు డిమాండ్ చేశారు. సోమవారం కొంగర కలాన్ లోని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం ప్రభు లింగం, జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డిలు మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు జిల్లాలో కరువు పరిస్థితులను పరిశీలించి కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే 350 మండలాలను కరువు ఉన్నట్లు తెలుస్తుందన్నారు. రంగారెడ్డి జిల్లాలో తక్షణమే పాడైన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలన్నారు. వరి పంటకు ఎకరాకు 30,000 పత్తి మిర్చికి 50,000 కూరగాయలకు 20,000 రైతులకు చెల్లించి ఆదుకోవాలన్నారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి భానూరు సుభాన్ రెడ్డి రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎం సుధాకర్ గౌడ్ నాయకత్వంలో కలెక్టర్ కు మెమోరండం ఇచ్చారు. తక్షణమే మండలాలను పరిశీలించి పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి కరువు నివేదిక తయారు చేయాలన్నారు. గ్రామాలలో తాగునీరు, సాగునీరు, పశువుల మేత, పశువులకు నీళ్లు సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కే కృష్ణ చారి బి కిష్టయ్య కే మాణిక్యప్ప వీరాం డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## టీబీ లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలి : డా. హారిక

60 మందికి ఉచితంగా ఎక్స్‌రే పరీక్షలు



**చర్ల, లోకల్ గైడ్ న్యూస్ :** చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. హారిక ఆధ్వర్యంలో రేగుంట ప్రాథమిక ఉన్నత పాఠశాలలో టీబీ నిర్ధారణ కోసం ఎక్స్‌రే ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 60 మందికి ఉచితంగా ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీఎఫ్ క్యాంప్ డీపీసీ ఎం. కిరణ్, ఆర్. సాయికుమార్, ఎస్. సీతారామయ్య హాజరై శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా. హారిక మాట్లాడుతూ, ఎంతో విలువైన ఎక్స్‌రే పరీక్షల సేవలను ప్రజల ఇంటి ముంగిటకే తీసుకువచ్చినట్లు తెలిపారు. మద్యపానం, ధూమపానం చేసే వారు, టీబీ మందులు వాడుతున్నవారు, వారి కుటుంబ సభ్యులు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖరీదైన మందులను ఉచితంగా అందిస్తున్నందున, ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవద్దని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ రాజు మాట్లాడుతూ, రేగుంటలో ఇలాంటి ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. ఈ శిబిరం ద్వారా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా ప్రయోజనం పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రామ్ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్లు ధర్మారావు, సౌజన్య, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

## పెండింగ్ కేసుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలి

**బెజ్జంకి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సిద్దిపేట సీపీ రష్మి పెరుమాళ్**

**సిద్ధిపేట, అక్టోబర్ 12( లోకల్ గైడ్ న్యూస్):** సిద్ధిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్







సోమవారం బెజ్జంకి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, స్టేషన్ పరిధిలోని పోలీసు విధులు, కేసుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఆమె, బెజ్జంకి ఎస్ఐ తిరుపతి, సీఐ విద్యాసాగర్‌తో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు.వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, వారికి త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సీపీ సూచించారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకుని, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.స్టేషన్ పరిధిలోని క్రైమ్ ప్రాపర్టీని పరిశీలించి, వాటి భద్రత, నిర్వహణపై అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. మండల పరిధిలో చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రజలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో 'సిద్ధిపేట సురక్ష నేత్ర' కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, భద్రత కోసం సీసీటీవీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని సూచించారు.యువత భవిష్యత్తుకు బాటలు వేసేలా 'సిద్ధిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర'కార్యక్రమం గురించి యువతకు తెలియజేయాలని పేర్కొన్నారు. డయల్ 112కు అత్యవసర కాల్ వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు అండగా నిలవాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ ఆవరణను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచుకోవాలని సీపీ రష్మి పెరుమాళ్ సూచించారు.

## భద్రాచలం ఐటీడీఏ గిరిజన మ్యూజియంలో అద్భుతమైన కళాఖండాలు





**భద్రాచలం, లోకల్ గైడ్ న్యూస్ :** గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లను ప్రతిబింబించే కళాఖండాలు భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంలో అద్భుతంగా ఉన్నాయని ఒడిశా రాష్ట్రం మల్కనగిరి జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు అన్నారు. మ్యూజియంలో గిరిజనుల జీవన విధానం, పూర్వీకులు ఉపయోగించిన వస్తువులు, పనిముట్లు, సంప్రదాయాలను పొందుపరచడం ద్వారా నేటితరం విద్యార్థులకు ఆదివాసీ సంస్కృతిపై అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. సోమవారం విద్యాశాఖ, నవోదయ విద్యాలయ సమితి సూచనల మేరకు మల్కనగిరి జవహర్ నవోదయ విద్యాలయానికి చెందిన ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న సుమారు 150 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది విహారయాత్రలో భాగంగా ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియాన్ని సందర్శించారు. అక్కడ ప్రదర్శనకు ఉంచిన గిరిజన కళాఖండాలను ఆసక్తిగా తిలకించి వాటి విశిష్టతను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను నేటితరం బాలబాలికలకు పరిచయం చేసేలా మ్యూజియంలో కళాఖండాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వాటి చరిత్రను విద్యార్థులకు అర్థమయ్యేలా తెలుగులో వివరాలతో ప్రదర్శించడం వల్ల గిరిజన జీవన విధానంపై పూర్తిస్థాయి అవగాహన కలుగుతుందని తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక అవకాశాలు కల్పించి ఇలాంటి మ్యూజియాలను సందర్శించేలా ప్రోత్సహిస్తే వారి విజ్ఞానం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. గిరిజనుల భాష, వేషధారణ, సంప్రదాయాలు, పూర్వీకులు ఉపయోగించిన పనిముట్లు కనుమరుగుకాకుండా పరిరక్షించేందుకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. ముఖ్యంగా కోయ భాషను నేర్చుకొని, ఆ భాష ప్రాముఖ్యతను గిరిజనులకు తెలియజేస్తూ, భాషా సంస్కృతుల పరిరక్షణకు కృషి చేస్తున్న పీవో రాహుల్‌కు తమ విద్యాలయం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, మ్యూజియం ఇన్‌ఛార్జి వీరస్వామి, మాధవి, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పట్ట భద్రుల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి.

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.**

పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు పై బీఆర్ ఎస్ పార్టీ నాయకులకు మాజీ ఎమ్మెల్యే దిశనిర్దేశం.



**జిల్లేడు చౌదరిగూడెం (లోకల్ గైడ్ ) :** మహబూబ్ నగర్-రంగారెడ్డి - హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ప్రతి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు. జిల్లేడు చౌదరిగూడ మండల పరిధిలోని పద్మారం చౌరస్తాలో ఉమ్మడి కొందుర్గ్ మండల ముఖ్య నాయకులతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సమావేశమయ్యారు. రానున్న మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియపై పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తూ, డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఆన్‌లైన్‌లో ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు. గతంలో పట్టభద్రుల ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారు సైతం ప్రస్తుత నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌లో మళ్లీ నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.ఓటరు నమోదు ప్రక్రియను ఏమాత్రం ఆలస్యం చేయకుండా వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలకు అంజయ్య యాదవ్ సూచించారు. ప్రతి అర్హుడైన పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించేలా క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లేడు చౌదరి గూడెం మండల బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హాఫిస్,కొందుర్గు మండల పార్టీ అధ్యక్షులు ఎ.శ్రీధర్ రెడ్డి, మండల మాజీ జడ్పి టిసి బంగారు రాములు, బీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బంగారు రాంచంద్రయ్య, మాజీ ఎంపిటిసి రాములు, మాజీ సర్పంచ్ కుమార్,అక్రమ్, మాజీ సర్పంచ్ బాబురావు,బాలరాజు,నరేష్ గౌడ్,రాజు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కట్టెల కలం నుండి జాలువారిన కలం కవాతు పుస్తకం

**రచయితను సన్మానించిన చౌటుప్పల్ బార్ అసోసియేషన్ సభ్యులు**



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ అక్టోబరు 12, (లోకల్ గైడ్): :** చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలం కవాతు పుస్తక రచయిత కట్టెల లింగస్వామిని ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఉద్యమకారుడు, రచయిత కట్టెల లింగస్వామి కలం కవాతు పుస్తక రచన ద్వారా సామాజిక సమస్యలను ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతూ, ప్రజలను చైతన్య పరుస్తున్నారు. అనేక సామాజిక ఉద్యమాల్లో ముందుండే కట్టెల లింగస్వామి భవిష్యత్తులో గొప్ప గొప్ప కవితలు ఆవిష్కరించాలని బార్ అసోసియేషన్ సభ్యులు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాడూరు పరమేష్, ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు పిట్టల భిక్షమయ్య, జాయింట్ సెక్రెటరీ మక్తాల నరసింహ, ఎగ్జిక్యూటివ్ మేంబర్స్ పిల్లలమర్రి కిరణ్, జ్యోతి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్, బాల్యం వెంకటాచలపతి, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, బిక్షపతి, బడుగు శ్రీకాంత్, చామట్ల జంగయ్య, పాల పరమేశ, జక్కర్తి శేఖర్, జిల్లా రమేష్, పిట్టల భరత్, శ్రీకాంత్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ వీధుల్లోకి వచ్చి పోరాటం చేస్తుండు

ఆయనకు మద్దతుగా మనమందరం వీధుల్లోకి రావాల్సిందే

మన అధినేత రాహుల్ గాంధీ ఢిల్లీ రోడ్ల పై ఉంటే మనం ఇళ్లలో పడుకోవడం కరెక్టేనా

రాహుల్ గాంధీ పోరాటానికి కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు దేశ ప్రజలందరూ మద్దతు ఇవ్వాలి

దేశం లో ఓట్ చోరీ జరుగుతుంది. బీజేపీ ప్రజల హక్కులను కాలరాస్తోంది

ఇదే విషయాన్ని ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త మరో పదిమందికి ప్రచారం చేయాలి

జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు రాహుల్ గాంధీ పోరాటం ఆపబోనని ప్రకటించారు

ఆయన డిమాండ్ నెరవేరేవరకు ఆయనకు మద్దతు గా సంగారెడ్డి లో నా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది




**లోకల్ గైడ్/ సంగారెడ్డి:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సోమవారం సంగారెడ్డి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఐబీ గెస్ట్‌హౌస్ నుంచి ఓల్డ్ బస్టాండ్‌లోని అంబేద్కర్ చౌక్ వరకు సాగిన ర్యాలీలో నిర్మలా జగ్గారెడ్డితో పాటు వేలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. "జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి", "మోదీ డౌన్ డౌన్", "రాహుల్ గాంధీ జిందాబాద్" అంటూ ర్యాలీ పొడవునా నినాదాలు చేశారు. అంబేద్కర్ చౌక్‌కు చేరుకున్న అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, బీజేపీ దొంగ ఓట్లతో అధికారంలోకి వస్తోందని ఆరోపించారు. ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు రాహుల్ గాంధీ వీధుల్లోకి వచ్చి పోరాడుతున్నారని, ఆయనకు మద్దతుగా కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు నిరసనల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ ఢిల్లీ రోడ్లపై పోరాడుతుంటే మనం ఇళ్లలో విశ్రాంతి తీసుకోవడం సరైనదేనా? ఆయనకు మద్దతుగా మనమందరం వీధుల్లోకి రావాల్సిందే" అని అన్నారు. తాను ఢిల్లీ వెళ్లగలిగినప్పటికీ, రాహుల్ గాంధీ పోరాటానికి స్థానికంగా సంఘీభావం తెలియజేయాలనే ఉద్దేశంతో సంగారెడ్డిలోనే ఉండి ర్యాలీ నిర్వహించినట్లు వివరించారు. ఓట్ల చోరీ జరుగుతోందని, బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తోందని జగ్గారెడ్డి ఆరోపించారు. ఈ అంశాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కనీసం పది మందికి వివరించి, ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాటం ఆపబోమని రాహుల్ గాంధీ ప్రకటించారని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఆ డిమాండ్ నెరవేరే వరకు సంగారెడ్డిలోనూ నిరసనలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. "రాహుల్ గాంధీ రోడ్డుపై పడుకుని నిరసన తెలిపితే, మనం కూడా అదే విధంగా ఆయనకు మద్దతుగా నిలవాలి" అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ప్రజావాణి దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలి

**అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ**



**భద్రాచలం, లోకల్ గైడ్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమంలో డివిజన్ పరిధి ప్రజలు సమర్పించిన వినతులను సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రజావాణిలో దరఖాస్తుల రూపంలో సమర్పించడం ద్వారా పరిష్కారం పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి, ముఖ్యంగా వృద్ధుల నుంచి ఆయన దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం వాటిని సంబంధిత అధికారులకు పంపిస్తూ, రెవెన్యూ సమస్యలు, భూ వివాదాలు, పింఛన్లు, సంక్షేమ పథకాలు, నిరుద్యోగుల సమస్యలు, వ్యక్తిగత ఇబ్బందులకు సంబంధించిన అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత శాఖలకు పంపాలని, శాఖాధిపతులు వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండకుండా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. అనంతరం భద్రాచలం గ్రామంలో కొనసాగుతున్న ఎంజాయ్‌మెంట్ సర్వే (భూ వినియోగ సర్వే) పునఃపరిశీలన పనుల పురోగతిని సబ్ కలెక్టర్ పరిశీలించారు. ఖచ్చితమైన, సరైన భూ రికార్డుల నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తూ నిర్ణీత గడువులోగా సర్వే పనులు పూర్తి చేయాలని సర్వేయర్ గౌతమి, ఆమె బృందాన్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో సుధీర్, డీఏవో భగవాన్ రెడ్డి, భద్రాచలం డివిజన్ పరిధిలోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల లాభాల వాటా ఏదీ...

హామీలతో కాలయాపన....




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** సింగరేణి బొగ్గు గనుల్లో రక్తాన్ని చెమటగా మార్చి సంస్థ అభివృద్ధికి,లాభాల సాధనకు నిరంతరం కృషి చేస్తున్న కార్మికులకు రావాల్సిన లాభాల వాటా విషయంలో జాప్యం జరుగుతున్నా కార్మిక సంఘాలు ఎందుకు మౌనం వహిస్తున్నాయని విప్లవ కార్మిక సంఘాలు ప్రశ్నించాయి.సోమవారం వారు మాట్లాడుతు కార్మికులకు రావాల్సిన న్యాయమైన వాటాను ఇప్పించే విషయంలో చిత్తశుద్ధితో పోరాడాల్సిన సంఘాలు,అసలు సమస్యను పక్కదారి పట్టిస్తు వివిధ పేర్లతో కార్యక్రమాలు నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.సింగరేణిలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘంగా కొనసాగుతున్న సంఘాలు కార్మికుల లాభాల వాటా విషయంలో తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల హక్కుల సాధనలో ముందుండాల్సిన సంఘాలు కీలకమైన సమస్యలపై నోరు మెదపకపోవడం కార్మిక వర్గాన్ని ఆందోళనకు గురిచేస్తోందని పేర్కొన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో కార్మిక సంఘాల నాయకులు ముఖ్యమంత్రితో నేరుగా చర్చలు జరిపి కార్మికులకు రావాల్సిన లాభాల వాటా,ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఎందుకు కృషి చేయడం లేదని వారు ప్రశ్నించారు.ప్రభుత్వంతో చర్చలు జరిపి పరిష్కరించగల సమస్యలపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించకుండా,కేవలం ధర్నాలు,నిరసన కార్యక్రమాలతో కాలం గడపడం వల్ల కార్మికులకు ఒరిగేదేమిటని అన్నారు.కార్మికుల సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా ఉండాల్సిన సంఘాలు,కార్మికుల నుంచి చందాలు వసూలు చేయడానికే పోరాటాల పేరుతో హడావుడి చేస్తున్నాయని తెలిపారు.సంఘాలకు నిజంగా కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఉంటే,తమ రాజకీయ,సంఘ ప్రయోజనాలను పక్కనపెట్టి ప్రభుత్వంతో చర్చలు జరిపి హక్కులను సాధించాలని డిమాండ్ చేశారు.కార్మికుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమవుతుందని,లాభాల వాటా అందేవరకు కార్మికుల పక్షాన తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో నాయకులు మణి రామ్ సింగ్,అంబాల మహేందర్,పోచమల్లు,గజ్జె దుర్గయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఎస్ఆర్.



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** సెంట్రల్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తు కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రం నుండి పలువురు టిపిసిసి నాయకులు ఎమ్మెల్యేలు ఆదివారం ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.ఢిల్లీ బయలుదేరిన వారిలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,సహచర ఎమ్మెల్యేలతో కలిసి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు నిరసన కార్యక్రమానికి తరలివెళ్లారు.రాజ్యాంగ హక్కును హరిస్తున్న సిఇసి నిరంకుశ నిర్ణయాలను వ్యతిరేకిస్తు నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని మంచిర్యాల ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఐటీఐలో మిగిలిన సీట్ల భర్తీకి వాక్ ఇన్ అడ్మిషన్లు

**అక్టోబర్ 13 నుంచి 15 వరకు దరఖాస్తులకు అవకాశం**




**భద్రాచలం, లోకల్ గైడ్ న్యూస్ :** భద్రాచలం, కృష్ణసాగర్‌లోని ప్రభుత్వ ప్రాంతీయ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఆర్ఐటీఐ), అధునాతన శిక్షణ కేంద్రం (ఏటీసీ)లో 2026 ఆగస్టు సెషన్‌కు సంబంధించి మిగిలిన సీట్ల భర్తీ కోసం వాక్ ఇన్ అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహించనున్నట్లు కృష్ణసాగర్ ఆర్ఐటీఐ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఎన్‌సీవీటీ విధానంలో ఐటీఐ, ఏటీసీ కోర్సుల్లో శిక్షణ పొందాలనుకునే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అక్టోబర్ 13 నుంచి 15వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రవేశాల కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ [https://iti.telangana.gov.in](https://iti.telangana.gov.in)ద్వారా అక్టోబర్ 15వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు కౌన్సెలింగ్‌కు హాజరైన అభ్యర్థులకు మెరిట్ ఆధారంగా మాత్రమే సీట్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు ఎస్ఎస్‌సీ లాంగ్ మెమో, కుల ధ్రువీకరణ పత్రం, ఒకటి నుంచి పదో తరగతి వరకు చదివినట్లు తెలిపే బోనఫైడ్ ధ్రువపత్రాలు, ఐటీఐ సంబంధిత సర్టిఫికెట్లు, బదిలీ ధ్రువపత్రం (టీసీ), ఇతర అవసరమైన ధ్రువపత్రాలను వెంట తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని, గతంలో దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు కొత్తగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు.

ఖాళీల వివరాలు:

1) మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ -- ఏడాది వ్యవధి, 13 సీట్లు. 2) బేసిక్ డిజైనర్ వర్చువల్ వెరిఫైయర్ -- రెండేళ్ల వ్యవధి, 12 సీట్లు. 3) ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ -- ఏడాది వ్యవధి, 16 సీట్లు. 4) ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్ -- ఏడాది వ్యవధి, 3 సీట్లు. అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకొని, అవసరమైన ధ్రువపత్రాలతో కౌన్సెలింగ్‌కు హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు కోరారు.

## ఎల్‌నినో ప్రభావంతో పట్టణాలలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**లోకల్ గైడ్/ సంగారెడ్డి:** ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో తక్కువ వర్షపాతం నమోదై భూగర్భ జలాలు తగ్గే అవకాశం ఉన్నందున పట్టణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని ఎనిమిది మున్సిపాలిటీల కమిషనర్లు, డిప్యూటీ ఇంజనీర్లతో తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...జిల్లా లోని పట్టణ ప్రజలకు తాగునీరు అందించడమే అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, అందుబాటులో ఉన్న నీటి వనరులను ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తూ తాగునీటి అవసరాలు తీర్చేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రతి మున్సిపాలిటీలో తాగునీటి అవసరాలు, అందుబాటులో ఉన్న నీటి వనరులు,ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా అందించవలసిన వార్డులు , భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడే అవకాశమున్న ప్రాంతాల వివరాలను సేకరించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. మున్సిపాలిటీల పరిధిలో పనిచేయని బోర్ల వివరాలు సేకరించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, అదనంగా అవసరమైన బోర్లను గుర్తించి సమగ్ర నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. నీటి సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, అవసరమైన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో నీటి వనరులను పొదుపుగా వినియోగించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. రానున్న వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.నీటి వనరులను సంరక్షిస్తూ, అందుబాటులో ఉన్న తాగునీటిని ప్రతి ఒక్కరూ పొదుపుగా వినియోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ పాండు , డిడబ్ల్యూ ఈఈ ఎస్.కె. పాషా,మునిసిపల్ కమిషనర్లు , మునిసిపల్ డిప్యూటీ ఇంజనీర్లు , సంబంధిత అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు .

## 13న గుండా మల్లేష్ 6వ వర్ధంతి...




**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని బోయపల్లి గ్రామంలో సిపిఐ గ్రామ సమావేశం అనంతరం మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ 6వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ ముందు స్థూపానికి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ప్రజానాట్యం మండలి కళాకారులతో బయలుదేరి ఐబి చౌరస్తాలో గుండా మల్లేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈనెల13న ఉదయం11గంటలకు జరిగే వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ సందర్భంగా తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్ మాట్లాడుతు తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని,తెలంగాణ రాష్ట్ర సాధనలోను ఆయన చెరగని ముద్రవేశారని,శాసనసభ పక్ష నేతగా తెలంగాణ వాణిని ఢిల్లీలో బలంగా వినిపించారని,కేంద్ర ప్రభుత్వంతో జరిగిన చర్చల్లోను సిపిఐ శాసనసభ పక్ష నేత హోదలో పలుమార్లు హాజరయ్యారని అన్నారు.శ్రీకృష్ణ కమిటీ ముందు తెలంగాణ వాదనను బలంగా వినిపించారని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో నరాల ప్రహ్లాద్,మేకార్తి రామదాసు,నామని లక్ష్మయ్య,ఇప్ప వెంకటి,పూర్ర రాజేశం,కొండపర్తి సతీష్,ఉప్పుల గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499